అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి,
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటింక్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి,
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:06 సంచిక :38 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ గురువారం- 16 - అక్టోంబర్ - 2025

## పండగ ఆఫర్లతో సైబర్ వల


2 లో

- ఆన్‌లైన్ షాపింగ్‌లో జాగ్రత్త అంటూ పోలీసుల హెచ్చరిక!
- పండగ సీజన్‌లో పెరిగిన సైబర్ మోసాలపై హైదరాబాద్ పోలీసుల హెచ్చరిక
- నకిలీ వెబ్‌సైట్లు, ఏపీకే ఫైల్స్‌తో ఆన్‌లైన్ షాపర్లే లక్ష్యంగా మోసాలు
- గిఫ్ట్ ఆఫర్ నమ్మి రూ.1.40 లక్షలు నష్టపోయిన సికింద్రాబాద్ మహిళ
- ఫేక్ కస్టమర్ కేర్‌కు కాల్ చేసి వృద్ధుడురూ. 1.02 లక్షలు పోగొట్టుకున్న వైనం
- గుర్తుతెలియని లింకులు, యాప్స్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచన
- మోసపోతే వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని వెల్లడి




## కేసీఆర్ ఫొటో లేకుండానే 33 జిల్లాల యాత్రకు కవిత శ్రీకారం

- నాపై కుట్ర చేసి బీఆర్ఎస్ నుంచి బయటకు గెంటేశారు
- అందుకే కేసీఆర్ ఫొటోను ఉపయోగించడం లేదు: కవిత
- 'జాగృతి జనం బాట' యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించిన కవిత
- పోస్టర్‌పై తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ ఫొటోలు
- సామాజిక తెలంగాణ అన్నందుకు తన మీద కుట్రలు చేశారన్న కవిత

సామాజిక తెలంగాణ కోసం నిలబడినందుకే తనపై కుట్రలు చేసి బీఆర్ఎస్ నుంచి తనను బయటకు పంపించారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు రావాలని పిలుపునివ్వడం తప్పా అని ఆమె ప్రశ్నించారు. భౌగోళికంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నప్పటికీ, సామాజిక తెలంగాణను - మిగతా 2 లో

# ధాన్యం కొనుగోళ్లపై దిశా నిర్దేశం

- కలెక్టర్లతో మంత్రి ఉత్తమ్ సమీక్ష
- ధాన్యం కొనుగోలులో గత అనుభవాలను దృష్టిలో పెట్టుకోవాలని మంత్రి ఉత్తమ్
- కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కనీస సౌకార్యాలు కలిపించాలని సూచన
- సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్
- ధాన్యం కొనుగోలు వివరాలను సత్వరమే నమోదు చేయాలన్న మంత్రి ఉత్తమ్
- ధాన్యం మద్దతు ధరతో పాటు బోనస్ చెల్లింపులకు ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ స్పష్టం



సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వానాకాలం ధాన్యం కొనుగోళ్లపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ధాన్యం దిగుబడిలో తెలంగాణ ఆల్ టైం రికార్డ్ సాధించిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ వానాకాలంలో రికార్డ్ స్థాయిలో 148.03 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చిందని తెలిపారు. అధిక దిగుబడి, అధిక కొనుగోళ్ల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.ధాన్యం కొనుగోలులో గత అనుభవాలను దృష్టిలో పెట్టుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కనీస సౌకార్యాలు కల్పించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించేందుకు ఏర్పాటు చేసుకున్న రవాణా - మిగతా 2 లో


## నకిలీ మద్యం నివారణకు మరిన్ని కఠిన చర్యలు

2 లో

- క్యూఆర్ కోడ్ స్కాన్ చేశాకే అమ్మకాలు
- రాష్ట్రంలో నకిలీ మద్యం నివారణకు మరిన్ని చర్యలు చేపట్టిన ప్రభుత్వం
- ఇకపై క్యూఆర్ కోడ్ స్కానింగ్ చేశాకే మద్యం అమ్మేలా నిబంధన
- మద్యం దుకాణాలు, బార్లలో నిజమైన, నాణ్యమైన మద్యం అమ్మకాలు జరిగేలా ప్రత్యేక చర్యలు

# నేడు ఏపీలో ప్రధాని మోదీ పర్యటన

- శ్రీశైలం, కర్నూలులో పలు కార్యక్రమాల్లో పాల్గొననున్న ప్రధాని
- పర్యటనను విజయవంతం చేయాలని నేతలకు సీఎం చంద్రబాబు పిలుపు
- గూగుల్ రాక వెనుక ప్రధాని, కేంద్ర మంత్రుల చొరవ ఉందన్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- రూ.13 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టనున్న ప్రధాని మోదీ
- ఏపీలో గూగుల్ ఏఐ డేటా హబ్ ఏర్పాటు చేసేందుకు ఢిల్లీలో గూగుల్ సంస్థతో ఒప్పందం చేసుకున్నామని ఇది చారిత్రాత్మక నిర్ణయమన్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- 1998లో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ రాకతో ఐటీ ఎకో సిస్టం ఏర్పడి నాలెడ్జి ఎకనామీకి పునాది పడిందని గుర్తు చేశారు



ప్రధాని పర్యటనపై మంత్రులు, నంద్యాల, కర్నూలు జిల్లా కూటమి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలతో ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. డబుల్ ఇంజిన్ సర్కార్ విధానాలతో రాష్ట్రానికి అనేక ప్రయోజనాలు చేకూరుతున్నాయని సీఎం తెలిపారు. కేంద్ర సహకారంతో అనేక పాలసీలు, సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్రానికి పెద్దఎత్తున లాభం చేకూరుతోందని చెప్పారు.ఏపీలో గూగుల్ ఏఐ డేటా హబ్ ఏర్పాటు చేసేందుకు ఢిల్లీలో గూగుల్ సంస్థతో ఒప్పందం చేసుకున్నామని ఇది చారిత్రాత్మక నిర్ణయమన్నారు. - మిగతా 2 లో

## సమిష్టి కృషివల్లే రాష్ట్రానికి గూగుల్ రాక




8 అందరం గర్వపడాల్సిన సమయం
8 రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్
8 విశాఖలో 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడితో గూగుల్ డేటా సెంటర్
8 భారత చరిత్రలోనే ఇది అతిపెద్ద సింగిల్ ఎఫ్‌డీఐ అన్న మంత్రి లోకేశ్
8 ప్రాజెక్టు ద్వారా 1.88 లక్షల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగావకాశాలు
8 కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమిష్టి కృషితోనే ఇది సాధ్యమైందని వ్యాఖ్య
8 గూగుల్ రాకుండా వైసీపీ నేతలు మెయిల్స్ పెట్టారని ఆరోపణ
8 రాబోయే రోజుల్లో ప్రతివారం ఒక కొత్త ప్రాజెక్టు ప్రకటన ఉంటుందని వెల్లడి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడుల ప్రవాహం మొదలైంది. టెక్ దిగ్గజం గూగుల్ సుమారు 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడితో విశాఖపట్నంలో తన డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. ఇది భారత చరిత్రలోనే అతిపెద్ద సింగిల్ ఫారిన్ డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్ (ఎఫ్‌డీఐ) అని ఆయన స్పష్టం చేశారు. బుధవారం ఉండవల్లిలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో లోకేశ్ ఈ వివరాలు వెల్లడించారు. - మిగతా 2 లో

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా లంకల దీపక్‌రెడ్డి


2 లో

- జూబ్లీహిల్స్ బీజేపీ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి ఖరారు
- గతంలో ఓటమి పాలైనా ఆయనకే మరోసారి అవకాశం
- బీఆర్ఎస్ తరపున నామినేషన్ దాఖలు చేసిన మాగంటి సునీత
- కాంగ్రెస్ నుంచి బరిలో నిలిచిన నవీన్ యాదవ్
- ప్రధాన పార్టీల మధ్య త్రిముఖ పోటీతో వేడెక్కిన రాజకీయం

## మహారాష్ట్ర సీఎం ఫడణవీస్ ఎదుట లొంగిపోయిన మల్లోజుల వేణుగోపాల్

8 మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్‌కు ఆయుధాన్ని సమర్పించిన వేణుగోపాల్
8 మీడియా ముందు లొంగిపోయిన మావోయిస్టు పార్టీ అగ్రనేత,మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్‌ను ప్రవేశపెట్టిన మహారాష్ట్ర పోలీసులు
8 మావోయిస్టు పార్టీలో రెండో స్థానంలో చలామణి అయిన ఆయన, మహారాష్ట్రలోని గడ్చిరోలీలో పోలీసుల ఎదుట లొంగిపోయారు



లొంగిపోయిన మావోయిస్టు పార్టీ అగ్రనేత, మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్‌ను మహారాష్ట్ర పోలీసులు మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సమావేశంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ కూడా పాల్గొన్నారు. లొంగిపోయిన మావోయిస్టులు ఒక్కొక్కరిగా వచ్చి తమ ఆయుధాలను ముఖ్యమంత్రికి సమర్పించారు. జనజీవన స్రవంతిలో కలిసిపోయిన వారికి సీఎం భారత రాజ్యాంగం ప్రతులు అందజేశారు. వారి నిర్ణయాన్ని ప్రశంసిస్తూ ప్రధాన స్రవంతిలోకి ఫడణవీస్ ఆహ్వానించారు. 40 ఏళ్లుగా మావోయిస్టులతో ప్రభావితమైన గడ్చిరోలీలో నక్సలిజాన్ని అంతం చేసే ప్రక్రియ మొదలైందని ఫడణవీస్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. వేణుగోపాల్ అలియాస్ భూపతి లొంగుబాటు ఇందులో కీలకమన్న సీఎం, 40 ఏళ్ల క్రితం గడ్చిరోలీలో అహేరీ సిరోంచాను ప్రారంభించిన వారిలో ఆయన - మిగతా 2 లో

## 2040 నాటికి తొలి మానవసహిత జాబిల్లి యాత్ర

8 అంతరిక్ష రంగ అభివృద్ధి కోసం ప్రస్తుతం ఇస్రో అనేక ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు చేపట్టినట్లు వెల్లడి
8 భారత్ ప్రతిష్మాత్మకంగా చేపట్టిన తొలి మానవసహిత అంతరిక్ష మిషన్ 'గగన్‌యాన్' 2027 నాటికి సిద్ధం అవుతుందని ఇస్రో వెల్లడి
8 సిబ్బందితో కూడిన చంద్రుడిపై తొలి యాత్ర చేపట్టాలని ప్రధాని మోదీ దిశానిర్దేశం చేశారని ఇస్రో చైర్మన్ వీ నారాయణన్




భారత్ ప్రతిష్మాత్మకంగా చేపట్టిన తొలి మానవసహిత అంతరిక్ష మిషన్ 'గగన్‌యాన్' 2027 నాటికి సిద్ధం అవుతుందని ఇస్రో వెల్లడించింది. 2040 నాటికి సిబ్బందితో కూడిన చంద్రుడిపై తొలి యాత్ర చేపట్టాలని ప్రధాని మోదీ దిశానిర్దేశం చేశారని ఇస్రో చైర్మన్ వీ నారాయణన్ తెలిపారు. అందుకు అనుగుణంగానే 2040 నాటికి పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఝూరండ్ రాజధాని రాంచీలోని బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ 35 వ స్నాతకోత్సవ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

**80వేల కేజీలను మోసుకెళ్లే రాకెట్ల తయారీ**

అంతరిక్ష రంగ అభివృద్ధి కోసం ప్రస్తుతం ఇస్రో అనేక ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు చేపట్టినట్లు వెల్లడించారు. 2026లో వ్యోమమిత్ర అనే రోబోను - మిగతా 2 లో

విజేత



# శాశ్వత శాంతికి నిరీక్షణ



గత రెండేళ్లుగా అపారమైన ప్రాణనష్టాన్నీ, కనీవినీ ఎరుగని విధ్వంసాన్నీ చవిచూసిన గాజా ఇప్పుడు ప్రశాంతంగా ఉంది. ఇజ్రాయెల్%-%హమాస్‌ల మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం ద్వారా సమకూరిన విజయాన్ని శాంతిగా మలచుకోవాల్సిన బాధ్యత మీదేనంటూ ఇజ్రాయెల్ పార్లమెంటు కెన్‌సెట్‌నుద్దేశించి అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చెప్పటం... ఆయన గత కాలపు అధ్యక్షులందరికన్నా గొప్ప స్నేహితుడని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ కీర్తించటం ప్రపంచ ప్రజానీకమంతా వీక్షించింది. హమాస్ చెరలో మిగిలిన 20మంది ఇజ్రాయెల్ పౌరులూ విడుదల కావటం, అటు ఇజ్రాయెల్ జైళ్లలో మగ్గుతున్న దాదాపు 10,000 మంది పాలస్తీనా పౌరుల్లో 1,718 మందిని ఆ దేశం విడుదల చేయటం పూర్తయింది. విముక్తులై సొంతగడ్డపై అడుగుపెట్టిన బందీలకూ, ఖైదీలకూ లభించిన అపూర్వ స్వాగతాలు గమనిస్తే వారి కోసం అయినవారు ఎంత ఆత్రంగా నిరీక్షించారో అర్థమవుతుంది. బందీలది రెండేళ్ల చెర అయితే ఖైదీలది అంతకన్నా చాలా ఎక్కువ. వారిలో మూడేళ్ల నుంచి ఇరవయ్యేళ్ల వరకూ జైళ్లలో మగ్గుతున్నవారున్నారు. పలువురికి తిరిగి పాలస్తీనాలో అడుగుపెట్టేందుకు అనుమతి లేదంటూ ఈజిప్టుకు తరలించారు. అసలు చాలామందికి వెళ్లి నివసించేందుకు కొంపా గోడూ లేవు. అవన్నీ క్షిపణి దాడుల్లో కుప్పకూలాయి. శాంతి అంటే కేవలం యుద్ధం లేకపోవటమో, కాల్పుల విరమణకు అంగీకరించ టమో కాదు. పశ్చిమాసియాకు సంబంధించినంతవరకూ అదెంత మాత్రమూ సరిపోదు. ఎందుకంటే అక్కడ ఎంత త్వరగా కాల్పుల విరమణ ఒప్పందం కుదురుతుందో, అంత త్వరగానూ ఉల్లంఘనలు కూడా మొదలైపోతాయి. యుద్ధానికీ, యుద్ధానికీ మధ్య ఏర్పడే తాత్కాలిక ఉపశమనంగా అది మారిపోయింది. 1978లో అమెరికా అధ్యక్షుడిగా ఉన్న జిమ్మీ కార్టర్ కాలంలో కుదిరిన క్యాంప్ డేవిడ్ ఒప్పందం మొదలుకొని ఇందుకు ఎన్ని ఉదాహరణలైనా చూపవచ్చు. చిత్రమేమంటే 1993లో కుదిరిన ఓస్లో%-%1 ఒప్పందం ద్వారా ఇజ్రాయెల్ ఉనికిని పాలస్తీనా విమోచన సంస్థ (పీఎల్ఓ) గుర్తించగా, పాలస్తీనా ప్రజలకు 'నిజమైన ప్రతినిధి'గా పీఎల్ఓను ఇజ్రాయెల్ గుర్తించింది. కానీ అందువల్ల పీఎల్ఓకు ఒరిగింది లేకపోగా, అది వలసవాద పోలీసు దళంగా మిగిలింది. దాన్ని నీరుగార్చేందుకు అనంతర కాలంలో హమాస్‌కు పురుడుపోసింది కూడా ఇజ్రాయెలే. 1995 నాటి ఓస్లో%-%2 ఒప్పందమూ ఇంతే. ఇలా ఇరుపక్షాల మధ్యా కుదిరిన మధ్య వర్తిత్వాలూ, రాజీలూ అసంఖ్యాకం. కానీ వైమానిక, క్షిపణి దాడులు వాస్తవం... శాంతి మిథ్య. ఇజ్రాయెల్‌కు నిరంతరాయంగా అమెరికా సైనిక సాయం అందుతూనే ఉంటుంది. హమాస్ ఉగ్రదాడి తర్వాత 2023 నుంచి ఇంతవరకూ ఇజ్రాయెల్‌కు లభించిన అమెరికా సైనిక సాయం విలువ 2,200 కోట్ల డాలర్ల పైమాటే. తాజా ఒప్పందం హమాస్ 72 గంటల్లో తన దగ్గరున్న బందీలందరినీ విడుదల చేయాలని, చనిపోయివుంటే మృతదేహాలు అప్పగించాలని నిర్దేశించింది. కానీ మొత్తం 20 అంశాల్లోనూ ఇజ్రాయెల్‌కు నిర్దిష్ట కాలపరిమితిని సూచించే ప్రతిపాదనలేవీ లేవు. అసలు స్వతంత్ర పాలస్తీనా ఏర్పాటుపై స్పష్టత లేదు. ధ్వంసమైన ఆవాసప్రాంతాల పునర్నిర్మాణం సంగతి, జవాబుదారీతనం ఊసు లేదు. ఒక రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుగా గాజాను తీర్చిదిద్దుతామని ఇప్పటికే ట్రంప్ చెప్పారు. దాని ప్రసక్తి ఇందులో లేకపోయినా చివరకు ఆ దిశగా పావులు కదిపేలా పరిణామాలు ఉండబోతాయన్నది స్పష్టం. అటు షర్మ్ అల్ షేక్‌లో ఆర్భాటంగా జరిగిన శిఖరాగ్ర శాంతి సదస్సుకు నెతన్యాహూ రాకపై తుర్కియే, ఇరాక్‌లు అభ్యంతరం చెప్పటంతో చివరి నిమిషంలో ఆయన ఆగిపోవటమైనా... ఈ సదస్సుకు ఆఖరి నిమిషంలో ఆహ్వానం అంది వచ్చిన పాలస్తీనా అధ్యక్షుడు మహ్మూద్ అబ్బాస్ ప్రేక్షకుడిగా మిగిలిపోవటమైనా జరగబోయేదేమిటో సూచిస్తోంది. ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ చొరవ తీసుకుని ట్రంప్ దగ్గరకు ఆయన్ను తీసుకెళ్లటం, వారిద్దరూ కొన్ని సెకన్లు సంభాషించుకోవటం చిన్నపాటి ఓదార్పు. ఎన్ని లోటుపాట్లున్నా ఇప్పుడు కుదిరిన ప్రశాంతత శాశ్వతం కావాలని ఆశించనివారంటూ వుండరు. అది సాకారం కావాలంటే ప్రపంచ ప్రజాభిప్రాయం ఇంకా పదునెక్కాలి. దురాక్రమణలు కనుమరుగై స్వేచ్ఛాయుత పాలస్తీనా దిశగా అడుగులు పడాలి.

# నేడు ఏపీలో ప్రధాని మోదీ పర్యటన



**మొదటిపేజీ తరువాయి** - 1998లో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ రాకతో ఐటీ ఎకో సిస్టం ఏర్పడి నాలెడ్జి ఎకనామీకి పునాది పడిందని గుర్తు చేశారు. ఏపీకి గూగుల్ డేటా హబ్ రావటంలో ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వనీ వైష్ణవ్ చొరవ ఉందని, గూగుల్ రావడానికి ఐటీ మంత్రి లోకేశ్ ప్రధాన పాత్ర పోషించారని ప్రశంసించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే గూగుల్ ప్రతినిధులతో సంప్రదించి రాష్ట్రానికి వచ్చేలా చేశారని తెలిపారు. అతిపెద్ద ఏఐ డేటా హబ్ ఏర్పాటుకు 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ ముందుకు వచ్చిందని, దేశంలోనే ఇది అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి పెట్టుబడి అని చెప్పారు. ఆ తప్పులు సరి చేయడానికే చాలా సమయం : విభజనతో ఎదుర్కొన్న ఇబ్బందుల కంటే గత పాలకులు చేసిన విధ్వంసంతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని చంద్రబాబు ధ్వజమెత్తారు. పాలనాపరంగా అనేక తప్పులు చేశారని వాటిని సరిచేయడానికే చాలా సమయం పట్టిందన్నారు. యోగాంధ్ర, అమరావతి రీస్టార్ట్ లాంటి కార్యక్రమాలను విజయవంతం చేశామని, రేపు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. జీఎస్టీ 2.0 సంస్కరణలతో ఒక్కో కుటుంబానికి రూ.15 వేలు ఆదా అవుతుందని వెల్లడించారు. నెక్స్ జెన్ సంస్కరణలపై నెల రోజులుగా విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో సంపద సృష్టి జరుగుతుంది : రాయలసీమకు పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకొస్తున్నామని, సీమ జిల్లాలు ఉద్యావన పంటలకు కేంద్రంగా మారాయని సీఎం చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో పోర్టులు, రైల్వేల కనెక్టివిటీ ద్వారా సంపద సృష్టి జరుగుతుందన్నారు. గత పాలకులు సీమలోని సాగునీటి ప్రాజెక్టులకు కనీసం రూ. 2 వేల కోట్లు కూడా ఖర్చు చేయలేదని ధ్వజమెత్తారు. రాయలసీమ టూరిజం డెస్టినేషన్‌గా మారుస్తామని స్పష్టం చేశారు. తిరుపతి, శ్రీశైలం, గండికోట లాంటి ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ సాధనే లక్ష్యంగా మనం అంతా పని చేయాలని పిలుపునిచ్చారు.

**శ్రీశైల క్షేత్రానికి ఒక మహర్దశ :** గురువారం ప్రధాని రూ.13 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని సీఎం చెప్పారు. కర్నూలులో జీఎస్టీపై ప్రధాని సభకు వచ్చే వారికి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందన్నారు. గ్రామ స్థాయి నుంచి మూడు పార్టీల నేతలు సమన్వయంతో ఈ సభను విజయవంతం చేయాలని స్పష్టం చేశారు. కూటమి నేతలంతా కలిసి ఓ మోడల్ స్టేట్‌గా రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలపాలన్నారు. ప్రధాని మోదీ రాకతో శ్రీశైల క్షేత్రానికి ఒక మహర్దశ రాబోతోందని, తిరుమల తర్వాత జ్యోతిర్లింగం, శక్తిపీఠం ఉన్న క్షేత్రంగా శ్రీశైలం అభివృద్ధి చేస్తామని చెప్పారు. గూగుల్ సంస్థను ఏపీకి తేవటంలో సీఎం, మంత్రి నారా లోకేశ్ కృషి ప్రశంసనీయమని టెలికాన్ఫరెన్సులో మంత్రులు, నేతలు చెప్పారు.

# సమిష్టి కృషివల్లే రాష్ట్రానికి గూగుల్ రాక

**మొదటిపేజీ తరువాయి** -

ఈ ప్రాజెక్టు కేవలం రాష్ట్రానికే కాదని, యావత్ భారతదేశానికే గర్వకారణమని ఆయన అన్నారు. అమెరికా వెలుపల గూగుల్ ఏర్పాటు చేస్తున్న అతిపెద్ద డేటా సెంటర్ ఇదేనని తెలిపారు. ఈ ఒక్క పెట్టుబడితోనే రాష్ట్రంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 1,88,000 ఉద్యోగాలు లభిస్తాయని, రాబోయే ఐదేళ్లలో స్థానిక ఆర్థిక వ్యవస్థపై దాదాపు రూ.48 వేల కోట్ల సానుకూల ప్రభావం చూపుతుందని వివరించారు. "గతంలో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ రూపురేఖలను మార్చినట్లే, ఇప్పుడు గూగుల్ విశాఖ దశను మార్చబోతోంది" అని లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ భారీ ప్రాజెక్టును సాధించడం వెనుక సీఎం చంద్రబాబు దార్శనికత, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమిష్టి కృషి ఉందని లోకేశ్ తెలిపారు. గూగుల్ ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు కేంద్ర ప్రభుత్వం కొన్ని చట్టాల్లో కీలక సవరణలు చేసిందని, ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సంపూర్ణ సహకారం అందించారని గుర్తుచేశారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ ప్రభుత్వం ఉండటం వల్లే ఇంత వేగంగా పెట్టుబడులను ఆకర్షించగలుగుతున్నామని అన్నారు.

**గత వైసీపీ ప్రభుత్వంపై లోకేశ్ విమర్శలు**

గత వైసీపీ ప్రభుత్వంపై ఈ సందర్భంగా లోకేశ్ తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రానికి గూగుల్ రాకుండా అడ్డుకునేందుకు వైసీపీ నేతలు ఆ సంస్థకు వ్యతిరేకంగా మెయిల్స్ పంపారని ఆయన ఆరోపించారు. వారి ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో విధ్వంసం తప్ప అభివృద్ధి జరగలేదని, పెట్టుబడిదారులు భయపడి పారిపోయారని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన 17 నెలల్లోనే ఏపీని పెట్టుబడులకు స్వర్గధామంగా మార్చామని అన్నారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని, ఇకపై ప్రతి వారం ఒక కొత్త ప్రాజెక్టుకు సంబంధించిన ప్రకటన ఉంటుందని లోకేశ్ స్పష్టం చేశారు.

# నకిలీ మద్యం నివారణకు మరిన్ని కఠిన చర్యలు

**మొదటిపేజీ తరువాయి** -

రాష్ట్రంలో నకిలీ మద్యం నివారణకు నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం మరింత కఠిన తరం చేసింది. ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్‌లో స్కాన్ చేశాకే దుకాణ దారులు మద్యాన్ని విక్రయించాలని నిబంధన అమల్లోకి తెచ్చింది. ప్రతి దుకాణం, బార్ ముందు బోర్డులు పెట్టాలని నిర్దేశించింది. తనిఖీల వివరాల నమో దుకు రిజిస్టర్ ఏర్పాటు సహా అబ్కారీ శాఖ అధికారులు రోజూ సంత కం చేయాలనే నిబంధన అమల్లోకి తెచ్చింది. ప్రజల ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారం కోసం సరికొత్త కంట్రోల్ రూం, వాట్సప్ హెల్ప్ లైన్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్దేశించింది. రాష్ట్రంలో నకిలీ మద్యం నివారణకు ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్ తీసుకువచ్చిన రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని నిబంధనలు తీసుకువచ్చింది. మద్యం దుకాణాలు, బార్లలో నిజమైన, నాణ్యమైన మద్యం అమ్మకాలు జరిగేలా ప్రత్యేక చర్యలు చేపట్టింది. నకిలీ మద్యం నివారణకు పలు నిబంధనలు అమ ల్లోకి తెస్తూ ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా పేరిట ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపై ప్రతి మద్యం బాటిల్‌ను క్యూర్ ఆర్ కోడ్ ద్వారా స్కానింగ్ చేశాకే దుకాణం, బార్ యజమానులు అమ్మాలని ప్రభుత్వం నిబంధన విధిం చింది. ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్ ద్వారా మద్యం బాటిల్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను తప్పనిసరిగా స్కాన్ చేయాలని నిబంధనల్లో తెలిపింది.

**ప్రతి మందు దుకాణం ముందు బోర్డులు :** ప్రతి దుకాణం, బార్‌ల వద్ద ప్రత్యేకంగా బోర్డులు ప్రదర్శించాలని తెలిపింది. "ఇక్కడ విక్రయించే మద్యం క్యూఆర్ కోడ్ స్కానింగ్ ద్వారా నిజమైనది, నాణ్యమైనదని ధృవీకరించాం" అని బోర్డులు పెట్టాలని నిర్దేశించింది. వినియోగదారులకు విక్రయానికి ముందే, అమ్ముతున్న ప్రతి మద్యం బాటిల్ యొక్క ప్రామాణికతను ధృవీకరించాలని ఆదేశించింది. మద్యం బాటిల్‌పై సీల్, మూత, హెూలోగ్రామ్ స్థితి, ప్రామాణికతను తనిఖీ చేయాలని స్పష్టం చేసింది. ప్రతి దుకాణం, బార్‌లో "డైలీ లిక్కర్ జెన్యూన్?నెస్ వెరిఫికేషన్ రిజిష్టర్" అమలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అమ్మిన మద్యం బ్రాండ్లు, బ్యాచ్ నంబర్, రిజిష్టర్‌లో నమోదు చేయాలని తెలిపింది. క్యూఆర్ తనిఖీ చేసిన సమయం, స్టాంప్, స్టేటస్ ఫలితాలను రిజిష్టర్‌లో నమోదు చేయాలని సూచించింది. ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ డేటా ద్వారా ఆ వివరాలను రియల్-టైమ్ డేటాలో ప్రదర్శించాలని నిబంధనల్లో తెలిపింది. రోజూ ర్యాండం విధానంలో తనిఖీలు : ఎక్సైజ్ సిబ్బంది ప్రతి రోజూ మద్యం దుకాణం, బార్లలో ర్యాండం విధానంలో తనిఖీలు చేయాలని తాజాగా ప్రభుత్వం ఆదేశించింది. తనిఖీల వివరాలను దుకాణంలోని రిజిష్టర్‌లో నమోదు చేసి ఎక్సైజ్ అధికారి రోజూ సంతకం చేయాలని సూచించింది. మద్యం తయారీ డిపో నుంచి మద్యం స్టాక్ అందిన తర్వాత, ప్రతి షాప్, బార్‌లో ప్రతి సరుకులోని కనీసం 5% బాటిళ్లను స్కాన్ చేయాలని నిబంధన అమల్లోకి తెచ్చింది. బ్యాచ్ వెరిఫికేషన్ సర్టిఫికెట్‌పై లైసెన్స్‌దారు సంతకం చేయాలని నిబంధనల్లో స్పష్టం చేసింది. సర్టిఫికెట్‌ను డైలీ లిక్కర్ జెన్యూన్‌నెస్ వెరిఫికేషన్ రిజిష్టర్‌లో నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేసింది.

**నకిలీ మద్యం పట్టుబడితే లైసెన్సు రద్దు :** తనిఖీల్లో నకిలీ మద్యం కనుక్కుంటే వెంటనే ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేయాలని ఆదేశాల్లో పేర్కొంది. అధికారి లేదా లైసెన్సు దారుడు నకిలీ మద్యం పై ఫిర్యాదు చేయకపోతే నకిలీ మద్యానికి సహకరించడం, నిర్లక్ష్యంగా ఉన్నట్లు గుర్తించాలని నిబంధనల్లో తెలిపారు. నకిలీ మద్యం పట్టుబడితే లైసెన్సు రద్దు చేయడం చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నకిలీ మద్యంపై ప్రజలు ఫిర్యాదు చేసేందుకు 24 గంటలు పనిచేసే పర్యవేక్షణ వ్యవస్థ తేవాలని ప్రభుత్వం ఆదేశించింది. కంట్రోల్ రూం, వాట్సప్ హెల్ప్ లైన్లు ఏర్పాటు చేసి సమర్థంగా నిర్వహించాలని స్పష్టం చేసింది. ఫిర్యాదులను 24 గంటల్లోనే విచారణ పూర్తి చేసి నివేదిక సమర్పించాలని ప్రభుత్వం నిర్దేశించింది. తదుపరి చర్యలు తీసుకోవాలని అబ్కారీ శాఖ ఎండీ, ఏపీ బేవరేజెస్ కార్పోరేషన్‌కు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. మద్యం షాపుల ముందు లిక్కర్ చెకింగ్ డివైజ్?లు : ఉమ్మడి కృష్ణా జిల్లా ఎమ్మెల్యేలతో మంత్రి కొల్లు రవీంద్ర సమావేశమయ్యారు. నకిలీ మద్యం కేసు, జిల్లాలో రాజా రాజకీయ పరిణామాలు, భవిష్యత్ కార్యాచరణ పై చర్చించారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రానికి అద్భుతమైన అభివృద్ధి రాబోతోందని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. వైఎస్సార్సీపీ నేతలు రాష్ట్రంలో అస్థిరత తీసుకురావాలని చూస్తున్నారని మండిపడ్డారు. కుట్రలు అన్నీ కృష్ణా జిల్లా నుంచీ జరగడం దురదృష్టకరమని చెప్పారు. అన్ని మద్యం షాపుల ముందు లిక్కర్ చెకింగ్ డివైజ్ పెడుతున్నామని, సామాన్యుడు కూడా ఆ డివైజ్‌లలో చెక్ చేసుకోవచ్చన్నారు. సహజ మరణాలను కూడా లిక్కర్ మరణాలుగా చూపించాలని చూస్తున్నారని, ప్రజలను భయాందోళనలకు గురి చేయాలని చూస్తున్నారని మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. జగన్ జె బ్రాండ్స్ పెట్టి నకిలీ మద్యంతో దోపిడీ చేశాడని ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తుంటే వైఎస్సార్సీపీ దుష్ప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జనార్ధన్ లాకప్?లో ఉండగా జోగి రమేష్ పేరు చెపుతాడని ఎలా తెలుసని మైలవరం ఎంఎల్ఏ వసంత కృష్ణప్రసాద్ ప్రశ్నించారు.

# మహారాష్ట్ర సీఎం ఫడణవీస్ ఎదుట లొంగిపోయిన మల్లోజుల వేణుగోపాల్

**మొదటిపేజీ తరువాయి** - కూడా ఒకరని గుర్తుచేశారు. అహేరీ సిరోంచాకు భూపతి, మేధోపరమైన మద్దతు లాజిస్టిక్‌లను అందించారని వివరించారు. మావోయిస్టు అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ భూపతి 60 మంది నక్సలైట్లతో కలిసి లొంగిపోయారు. ఈయన నక్సలైట్లను నియమించడం, దాడులకు ప్రణాళికలు రచించేవారు. గత నెల రోజులుగా ఆయనను జనజీవన స్రవంతిలోకి రావాలని మా పోలీసులు మాట్లాడారు. ఆయన కూడా అగ్రనాయకత్వం నక్సల్ వ్యతిరేక విధానాలు అవలంభిస్తుందని చెప్పి లొంగిపోయారు. మహారాష్ట్రలో నక్సలిజానికి వెన్నుముక విరిగిపోయింది. దీని తర్వాత ఛత్తీస్?గఢ్?లో ఉన్న నక్సలైట్లు కూడా లొంగిపోయేందుకు చూస్తారు. ఈ సందర్భంగా గడ్చిరోలి పోలీసులకు రూ. కోటి నజరానా ప్రకటిస్తున్నాం.

**ఛత్తీస్‌గఢ్ డిప్యూటీ సీఎం హర్షం :** మావోయిస్టు అగ్రనేత సహా 60 మంది లొంగిపోవడంపై ఛత్తీస్?గఢ్? ఉపముఖ్యమంత్రి విజయ్ శర్మ స్పందించారు. "61మంది నక్సలైట్లు లొంగిపోయారు. జనజీవన స్రవంతిలో కలిసిపోవాలనే నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా నాయకత్వంలో చేసిన కృషికి ఫలితంగానే నక్సలిజం అంతం కాబోతుంది. ఆ ప్రక్రియలో ఇదో కీలక మైలురాయి." అని ఆయన అన్నారు. మావోయిస్టు పార్టీలో రెండో స్థానంలో చలామణి అయిన ఆయన, మహారాష్ట్రలోని గడ్చిరోలీలో పోలీసుల ఎదుట మంగళవారం లొంగిపోయారు. ఆయుధాలను వీడి 60 మంది మావోయిస్టులతో కలిసి జనజీవన స్రవంతిలో కలిసిపోయారు. మల్లోజుల వేణుగోపాల్‌రావు సొంత రాష్ట్రం తెలంగాణ. పెద్దపల్లికి చెందిన మల్లోజుల వెంకటయ్య, మధురమ్మ దంపతులకు ఈయన మూడో సంతానం. తెలంగాణ సాయుధ పోరాటంలో పనిచేసిన తండ్రి నుంచే వేణుగోపాల్, ఆయన రెండో అన్న కోటేశ్వరరావు స్ఫూర్తి పొందారు. చదువు పూర్తయిన అనంతరం తన అన్న పిలుపు మేరకు ఉద్యమంలో చేరారు. పార్టీలో ఆయనను అభయ్, సోను, భూపతి, వివేక్ పేర్లతో పిలిచేవారు. మల్లోజులపై రూ.6 కోట్ల రివార్డు ఉన్నట్లు గడ్చిరోలి పోలీసులు వెల్లడించారు. మావోయిస్టు పార్టీ వైఖరి సరిగా లేదంటూ కొన్ని రోజులుగా మల్లోజుల వేణుగోపాల్? బహిరంగ లేఖలు రాస్తున్నారు. ఈ క్రమంలోనే పార్టీలో దశాబ్దాలుగా జరుగుతున్న తప్పిదాలకు తానే కారణమని పేర్కొంటూ అత్యున్నత నిర్ణాయక కమిటీ పొలిట్ బ్యూరో నుంచి బయటకు వచ్చారు. తాజాగా ఉద్యమాన్ని పూర్తిగా వదిలిపెట్టి అజ్ఞాతం వీడిన ఆయనపై వందకు పైగా కేసులు ఉన్నాయి.

# కేసీఆర్ ఫొటో లేకుండానే 33 జిల్లాల యాత్రకు కవిత శ్రీకారం




**మొదటిపేజీ తరువాయి** - ఇంకా సాధించలేకపోయామని ఆమె వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో 'జాగృతి జనం బాట' యాత్ర పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ పోస్టర్‌పై తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రాలు ఉన్నాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సామాజిక చైతన్యం కోసమే ఈ యాత్ర అని స్పష్టం చేశారు. తమ దారులు వేరైనప్పుడు కేసీఆర్ ఫొటోను ఉపయోగించడం సముచితం కాదని భావించినట్లు తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం వస్తే ప్రజల జీవితాలు బాగుపడతాయని అనేకమంది ప్రాణత్యాగాలు చేశారని కవిత అన్నారు. నాలుగు నెలల పాటు ఈ యాత్ర కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ యాత్రలో భాగంగా ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరిస్తామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు చాలా తెలివైనవారని, వారికి అన్నీ విషయాల పట్ల అవగాహన ఉంటుందని కవిత అన్నారు. యువత, మహిళలను మరింత చైతన్యవంతులను చేస్తామని ఆమె పేర్కొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా లంకల దీపక్‌రెడ్డి



**మొదటిపేజీ తరువాయి** - జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికకు సంబంధించి అభ్యర్థిని బీజేపీ ప్రకటించింది. ఈ మేరకు లంకల దీపక్?రెడ్డి పేరును ఆ పార్టీ హైకమాండ్ ఖరారు చేసింది. పార్టీ వర్గాలు ఈ విషయాన్ని వెల్లడించాయి. ఇప్పటికే తమ అభ్యర్థులను కాంగ్రెస్?, బీఆర్ఎస్?లు ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా బీజేపీ అభ్యర్థిని ప్రకటించడంతో ఎన్నికల ప్రచారం ఊపందుకోనుంది. గతంలోనూ పోటీచేసిన దీపక్? రెడ్డి : 2023 ఎన్నికల్లోనూ దీపక్‌రెడ్డి జూబ్లీహిల్స్ బీజేపీ అభ్యర్థిగా పోటీ చేశారు. ఆయన ప్రస్తుతం హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్నారు. అనారోగ్య కారణాలతో ఈ ఏడాది జూన్ 8న బీఆర్ఎస్? ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తుదిశ్వాస విడిచిన విషయం తెలిసిందే. ఆయన మృతితో ఆ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. నవంబర్ 11వ తేదీన పోలింగ్ నిర్వహించి 14న ఓట్ల లెక్కింపును చేపట్టనున్నారు.

# 2040 నాటికి తొలి మానవసహిత జాబిల్లి యాత్ర




**మొదటిపేజీ తరువాయి** - అంతరిక్షంలోకి పంపడం, 2035 నాటికి జాతీయ అంతరిక్ష కేంద్రం, వాటిలో 80వేల కేజీలను మోసుకెళ్లే రాకెట్లను తయారుచేయడం, చంద్రుడిపై అధ్యయనం కోసం వీనస్ ఆర్బిటర్ మిషన్ ఏర్పాటు వంటి లక్ష్యాలను ఏర్పరుచుకున్నామని తెలిపారు. అంతరిక్ష మిషన్లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ బిగ్ డేటా వంటివాటిని ఉపయోగించడానికి చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. చంద్రుడి ఉపరితల నమూనాలను భూమికి తీసుకొచ్చేందుకు 2027లో ప్రతిష్ఠాత్మక చంద్రయాన్-4 ప్రయోగాన్ని చేపట్టనున్నట్లు ఇస్రో చైర్మన్ వీ నారాయణన్ వెల్లడించారు. "2040 నాటికి స్వదేశీ సిబ్బందితో చంద్రుడిపై మిషన్ పూర్తి చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మార్గదర్శకాలు ఇచ్చారు. దీని ద్వారా మన పౌరులను చంద్రుడిపైకి దింపి సురక్షితంగా తిరిగి తీసుకురావాలి. మోదీ స్పష్టమైన రోడ్‌మ్యాప్‌తో అంతరిక్ష రంగానికి సంస్కరణలు ప్రవేశపెట్టారు. భారతీయ అంతరిక్ష కేంద్రం 2035 నాటికి అందుబాటులోకి వస్తుంది. అంతరిక్షంలో ప్రారంభ మాడ్యూల్స్ 2027 నాటికి అందుబాటులోకి వస్తాయి. కొన్ని సంవత్సరాల క్రితం అంతరిక్ష రంగంలో కేవలం ఒకటి లేదా రెండు స్టార్టప్‌లు మాత్రమే ఉండేవి. కానీ, ఈరోజు ఉపగ్రహ తయారీ, ప్రయోగ సేవలు, అంతరిక్ష ఆధారిత డేటా విశ్లేషణలపై 300 కంటే ఎక్కువ మంది పనిచేస్తున్నారు. వ్యవసాయం, విపత్తు ప్రతిస్పందన, నిర్వహణ, టెలికమ్యూనికేషన్, రియల్-టైమ్ రైలు, వాహన పర్యవేక్షణలో ఉపగ్రహ ఆధారిత అనువర్తనాల అధ్యయనానికి ఇవి ఉపయోగపడతాయి. 35 సంవత్సరాల క్రితం కంప్యూటర్ విప్లవాన్ని ఎవరూ ఊహించనట్లుగా, అలాగే , రోబోటిక్స్ అంతరిక్ష పరిశోధన తదుపరి యుగాన్ని నిర్వచిస్తాయి"

# పండగ ఆఫర్లతో సైబర్ వల

**మొదటిపేజీ తరువాయి** - పండగ సీజన్ సమీపిస్తుండటంతో ఆన్‌లైన్ షాపింగ్ చేసే వారు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు హెచ్చరించారు. దీపావళి సందర్భంగా సైబర్ నేరగాళ్లు భారీ డిస్కౌంట్లు, బహుమతుల పేరుతో వినియోగదారులను ఆకర్షించి, ఆర్థికంగా మోసగిస్తున్నారని ఒక ప్రకటనలో తెలిపారు. నకిలీ ఈ-కామర్స్ సైట్లు, ప్రమాదకరమైన ఏపీకే ఫైల్స్, ఫిషింగ్ లింకులు, సోషల్ మీడియా ప్రకటనల ద్వారా ప్రజలను లక్ష్యంగా చేసుకుంటున్నారని పోలీసులు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ సూచించారు.

# ధాన్యం కొనుగోళ్లపై దిశా నిర్దేశం



**మొదటిపేజీ తరువాయి** - వసతిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. రైతులు ఎక్కడ కుడా నిరీక్షించకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. మౌలిక సదుపాయాల కల్పన అంశంలో అత్యవసరం అనుకుంటే అదనపు ఖర్చులకు వెనకాడ వద్దని వివరించారు. ధాన్యం కొనుగోలు వివరాలను సత్వరమే నమోదు చేయాలని మంత్రి ఉత్తమ్ అన్నారు. నమోదు అయిన కొనుగోళ్లకు 48 గంటలలో చెల్లింపులు జరగాలని అధికారులకు ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో మిల్లర్లతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్లు అందరూ.. సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ.. ముందుకు వెళ్లాలని సూచించారు. మద్దతు ధరతో పాటు బోనస్ చెల్లింపులకు ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ స్పష్టం చేశారు.

# ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా కొనసాగేలా విస్తృత ఏర్పాట్లు





## పొరుగు రాష్ట్రాల ధాన్యం రాకుండా సరిహద్దులలో గట్టి నిఘా

## కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి వెల్లడి

## ధాన్యం కొనుగోళ్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రులు

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఖరీఫ్ లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే ప్రక్రియ సజావుగా కొనసాగేలా విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేశామని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. ఎక్కడ కూడా రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన అన్ని చర్యలు చేపట్టామని అన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో ధాన్యం సేకరణ ప్రక్రియపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ధాన్యం సేకరణ కోసం జిల్లాలో చేపట్టిన ఏర్పాట్ల గురించి కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మంత్రుల దృష్టికి తెచ్చారు. జిల్లాలో ఈసారి ఖరీఫ్ లో 4.37 లక్షల ఎకరాల విస్తీర్ణంలో వరి పంట సాగు చేశారని, 12 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేశామన్నారు. బాన్సువాడ, బోధన్ నియోజకవర్గాల పరిధిలోని పలు మండలాలలో ధాన్యం దిగుబడులు వస్తున్నందున ఇప్పటికే జిల్లాలో 274 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని, ఈ కేంద్రాలలో ధాన్యం సేకరణ జరిపేలా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. గత సీజన్ లో 606 కేంద్రాలు ఉండగా, ఈసారి 676 కేంద్రాలను నెలకొల్పుతున్నామని అన్నారు. రవాణా పరమైన ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామని, రైతులు ధాన్యం విక్రయించిన 24 గంటల లోపే ట్యాబ్ ఎంట్రీ జరిగేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను కూడా అందుబాటులో ఉంచుతామన్నారు. కాగా, జిల్లాకు 1582 అదనపు టార్పాలిన్లు కేటాయించాలని కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల నిర్వహణ సజావుగా జరగాలని మంత్రులు ఉత్తమ్ కుమార్, తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా రికార్డు స్థాయిలో 66.50 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ధాన్యం సాగు చేసినందున, 148.30 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడులు చేతికందే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇందులో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సుమారు 8342 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 చొప్పున కనీస మద్దతు ధర చెల్లించడంతో పాటు, సన్న రకానికి రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ. 500 చొప్పున బోనస్ అందించనుందని తెలిపారు. బోనస్ అందిస్తున్నందున ఇతర రాష్ట్రాల నుండి కూడా సన్న ధాన్యం ఇక్కడికి తరలించి విక్రయించేందుకు పలువురు ప్రయత్నించే అవకాశాలు ఉన్నందున, పొరుగు ధాన్యం రాకుండా సరిహద్దు ప్రాంతాల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ విషయంలో పోలీసు శాఖ జిల్లా యంత్రాంగంతో సమన్వయము ఏర్పర్చుకుని సమర్థవంతంగా పని చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతుకు నష్టం వాటిల్లకుండా, ఇబ్బందులు ఎదురవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. కొనుగోలు కేంద్రాలను అందుబాటులో ఉన్న ప్రజాప్రతినిధులతో ప్రారంభించాలని సూచించారు. రైతులు ధాన్యం విక్రయించిన 48 గంటల వ్యవధిలో వారి ఖాతాలలో బిల్లులకు సంబంధించిన డబ్బులు జమ అయ్యేలా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని సదుపాయాలూ అందుబాటులో ఉండేలా చూడాలని, ముఖ్యంగా గన్నీ బ్యాగులు, తూకం యంత్రాలు, టార్పాలిన్లు, తేమ కొలిచే యంత్రాలు, గ్రెయిన్ క్యాలిపర్స్ సరిపడా సంఖ్యలో సిద్ధంగా ఉంచాలని, తాగునీరు, నీడ వంటి వసతులు కల్పించాలని సూచించారు. ఎక్కువ సంఖ్యలో హమాలీలు ఏర్పాటు చేసుకుని వెంటదివెంట ధాన్యం తూకం జరిగేలా, ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు రవాణా జరిగేలా సరిపడా లారీలు అందుబాటులో ఉండేలా చొరవ చూపాలన్నారు. ధాన్యం అమ్మకాలకు సంబంధించి ఏవైనా ఇబ్బందులు ఉంటే రైతులు తెలియజేసేందుకు వీలుగా జిల్లా స్థాయిలో టోల్ ఫ్రీ నెంబర్ తో కూడిన కంట్రోల్ రూమ్ ను నెలకొల్పాలని ఆదేశించారు. రైతుల నుండి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, నిరంతరం పర్యవేక్షణ జరపాలని కలెక్టర్లకు సూచించారు. క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే ప్రభుత్వం దృష్టికి తేవాలని హితవు పలికారు. పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలని, నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చే రైతులకు పూర్తి స్థాయి మద్దతు ధర అందేలా చూడాల్సిన గురుతర బాధ్యత అధికారులపై ఉందన్నారు. సంబంధిత శాఖల అధికారులందరూ సమిష్టిగా, సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. రైతుల నుండి ఏ చిన్న ఫిర్యాదు సైతం రాకుండా చూసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిలువ చేసేందుకు సరిపడా గిడ్డంగులు, స్టోరేజ్ పాయింట్లను గుర్తించాలని సూచించారు. వీ.సీ అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి కేంద్రంలో మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీఎం శ్రీకాంత్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు, డీసీఓ శ్రీనివాస్, డీటీఓ ఉమా మహేశ్వర్ రావు, మార్కెటింగ్ ఏ.డీ గంగవ్వ, తూనికలు కొలతల శాఖ అధికారి సుజాత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లు చేయాలి



**అక్షరవిజేత మహబూబాబాద్ :** ఖరీఫ్ ధాన్యం కోనుగొలుకేంద్రాలు ఏర్పాట్లు నిర్వహణకు సంబంధించి అన్ని జిల్లాల కలెక్టర్లు,ె ంవెన్యూ, పౌర సరఫరాలు, సహకార, వ్యవసాయమార్కెటింగ్, రవాణా, డిఆర్డీఏ, మెప్మా ,గిరిజనశాఖ సంబధిత అధికారులతో కలిసి రాష్ట్ర పౌర సరఫరాలు,ఇరిగేషన్ శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రాష్ట్ర మంత్రి వాకాటి శ్రీహరి,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామాక్రిష్ణరావు లు హైద్రాబాద్ లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలను ఏర్పాటు చేయాలని తగు సూచనలు సలహాలు ఉత్తర్వులు జారీ చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,అదనపు కలెక్టర్ రెవెన్యూ కె అనిల్ కుమార్ డిఆర్డిఓ పిడి మధుసూదనరాజు,సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు,పౌర సరఫరా శాఖ అధికారి ప్రేమ్ కుమార్,డిఎం సివిల్ సప్లై క్రిష్ణవేణి,వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల,మార్కెటింగ్ అధికారి వెంకటేశ్వర్లు,మెప్మా పీడీ విజయ,గిరిజన కార్పొరేషన్ అధికారి దేవ్,ఆర్టీవో జైపాల్ రెడ్డి,ఎల్డిఎం యాదగిరి,సంబంధిత అధికారులతో కలిసి ఆయన పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.గత సంవత్సరం అనుభవాలను దృష్టిలో ఉంచుకొని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని,ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణ సిబ్బంది శిక్షణ తరగతులు రవాణా,గన్ని సంచులు,తార్పాలిన్లు తదితర అంశాలపై సుదీర్ఘంగా సమావేశం నిర్వహించారు ఎలాంటి నిర్లక్ష్యం వహించిన సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లాలో ఐకెపి 59ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ168గిరిజన కార్పొరేషన్ 13 మెప్మా మొత్తం కలిపి 242ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్దనుండి ధాన్యమును సేకరించుటకు పక్కా ప్రణాళికతో,పౌరసరఫరాలు,సహకర,వ్యవసాయ,లీగల్ మెట్రోలజీ,మార్కెటింగ్,లీడ్ బ్యాంక్,రెవెన్యూ,పోలీస్,తదితర అన్ని విభాగాల సిబ్బందిని సమన్వయపరిచి ధాన్యం కొనుగోలను విజయవంతంగా నిర్వహించాలని,రైతుల సౌకర్యార్థం కలెక్టరేట్లో ధాన్యం కొనుగోలు పై ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని,కేంద్రాల వద్ద రైతుల కోసం త్రాగునీరు,వైద్య క్యాంపులు,తదితర సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# గాలికుంటు వ్యాధి చీలిన గిట్టాలు కలిగిన అన్ని పశువులలో సోకుతుంది

## రాష్ట్ర సంచాలకులు డాక్టర్ బిడాక్టర్ బి.గోపి ఐఏఎస్.

## తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం ప్రారంభం.






**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఆవులు, గేదెలలో గాలి కుంటు అతి ప్రమాదకరమైన గాలికుంటు వ్యాధి నివారణలో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా టీకాల కార్యక్రమంను మంచాల మండలం జాపాల గ్రామం నుండి రాష్ట్ర సంచాలకులు డాక్టర్ బిడాక్టర్ బి.గోపి ఐఏఎస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన పాడి రైతుల సమావేశంలో మాట్లాడుతూ పశువులలో వచ్చే అతి ఆర్థిక నష్టం కలిగించే పెద్ద వ్యాధి గాలికుంటు వ్యాధి అని, ఈ వ్యాధిని భారతదేశం నుండి పూర్తిగా నిర్మూలించడానికి దేశవ్యాప్తంగా గాలికుంటు టీకాలు సంవత్సరమునకు రెండుసార్లు వేస్తారని, రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామానికి పశు వైద్య సిబ్బంది వెళ్లి తేదీ 15 అక్టోబర్ 2025 నుండి 14 నవంబర్ 2025 వరకు టీకాలు వేస్తారని అన్నారు. గాలికుంటు వ్యాధి చీలిన గిట్టాలు కలిగిన అన్ని పశువులలో సోకుతుందని (ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలు, పందులు, జింకలు) తీవ్ర జ్వరం రావడం నోటి నుండి చొంగ కార్చడం, నోట్లో, కాళీ గిట్టలలో పుండ్లు ఏర్పడడం, పొదుగు వాపు రావడం, మేత తినకపోవడం, పాల దిగుబడి తగ్గిపోవడం జరుగుతుందని తెలిపారు. కోలుకున్న పశువులలో దాని జీవితకాలంలో 15 శాతం పాల దిగుబడి తగ్గిపోవడం, పునరుత్పత్తి పని శక్తి తక్కువ కావడం జరుగుతుందని తెలిపారు. సరే సరి జీవితకాలంలో ఒక అంచనా ప్రకారం లక్ష రూపాయల ఆర్థిక నష్టం ఒక పశువు ద్వారా రైతుకు జరుగుతుందని తెలిపారు. అలాగే వివిధ గడ్డి జాతుల ప్రదర్శన ఈ కార్యక్రమం ద్వారా చేశారు. పశుసంవర్ధక శాఖ సంచాలకులు ఎన్.ఎల్.ఎం ( జాతీయ పశువుల మిషన్)లో పథక లబ్ధిదారుడు రాంప్రసాద్ రెడ్డి, శ్రీహరిల మేకల పెంపకం (500o24) యూనిట్ సందర్శన చేసి వివరాలు తెలుసుకున్నారు. అలాగే 50 మందికి కాలుష్యం, ఖనిజ లవణాల పంపిణీ చేశారు, 150 పశువులకు గాలికుంటు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్.మధుసూదన్, సహాయ సంచాలకులు, డాక్టర్.వసంతకుమారి, పశు వైద్య అధికారులు డాక్టర్.సుధా, డాక్టర్.వనజ కుమారి, డాక్టర్ నీరజారెడ్డి, డాక్టర్ ఆనంద రెడ్డి, పశు వైద్య సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# విజేత జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని డిఐఈవోకు వినతి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** బోధన్ పట్టణంలోని విజేత జూనియర్ కళాశాల పై చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవికుమార్ కి తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక, తెలంగాణ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీవీయువి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ రామావత్ లాల్ సింగ్, టీజీవిపి జిల్లా అధ్యక్షుడు బొబ్బిలి కళ్యాణ్ రామ్ లు మాట్లాడుతూ గత రెండు రోజుల కిందట బోధన్ లోని విజేత జూనియర్ కళాశాల హాస్టల్లో చదివే విద్యార్థి తప్పిపోయాడన్నారు. కళాశాల యాజమాన్యం విద్యార్థుల పట్ల కల్పించాల్సిన సౌకర్యాలను సరిగా కల్పించకపోవడం వలనే విద్యార్థులు హాస్టల్ నుంచి వెళ్ళిపోతున్నారని ఆరోపించారు. ప్రైవేట్ కళాశాలలో ఫీజులపై ఉన్న శ్రద్ధ హాస్టల్లో ఉన్న విద్యార్థుల భద్రత పైన పెట్టక పోవడం వల్లే విద్యార్థులు హాస్టల్ నుంచి బయటకు వెళుతున్నారని, హాస్టల్ వద్ద ఉన్న సెక్యూరిటీ కానీ, యాజమాన్యం చూడకపోవడంతో ఈ ఘటన జరిగిందన్నారు. గతంలో కూడా ఈ కళాశాల నుంచి ఓ విద్యార్థి తప్పిపోయి ఇప్పటిదాకా దొరకలేదని, మళ్లీ రెండు రోజుల కిందట ఓ విద్యార్థి తప్పి పోవడంతో విద్యార్థి పేరిట ఒక లెటర్ రాసి వెళ్లిపోయాడని బయటకు ఆ లెటర్ ను రిలీజ్ చేసి విద్యార్థుల తల్లిదండ్రులను, విద్యార్థి సంఘాలను మభ్య పెట్టే మోసపూరిత చర్యలకు పాల్పడుతున్నరన్నారు. కానీ యాజమాన్యం తప్పిదం వల్లే ఈ కళాశాల నుంచి విద్యార్థులు బయటికి పోతున్నారని విద్యార్థి తల్లి దండ్రులు, విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నారు. ఈ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు కనీసం లోపల ఎవరు వస్తున్నారు, బయటికి ఎవరు వెళ్తున్నారు అనేది కుడా తెలియకుండా నే వ్యవహరిస్తున్నారన్నారు. విజేత కళాశాల పై చర్యలు తీసుకోవాలని డి.ఐ.ఇ.ఓని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు అఖిల్, వెంకటేష్ పాల్గొన్నారు.

# గోపాల్ పేటలో 4 ఆర్ఎంపీ కేంద్రాలు సీజ్







**అక్షర విజేత ఉమ్మడి గోపాల్పేట్ :** వనపర్తి జిల్లా గోపాల్పేట్ మండల కేంద్రంలో ఓ పసిరీకల దవఖానా, మూడు ఆర్ఎంపీలకు సంబంధించిన ఆసుపత్రులను డీఎంహెచ్ఓ సీజ్ చేశారు. బుధవారం మధ్యాహ్నం తనిఖీలను చేపట్టి సీజ్ చేశారు. అయితే ఆర్ఎంపీ డాక్టర్లు సూదులు, గ్లూకోజ్ బాటిల్స్ వేయకూడదని డీఎంహెచ్ఓ శ్రీనివాసులు తెలిపారు. గోపాల్ పేట నుంచి వనపర్తి రోడ్డులో గాజుల కోనేరు శివాలయం ముందు ఆర్ఎంపీ డాక్టర్లు ఎవ్వరో తెలియదు. కానీ బీటీ రోడ్డు పక్కన సిరంజీలు, సూది, మందులు, గ్లూకోజ్ బాటిల్స్ పారేయడంతో ప్రమాదవశాత్తు ఇవి ఎవరికైనా అపాయాన్ని కలిగిస్తాయని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఈ విషయం పై డీఎంహెచ్ఓ శ్రీనివాసులు ని వివరణ కోరగా.. గోపాల్ పేట వాసులు కలెక్టర్ కి ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ మాకు ఆర్డర్స్ చేశాడు. దీంతో తాము గోపాల్ పేటలో 4 ఆర్ఎంపీ దవఖానాలను సీజ్ చేసినట్టు తెలిపారు. ఆర్ఎంపీ డాక్టర్లు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలి. వాళ్లు సూదులు, గ్లూకోజ్ బాటిల్ కానీ పెట్టకూడదని.. ఇలా పెడుతున్నారని తమ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో ఆర్ఎంపీ డాక్టర్ల పై చర్యలు తీసుకొని.. దావఖానాలు సీజ్ చేసినట్టు వెల్లడించారు. ప్రజల ప్రాణాలతో ఆర్ఎంపీ డాక్టర్లు చెలగాటమాడటం మంచిది కాదని డీఎంహెచ్ఓ వెల్లడించారు

# పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయించుకోవాలి

## ఏడి డాక్టర్ కె.వి చంద్రశేఖర్,మండల పశువైద్యాధికారిని శ్వేత





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ మండలం లోని అన్ని పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు ఇప్పించాలని ఏడి డాక్టర్ కే వి చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని మద్గుల్ చిటంపల్లి గ్రామం లో పశువుల కు టీకాలు వేశారు. ఈ కార్యక్రమం అక్టోబర్ 15 నుండి నవంబర్ 14 వరకు ఉంటుందని తెలిపారు. ఏ ఒక్క పశువు మిస్ కాకుండా అన్ని పశువుల కు ఇవ్వాలని మండల పశు వైద్య ది కారిణి శ్వేత సామల సూచించారు. మొత్తం 126 పశువుల కు టీకాలు ఇచ్చారు. కార్యక్రమంలో సిబ్బంది రఘు, పాపయ్య రైతులు పాల్గొన్నారు.

# "సి" గ్రేడ్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి

## గుడెబల్లూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులను గణేశ్ సింగ్





**అక్షర విజేత కృష్ణ :** కృష్ణ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ముడుమాల్ గ్రామ గుడెబల్లూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గణేశ్ సింగ్ సందర్శించి అకాడమీక్ అంశాలను పరిశీలించారు తరగతి గది భోదన, సి గ్రేడ్ విద్యార్థుల సామర్థ్యాలు, టీ యల్ యం వినియోగం, టీచింగ్ డైరీ ఏఐ కంప్యూటర్ ల్యాబ్ నిర్వహణ, డిజిటల్ కరికులమ్ అమలు గ్రంథాలయ పుస్తకాల వినియోగం, విద్యార్థుల పఠన సామర్థ్యాలు, గ్రంథాలయ రిజిస్టర్ నిర్వహణ మధ్యాహ్నం భోజనం అమలు తీరుతెన్నులను పరిశీలించారు పాఠశాల రికార్డులు, రిజిస్టర్ లను పరిశీలించారు ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎక్కువ ఉన్నది, ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని వారి ధృషికి తెలియపరచడం జరిగింది అని తెలిపారు ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్, ఉపాధ్యాయులు భారతి రవికుమార్, ఆస్మా నిషాత్, పద్మావతమ్మ, వాలంటీర్ శిరీష, సర్వీస్ పర్సన్స్ సోఫీ, శివమ్మ, మధ్యాహ్న భోజన సిబ్బంది పద్మమ్మ, నర్సమ్మ, సురేఖ, హాఫీజా పాల్గొన్నారు

# జగదేవపూర్ మండల నూతన విద్యాధికారిగా బి ,సైదులు...!



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండల నూతన విద్యాధికారిగా బుధవారం బి.సైదులు పదవి బాధ్యతలను ఎంఈఓ కార్యాలయం నందు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ సైదులు మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయులందరి సహకారంతో ప్రతి పాఠశాలను అభివృద్ధి పథంలోకి తెచ్చేందుకు తన సాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. మండలంలోని విద్యా వ్యవస్థను రోల్ మోడల్ గా నిలిపేందుకు ఉపాధ్యాయులు ప్రజా ప్రతినిధులు విద్యావేత్తలు సహకరించాలని కోరారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు

## పార్టీ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే మెగా రెడ్డి



**అక్షర విజేత ఉమ్మడి గోపాల్పేట్ :** వనపర్తి జిల్లా రేవల్లి మండలం వడ్డెగేరి కి చెందిన 15 మంది బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బుధవారం గ్రామ నాయకులు వడ్డే శేఖర్, బాల్ రెడ్డి మండల అధ్యక్షుడు పర్వతాలు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గారు వనపర్తి పట్టణంలోని తిరుమల హిల్స్ లో గల తన నివాసం వద్ద కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 సంవత్సరాలుగా %దీ=ూ% పాలనలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని నేడు కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలను స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మంచితనాన్ని చూసి ఆకర్షితులమైన తాము కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో గోపాల్పేట ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ సత్యశీలారెడ్డి, సురేష్ గౌడ్ ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 18న జరిగే 'బంద్ ఫర్ జస్టిస్' రాష్ట్ర బంద్ కు సంపూర్ణ మద్దతు

### బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు ను 9వ షెడ్యూల్ లో చేర్చి పార్లమెంట్లో చట్టం చేయాలి...

### ధర్మార్జున్‌జి



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** బిసి రిజర్వేషన్ల సాధనకు వివిధ బిసి సంఘాలతో ఏర్పడిన బిసి జెఎసి' ఈ నెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్ కు తెలంగాణ జనసమితి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని, తెలంగాణ జనసమితి సూర్యాపేట నియోజకవర్గం ఇంచార్జ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ తెలిపారు. తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు గట్ల రమా శంకర్ అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దశాబ్దాలపాటు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ .కేవలం భౌతిక సరిహద్దులకోసం మాత్రమొకాదు . ఆంధ్ర అధిపతి శక్తులను వెళ్లగొట్టి తెలంగాణ ఆధిపత్య శక్తులుకు అధికారం కట్టబెట్టడం కొరకు కాదు . సామాజిక ఆర్థిక రాజకీయ సమానత్వ సాధన కొరకు సామాజిక ప్రజాస్వామ్య తెలంగాణ నిర్మాణం కొరకు సంపద , విద్య ఉద్యోగ రాజకీయ అవకాశాలు అందరికీ చేరుటకొరకు.కానీ గత10సంవత్సరాల బి ఆర్ ఎస్ పాలకులుఆ వైపుగా అడుగులు వేయలేదు.ప్రజావుద్యమ క్రమంలో కాంగ్రెస్పార్టీ బీసీలకు శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఎన్నికల్లో మేనిఫెస్టోలో పెట్టింది. ఎట్టకేలకు అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టింది అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఈ తీర్మానాన్ని ఆమోదించాయి కానీ ఈ బిల్లుకు న్యాయపరమైన రక్షణ జరగాలంటే షెడ్యూల్ తొమ్మిదిలో చేరుస్తూ పార్లమెంట్లో కేంద్ర ప్రభుత్వం బిల్లును ప్రమోషన్ ప్రవేశపెట్టి చట్టం చేయాల్సిన ఆవశ్యకత ఉంది కానీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ముడిగా వ్యవహరిస్తూ బిల్లును ప్రవేశ పెట్టడం లేదు కానీ స్థానికంగా ఉన్న బిజెపి నాయకులు మాత్రం మేం బిల్లుని సమర్థిస్తున్నాం అని చెబుతున్నారు ఈ ద్వంద వైఖరిని ఖండిస్తూ పార్లమెంట్లో తక్షణమే బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. బిసి రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమ తరహాలోనే ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు నార బోయిన కిరణ్ కుమార్ ముదిరాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ గౌడ్ విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బొమ్మ గాని వినయ్ గౌడ్ పార్టీ జిల్లా నాయకులు జాటోత్ శ్రీను నాయక్, సుమన్ నాయక్ బీసీ సెల్ జిల్లా నాయకులు పిట్టల మురళి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

**రౌండ్ టేబుల్ సమావేశం**

బీసీలకు నలుగు రెండు శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18న బీసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఇచ్చిన తెలంగాణ బందుకు పూర్తి మద్దతుగా ఈనెల 16వ తారీకు సాయంత్రం ఐదు గంటలకు స్థానిక మహావీర్ ఫుడ్ కోర్ట్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగే రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షుడు గట్ల రమాశంకర్ తెలిపారు. వివిధ బిసి సంఘాల బాధ్యులు సామాజిక ఉద్యమ శక్తులు దళిత బహుజన శక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు

# సమాజ శ్రేయస్సుకు, అభివృద్ధికి గ్రామీణ మహిళల పాత్ర అపూర్వమైనది

### మహిళల సామర్థ్యాన్ని,కృషిని గౌరవించుకుందాం.

### బిడిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి

### బిడిబిఎఫ్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు

**అక్షర విజేత గజ్వేల్ :** సమాజ శ్రేయస్సుకు, అభివృద్ధికి గ్రామీణ మహిళల పాత్ర అపూర్వమైనది అని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామిఅన్నారు.వ్యవసాయం గ్రామీణాభివృద్ధిని పెంపొందించడంలో ఆహర భద్రతను మెరుగుపరచడంలో గ్రామీణ మహిళల పాత్ర మరువలేనుదని బుధవారం రోజు ఆర్ అండ్ ఆర్ కాలనీలో మహిళలతో కలిసి అంతర్జాతీయ గ్రామీణ మహిళ దినోత్సవాన్ని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి ఆధ్వర్యంలో డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏగొండ స్వామి బ్యాగరి వేణు మాట్లాడుతూ ఓర్పు నేర్పు సహనం సౌశీల్యం కష్టాల్లో ఉన్నవారిని ఆదుకొనే ఔదార్యం ఏదైనా సాధించే మనోధైర్యం నారీమణుల సొంతమన్నారు. మహిళ అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రణాళికలు రూపొందించి ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ముందుకు వెళ్ళాలన్నారు. మహిళలకు ఆర్థిక స్థిరత్వం కల్పించడంతోపాటు- వారి రక్షణ విషయాన్నీ ప్రభుత్వం పకడ్బందిగా తిసుకొవలన్నారు. ఏ దేశమైనా ఆర్థిక సంవృద్ధి సాధించాలంటే గ్రామాలు,మహిళల పాత్రే కీలకమన్నారు. విశ్వవ్యాప్తంగా సమగ్ర, సుస్థిర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న గ్రామీణ మహిళామణుల పాత్ర మరవలేనిదన్నారు. అంతర్జాతీయ గ్రామీణ మహిళా దినోత్సవం నాడు భారత గ్రామీణ వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న మహిళల సామర్థ్యాన్ని, కృషిని మనం గౌరవించుకుందమన్నారు. ప్రభుత్వాలు విద్య,వైద్యం,ఆర్థిక స్వేచ్ఛ మరియు సమాన అవకాశాలను అందించి,వారిని బలోపేతం చేయలన్నారు.ఈ కార్యక్రమంలో మల్లమ్మ, అనిత, లక్ష్మి, మలవ్వ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.



# అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఈక నారాయణను పరామర్శించిన మంత్రి సీతక్క



**అక్షర విజేత, ములుగు ప్రతినిధి:** హన్మకొండ హాజారా హాస్పిటల్‌లో ములుగు మండలం జగ్గన్నపేట గ్రామానికి చెందిన ఈక నారాయణ అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క బుధవారం హాస్పిటల్‌ను సందర్శించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క నారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. డాక్టర్లను కలిసి ఆయనకు అందిస్తున్న చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు.మంత్రి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అర్రెం లచ్చు పటేల్, అలాగే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ ఉచిత గాలికుంటూ టీకాల కార్యక్రమాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా పశుఘన అభివృద్ధి శాఖ అధికారి డాక్టర్ వెంకటయ్య.!!





**అక్షర విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని గుండ్లపల్లి గ్రామం లో జాతీయ ఉచిత గాలికుంటూ టీకాల కార్యక్రమంన్ని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వెంకటయ్య చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం తో పాటు గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా పశుగానభివృద్ధి అధికారి ప్రభాకర్ పాల్గొని పశు వులలో కృత్రిమ గర్భధారణ వలన జరిగే మేలును రైతులకు వివరించారు. గాలికుంటు టీకాల కార్యక్రమం ఈనెల అక్టోబర్ 15వ తేదీ నుండి నవంబర్14 వరకు జరుగుతుందని అన్నారు. కావున ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో నర్సాపుట్ ఏడి జనార్ధన్ రావు శివంపేట మండల పాశు వైద్యాధికారి సంధ్య, ఫర్హాన్, ప్రియాంక, పశువైద్య సిబ్బంది పవన్, రమాదేవి, కీర్తి,గోపాల మిత్ర గోపాల్, సూపర్వైజర్ సత్యనారాయణ, ఓ ఎస్ వెంకట్ మరియు మండలంలోని వివిధగ్రామాల పాడి రైతులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియాంబస్మెంట్ ను వెంటనే విడుదల చేయాలి

### ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేవెళ్ల ఆర్డీవో కార్యాలయం ముందు భారీ ధర్నా

### ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ సహాయ కార్యదర్శి గోటూరి చరణ్ గౌడ్

### డివిజన్ కమిటీ సభ్యుడు మాల చందు

**అక్షర విజేత, చేవెళ్ల :** బుధవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి చేవెళ్ల ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కమిటీ సభ్యుడు మాల చందు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ సహాయ కార్యదర్శి గోటూరి చరణ్ గౌడ్ మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్పులు విడుదల కాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. ప్రైవేట్ యాజమాన్యాలు బలవంతపు వసూళ్లు చేస్తున్నాయన్నారు. అయినా సర్కారు స్పందించడం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బకాయిలు విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నదన్నారు. దీంతో ప్రైవేట్ యాజమాన్యాల నుంచి సర్టిఫికెట్లు పొందలేకపై చదువులకు వెళ్లలేక పోతున్నారని తెలిపారు. బకాయిలు వెంటనే విడుదల చేయకపోతే సీఎం క్యాంపు కార్యాలయం ముట్టడిస్తాం. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఎ చేవెళ్ల డివిజన్ ఉపాధ్యక్షుడు, యశ్వంత్, ఎస్ఎఫ్ఐ డివిజన్ సహాయ కార్యదర్శి, చరణ్ గౌడ్, ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు ఇర్ఫాన్,శ్రీశైలం,మనీ,విష్ణు,రిషి గౌడ్,వేణు, శివ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# ఖమ్మం నగర ఆటో అడ్డా ముఖ్య నాయకుల సమావేశం





**అక్షర విజేత ఖమ్మం టౌన్:-** ఖమ్మం నగర ఆటో అడ్డా ప్రెసిడెంట్ మరియు ముఖ్య నాయకుల సమావేశం నగర అధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అసంఘటిత కార్మికుల ఉద్యోగుల కాంగ్రెస్ కేకేసి జిల్లా అధ్యక్షులు సిహెచ్ విప్లవ కుమార్ పటేల్ మాట్లాడుతూ.... దేశంలో అసంఘటిత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ స్వయంగా అఖిల భారత కాంగ్రెస్ కమిటీ కి అనుబంధంగా ఏర్పాటు చేసి దానికి జాతీయ స్థాయిలో చైర్మన్గా మాజీ ఎంపీ ఉదిత్ రాజ్ ని నియమించడం జరిగిందని తెలంగాణ రాష్ట్రంలో కౌశల్ సమీర్ నాయకత్వంలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కేకేసి పనిచేస్తుందని జిల్లాలోని ఆటో రంగ కార్మికులకు ఎల్లవేళలా కేకేసి అండగా ఉంటుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో కేకేసి ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు సిద్ధల నగేష్ పార్లమెంటు అధ్యక్షులు ఆటో సైదులు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి కయాజ్ పాషా నగర ప్రధాన కార్యదర్శి పగిళ్లపల్లి రవి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ మెరుగు వెంకట నాయుడు నగర ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాజు, నాగేంద్రబాబు అడ్డా ప్రెసిడెంట్లు కిషోర్ ,వెంకట్, నాని పుల్లారావు, కాలేష్ , వీరాగౌడ్ ,వేణు, శ్రీనివాస్,సాయి తదితరులు పాల్గొన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వం వర్ధిల్లాలి జై తుమ్మల జై పొంగులేటి జై బట్టి కె కె సి జిందాబాద్

# రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమంలో పాల్గొన్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి





**అక్షర విజేత పరకాల ప్రతినిధి :** బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని జిఎస్ఆర్ గార్డెన్ నిర్వహించిన పరకాల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు, గర్భిణీలు చిన్నారులు తొ ప్రతి కుటుంబం ఆరోగ్యవంతంగా ఉండేందుకు సమాజంలో పోషణపై అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని చెప్పారు.ఐసిడిఎస్ లబ్ధిదారులైన గర్భిణీ స్త్రీల పోషణ స్థితిని మెరుగుపరిచినట్లయితే మన భావితరాల పిల్లలు ఆరోగ్యంగా జన్మనివ్వడం జరుగుతుంది అన్నారు.ఒక కుటుంబం, గ్రామం ఆరోగ్యంగా ముందుకు వెళ్లాలంటే కుటుంబంలో మహిళల పాత్ర ప్రత్యేకమని అన్నారు.పోషణ మాసంలో భాగంగా ఏర్పాటుచేసిన కమ్యూనిటీ బేస్డ్ ఈవెంట్స్,గర్భిణీలకు సామూహిక సీమంతాలు, ఆరు నెలలు పూర్తయిన పిల్లలకు అన్నప్రాసనలు,అంగన్వాడి పూర్వ ప్రాథమిక విద్యకి నమోదైన పిల్లలకు అక్షరాభ్యాసంలో పాల్గొని శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జె.జయంతి,తాహసిల్దార్ జగన్ మోహన్ రావు,మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ స్పందన, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ అంగన్వాడీ టీచర్లు లబ్ధిదారులు పాల్గొన్నారు

# ఉన్నత విద్యతోనే సర్వతోముఖాభివృద్ధి

### ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు





**అక్షర విజేత ఖమ్మం:-** ఉన్నత విద్యతోనే సర్వతోముఖాభివృద్ధి సాధ్యమని, అందుకు విద్యార్థులు క్రమశిక్షణ పాటించి ఉన్నత లక్ష్యాన్ని సాధించాలని ఖమ్మం ఆర్డీఓ జి. నరసింహారావు కోరారు. కొణిజర్ల కు చెందిన నిరుపేద రజాక్, నూర్జహాన్ దంపతుల కుమారుడు షఫీ ఇంజనీరింగ్ విద్యకు చేయూత కై పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ను అభ్యర్థించారు. పరిశసీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చేయూతగా ఇస్తున్న ఇరవైవేలరూపాయల చెక్కును, జ్ఞాపికను ఖమ్మం ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ జి నరసింహారావు విద్యార్థికి అందించారు. ఈకార్యక్రమంలో పరిశసీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పరిశపుల్లయ్య, విశ్రాంత యంపిఓ జిలక్ష్మయ్య, విశ్రాంత ఉపాధ్యాయులు బి. కోట్యా, విద్యార్థి తండ్రి రజాక్ మియా పాల్గొన్నారు.

# ఇతర సామజిక వర్గాన్ని కించపరిచేలా మాట్లాడి సోషల్ మీడియా లో పోస్ట్ చేసిన యూట్యూబర్ వెంకటేష్‌కు 14 రోజుల రిమాండ్ విధించిన ఆసిఫాబాద్ కోర్టు



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమురం భీం జిల్లా తిర్యాని మండలంలోని మంగి పాతగూడకు చెందిన యూట్యూబర్ వెంకటేష్‌పై ఆసిఫాబాద్ కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది తిర్యాని ఎస్ఐ వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం ఀ మూడు రోజుల క్రితం యూట్యూబర్ వెంకటేష్ ఓ సామాజిక వర్గాన్ని అవమానించే విధంగా సోషల్ మీడియాలో పోస్టు చేయగా ఆ పోస్టు వైరల్ అయింది దీనితో ఆ సామాజిక వర్గానికి చెందిన ముఖ్య నాయకులు తిర్యాని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు ఫిర్యాదు ఆధారంగా తిర్యాని పోలీసులు యూట్యూబర్ వెంకటేష్‌ను రెబ్బెన సీఐ సంజయ్ తీర్యాని ఎస్.ఐ వెంకటేష్ అరెస్ట్ చేసి విచారణ జరిపారు అనంతరం బుధవారం రోజు ఆసిఫాబాద్ కోర్టులో హాజరుపరచగా కోర్టు అతనికి 14 రోజుల రిమాండ్ కు పంపించారు ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటేష్ మాట్లాడుతూ సోషల్ మీడియా వేదికలను సమాజానికి మేలు చేకూర్చే విధంగా వాడుకోవాలి సామాజిక విభేదాలు రేపే చట్టాన్ని ఉల్లంఘించే విధంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు యువత మంచి కార్యక్రమాలు ప్రజాసేవా కార్యక్రమాలు చేస్తే పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుందని తెలిపారు

# రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

### అత్యవసర సమయంలో రక్తదానం చేయడం అభినందనీయం

### గండూరి కృపాకర్





**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డుకు చెందిన కందగట్ల అనిల్ స్నేహితుడిచే ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రక్తదానం చేయించిన జిల్లా బిఆర్ఎస్ నాయకులు గండూరి కృపాకర్ సమాజంలో ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని జిల్లా బిఆర్ఎస్ నాయకులు గండూరి కృపాకర్ అన్నారు. మద్దిరాల గ్రామానికి చెందిన జక్కుల సైదమ్మ (50) అనారోగ్యంతో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. అత్యవసరంగా బి పాజిటివ్ రక్తం అవసరం కాగా కుటుంబ సభ్యులు జిల్లా బిఆర్ఎస్ నాయకులు గండూరి కృపాకర్ ను సంప్రదించారు. దీంతో కృపాకర్ తన స్నేహితుడైన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డుకు చెందిన కందగట్ల అనిల్ ది బి పాజిటివ్ రక్తం అని తెలుసుకొని వెంటనే ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తీసుకెళ్లి అనారోగ్యంతో బాధపడుతున్న సైదమ్మకు బీ పాజిటివ్ రక్తాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను రక్తదానం చేయాలి అని కోరగానే స్నేహితుడు అనిల్ వెంటనే ఆసుపత్రికి వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. ఆరోగ్యవంతులు నెలకు ఒకసారైనా రక్తదానం చేయవచ్చని మీరు ఇచ్చిన రక్తం ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడుతుందన్నారు. ప్రాణాపాయ సమయంలో రక్తం అందక ఎంతోమంది ప్రాణాలు వదిలేస్తున్నారని మీరు ఇచ్చిన రక్తం వారి ప్రాణాలను కాపాడుతుందన్నారు. అడిగిన వెంటనే రక్తదానం చేసిన కందగట్ల అనిల్ కి, స్పందించిన జిల్లా బిఆర్ఎస్ నాయకులు గండూరి కృపాకర్ కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదు

### వారం రోజుల్లో రైల్వే పనులకు నిధులు రాకుంటే నిరాహార దీక్ష చేస్తా

### ఎంపీ ధర్మపురి అరవింద్





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదని, ఆ పార్టీ బలహీన పడిందని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ రైల్వే పనులకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదన్నారు. పూర్తయిన పనులకు బిల్లులు ఇవ్వడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం వాటా ఇచ్చిన 72 గంటల్లోనే కేంద్రం నిధులు ఇచ్చిందని గుర్తు చేశారు. కేంద్రం ఇచ్చిన రైల్వే నిధులను రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టించిందన్నారు. అవగాహన లేకుండా నిధులు ఇవ్వడం లేదంటూ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతున్నారని విమర్శించారు. వారం రోజుల్లో రైల్వే పనులకు నిధులు రాకుంటే నిరాహార దీక్ష చేస్తానని ఎంపీ ప్రకటించారు. బీసీ రిజర్వేషన్ల హామీ ఎవరిని అడిగి హామీ ఇచారని ప్రశ్నించారు. రిజర్వేషన్లు సాధించే విధంగా సరిగా లేదన్నారు. బీజేపీపై బురద జల్లడం మానుకోవాలని సూచించారు. వరదలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో కరప్షన్ పెరిగిందని ఆరోపించారు. హైదరాబాద్ క్లబ్ లలో, పబ్ లలో విచ్చలవిడిగా డ్రగ్స్ వినియోగిస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయంలో దొంగ ఓట్లు, దొంగ పాస్ పోర్టులుజారీ చేశారని ఆరోపించారు. ఈ విలేకరుల సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ స్రవంతిరెడ్డి, నాయకులు పోతనకర్ లక్ష్మీనారాయణ తదితరులున్నారు.

# ఐకేపీ ఇందిరా క్రాంతి పథకం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన

### వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** మండలంలోని బాలెంల గ్రామంలో ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర అందించాలి, మహిళా సంఘాలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో అప్పటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వైస్సార్, ఆర్డీఆర్ ఆలోచన మేరకు ప్రతీ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహించడానికి క్వింటాకు 500 బోనస్ అందిస్తున్నట్లు గుర్తు చేశారు. రైతులకు ఉచిత కరెంట్, రుణ మాఫీ, రైతు భరోసా, 500 బోనస్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని తెలిపారు. అందుకోసమే రాష్ట్రంలో సన్నాలు పండించే రైతులను ప్రోత్సహస్తుందని అన్నారు. దీనివల్ల మన రైతుల వద్దనే సన్నాలు కొని మళ్ళీ మనకే సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అందువలన రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే పంటను అమ్మాలని సూచించారు. వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియడం లేదని కావున కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. తేమ 17 శాతం ఉండాలని, బస్తా 41 కేజీలు మాత్రమే తూకం వేయాలని ఈ విషయంలో రైతులను ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ రామసాని రమేష్, మాజీ ఎంపిపి భూక్యా కాంత, మాజీ వైస్ ఎంపిపి రామసాని శ్రీనివాస్, దండు మైసమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పందిరి మల్లేష్ గౌడ్, చందా దాసు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగాని జనార్దన్, మాజీ కో ఆప్షన్ సభ్యులు రహ్మతుల్లా, తాడూరి లింగయ్య, మాజీ సర్పంచ్ మారేపల్లి ప్రభాకర్, కంచర్ల వేణురెడ్డి, సరిపెల్లి రమణయ్య, మర్రి నారాయణ, పడిదల రమేష్, సరిపెల్లి మధు, మాజీ ప్రజా ప్రతినిధులు, డైరెక్టర్లు, అధికారులు, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణీత గడువు లోపు నిర్మాణాలను పూర్తి చేయాలి

**కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**

**ఆర్.ఓ.బి, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డులు, డబుల్ బెడ్రూం పనుల పరిశీలన**





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రజలకు మరింత మెరుగైన సదుపాయాలు అందుబాటులోకి తెచ్చేందుకు వీలుగా చేపడుతున్న అభివృద్ధి పనులను నిర్ణీత గడువు లోపు పూర్తి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. నగరంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులను కలెక్టర్ బుధవారం క్షేత్రస్థాయిలో సందర్శించారు. మాధవనగర్ వద్ద కొనసాగుతున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్.ఓ.బి) పనులతో పాటు ఖలీల్ వాడిలో నిర్మాణంలో ఉన్న వెజ్-నాన్ వెజ్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డు, అహ్మదీ బజార్ వద్ద ఖిల్లా రోడ్డును ఆనుకుని అధునాతన సదుపాయాలతో నిర్మించిన సమీకృత మార్కెట్ సముదాయ భవనాన్ని, 80 క్వార్టర్స్, కలెక్టరేట్ పక్కన నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్ళ నిర్మాణాలను పరిశీలించారు. పెండింగ్ లో ఉన్న పనుల గురించి సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పై అభివృద్ధి పనులకు సంబంధించి ఆయా శాఖల అధికారులతో కలెక్టరేట్ లో సమీక్ష జరిపారు. ఆర్.ఓ.బీ పనులు మందకొడిగా సాగుతుండడాన్ని గమనించిన కలెక్టర్, ఆర్ అండ్ బీ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తక్షణమే అప్రోచ్ రోడ్, సర్వీస్ రోడ్ల పనులు జరిపించాలని, ఈ మార్గం గుండా రాకపోకలు సాగించే వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయించాలని అన్నారు. ఈ రీతిన పనులు జరిపిస్తే ఎప్పటిలోగా పూర్తవుతాయని నిలదీశారు. ఎంతో ప్రాధాన్యతతో కూడుకుని ఉన్న ఈ ఆర్.ఓ.బీ నిర్మాణ పనులపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ వేగంగా పనులు జరిపించాలని ఆదేశించారు. నిర్దిష్ట గడువును అనుసరిస్తూ పనులు చేపట్టకపోతే, గుత్తేదారుకు నోటీసులు జారీ చేయాలని సూచించారు. కాగా, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డులు అన్ని వసతులతో అందుబాటులోకి వచ్చేలా ప్రణాళికాబద్ధంగా పనులు జరిపించాలన్నారు. ఇప్పటికే నిర్మాణం పూర్తయిన అహ్మదీబజార్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సముదాయానికి సంబంధించి న్యాయపరమైన అవాంతరాలను అధిగమిస్తూ, అర్హులైన వారికి నిబంధనలకు అనుగుణంగా దుకాణాలు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మాణం పూర్తి చేసిన, భవన సముదాయం నిరుపయోగంగా ఉండడం సమంజసం కాదన్నారు. అదేవిధంగా నాగారం 80 క్వార్టర్స్, న్యూ కలెక్టరేట్ కు ఆనుకుని నిర్మించిన రెండు పడక గదుల ఇళ్ళను లబ్దిదారులకు కేటాయించేందుకు వీలుగా అవసరమైన మరమ్మతులు, పారిశుధ్య పనులు, నెంబరింగ్ వంటి పనులను తక్షణమే జరిపించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయా విభాగాల పనులను ఏకకాలంలో కొనసాగేలా నిరంతరం పర్యవేక్షణ జరపాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. సకాలంలో పనులు పూర్తి చేసినప్పుడే జిల్లా యంత్రాంగానికి, ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, హౌసింగ్ డీ.ఈ నివర్తి, నిజామాబాద్ సౌత్ తహసిల్దార్ బాలరాజు తదితరులు ఉన్నారు.

# స్వదేశీ భావన ప్రతి వ్యక్తిలో నిర్మాణం చేయాలి

**బిబిబిమాన్యశ్రీ సతీష్ కుమార్ జీ**

**స్వదేశీ జాగరణ మంచ్ అఖిల భారతీయ సహ సంఘటన మంత్రి**




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో స్థానిక బసంత్ ఫంక్షన్ హాల్ ఆవరణలో బుధవారం స్వదేశీ జాగరణ మహోత్సవం ఘనంగా జరిగింది. వికారాబాద్ పట్టణానికి చెందిన డిగ్రీ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా అఖిల భారతీయ అధికారి మాన్యశ్రీ సతీష్ కుమార్, డాక్టర్ సత్తు లింగ మూర్తి క్షేత్ర సంయోజకులు మాట్లాడుతూ, దేశంలో స్వదేశీ జాగరణ ఉద్యమం ప్రతి వ్యక్తి కి చేరే విధంగా కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. విదేశీ వస్తువుల బహిష్కరణ స్వదేశీ వస్తువుల వినియోగంతో దేశ ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతుందని అన్నారు. యువతీ యువకులు టెక్నాలజీ ఆధారంగా అనేక ఉద్యోగాలను సృష్టించి పది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. ప్రపంచంలో అగ్రరాజ్యాలుగా విర్రవీ గు తున్న చైనా ,అమెరికా లాంటి దేశాలకు దీటుగా మన ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసుకునేందుకు స్వదేశీ ఉద్యమమే తరుణోపాయమని పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి స్వదేశీ వస్తువులను వాడడం వల్ల విదేశీ కంపెనీలు తట్టా బుట్టా సర్దుకుని పారిపోతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన శ్రీమతి జనాభాయ్, డాక్టర్ నరేందర్ రెడ్డి ,రావులపల్లి శేఖర్ రెడ్డి, జి మహేశ్వర్ , డి సుధాకర్ రెడ్డి తో పాటు స్వదేశీ జాగరణ మంచ్ ప్రాంత కన్వీనర్ ఈశ్వర్, వీభాగ్ కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి, జిల్లా కన్వీనర్ మహేందర్ రెడ్డి, మహిళా కన్వీనర్ సుజాత, జిల్లా కో కన్వీనర్ శివశంకర్, ప్రేమ్ కుమార్ జిల్లా ప్రచార ప్రముఖ్, వికారాబాద్ బాగ్ కన్వీనర్ సురేష్ గౌడ్ మరియు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానంద రెడ్డి,విజయ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్ అమలు కాకుండా బిజెపి ముఖ్య పాత్ర

**బీసీ రిజర్వేషన్లకు బిజెపి బి ఆర్ ఎస్ అడ్డు**

**సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్.**




**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** 42 శాతం బీసీ రిజర్వేషన్లకు బిజెపి బీఆర్ఎస్ మోకాలు అడ్డుపెడుతున్నాయని సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్ విమర్శించారు. రాష్ట్ర బీసీ హక్కుల సాధన సమితి, బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్త ఆందోళనకు పిలుపు ఇచ్చిన నేపథ్యంలో వనపర్తి అంబేద్కర్ చౌక్ లో మద్దతుగా సిపిఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు బిసిద్రోహులు అన్నారు. గతంలో 37% ఉన్న బీసీ రిజర్వేషన్లను టిఆర్ఎస్ ప్రభుత్వం లో 23 శాతానికి తగ్గించారన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 23% రిజర్వేషన్లు కల్పించి ఎన్నికలు జరిపారు అన్నారు.తెలంగాణ ప్రభుత్వం బీసీ జనాభా లెక్కలు తీసి దాని ప్రకారం 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తే అమలు కాకుండా అడ్డుపడటం దుర్మార్గమన్నారు. టిఆర్ఎస్ అనుచరులు కోర్టులో కేసులు వేసి రిజర్వేషన్లు అడ్డుకున్నారన్నారు. 42 శాతం రిజర్వేషన్ అమలు కాకుండా బిజెపి ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీ ఆమోదించి పంపిన బిల్లును గవర్నర్, రాష్ట్రపతి ఆమోదముద్ర వేయకుండా అడ్డుపడిందన్నారు. బిల్లును ఆమోదించి రాజ్యాంగం 9వ షెడ్యూల్లో చేర్చి ఉంటే 42 శాతం రిజర్వేషన్ కు చట్టబద్ధత లభించేది అన్నారు. తమిళనాడులో ఇదే పద్ధతిలో బీసీ రిజర్వేషన్ అమలు చేశారన్నారు. నిజంగా బీసీలపై ప్రేమ ఉంటే అసెంబ్లీ చేసిన బిల్లుకు గవర్నర్, రాష్ట్రపతి తో ఆమోదముద్ర వేయించి చిత్తశుద్ధి చాటుకోవాలని డిమాండ్ చేశారు. 56% బీసీలను పక్కనపెట్టి 10 శాతం కూడా లేని ఓసీలకు 50 శాతం సీట్లు కావాలని కొట్లాడటం దుర్మార్గమన్నారు. బీసీల నోటికాడి ముద్దను లాక్కున్న బిజెపి, టిఆర్ఎస్ పార్టీలకు బీసీలు బుద్ధి చెప్పాలన్నారు. టిఆర్ఎస్ గులాబీ జెండా బిజెపి కాషాయ జెండా మోస్తున్న ఆ పార్టీలోని బీసీలు ఆలోచించాలన్నారు. బిజెపి బీఆర్ఎస్ ఇదే పద్ధతిన అడ్డుపడితే బీసీలు అంత ఏకమై ఆ పార్టీలను బొంద పెడతారన్నారు. 42 శాతం రిజర్వేషన్ సాధన కొరకు పార్టీలకతీతంగా బీసీలు ఐక్యమై పోరాడాలన్నారు. సిపిఐ నేతలు కళావతమ్మ గోపాలకృష్ణ చిన్న కుర్మయ్య పృధ్వినాదం ఎర్రకుర్మయ్య జయమ్మ శిరీష జ్యోతి శ్రీదేవి వెంకటమ్మ రూప సుప్రియ రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**పత్తి రైతులు కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకోవాలి.**

**సిసిఐకి నేరుగా పత్తి విక్రయించడం ద్వారా మద్దతు ధర**

**వానాకాలం పంటల కనీస మద్దతు ధరపై గోడప్రతులు, కర పత్రాలను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్.**






**అక్షర విజేత ఖమ్మం :** జిల్లాలో రైతులు పండించిన చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి బుధవారం వానాకాలం పంటల కనీస మద్దతు ధరపై గోడప్రతులు, కరపత్రాలను ఆవిష్కరించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ**

2025-26 సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన పంటలకు సంబంధించిన మద్దతు ధరలను ప్రకటించిందని అన్నారు. ప్రతి క్వింటాల్ గ్రేడ్ ఏ రకం ధాన్యానికి 2389 రూపాయలతో పాటు 500 బోనస్, సాధారణ రకం ధాన్యానికి 2369, పత్తి (పొడవు గింజ) 8110, పత్తి (మధ్యస్థ గింజ) 7710 రూపాయలు, మొక్కజొన్నకు 2400 రూపాయలు, కందులకు 8 వేలు, పెసలకు 8768, వేరుశనగ కాయలకు 7263, మినుములు 7800 రూపాయలకు, పొద్దు తిరుగుడుకు 7721, సోయాబీన్ కు 5328, నువ్వులకు 9846, సజ్జలు 2775, రాగులకు 4886 రూపాయలు మద్దతు ధర నిర్ణయించారని అన్నారు. రైతులు స్థానిక మార్కెట్ యార్డులో తమ పంటను కనీస మద్దతు ధరకు విక్రయించాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్నామని, సన్న రకం ధాన్యం కు రాష్ట్ర ప్రభుత్వం 500 రూపాయల బోనస్ కూడా అందిస్తుందని అన్నారు. నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొని రావాలని కలెక్టర్ తెలిపారు. సీసీఐ కేంద్రాల ద్వారా పత్తిని విక్రయించి మద్దతు ధరను రైతులు పొందాలని అన్నారు. రైతులు కపాస్ కిసాన్ యాప్ డౌన్ లోడ్ చేసుకోని పత్తి విక్రయానికి నేరుగా స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని అన్నారు. పత్తి కొనుగోలు సంబంధిత సేవలకై 1800 599 5779 టోల్ ఫ్రీ నెంబర్ నందు సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ సన్యాసయ్య, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా రవాణా అధికారి వెంకటరమణ, జిల్లా సహకార అధికారి గంగాధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కోలాటం బృందానికి చీరల పంపిణీ..



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** గత 45 రోజులుగా దూరజ్ పల్లి కి చెందిన,ఎస్సి కాలనీ కోలాటం బృందం 40 మందికి పైగా కోలాటం ప్రదర్శనల శిక్షణ పొందిన తరువాత బృందానికి చీరలు కావాలని అడగడంతో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మధ్యబోయిన శ్రీనివాస్ శైలజ వెంటనే స్పందించి శిక్షణ పొందిన కోలాటం బృందం లోని సభ్యులందరికీ చీరలు అందజే సారు. బుధవారం కోలాటం శిక్షణ ముగింపు సందర్భంగా బృందం లోని సభ్యులు శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా మధ్యబోయిన శ్రీనివాస్ శైలజ మాట్లాడుతూ కోలాట ప్రదర్శన ఆధ్యాత్మిక చింతన, మానసిక స్థైర్యం శారీరక సౌస్టవాన్ని కలిగి స్తుందన్నారు. అనంతరం జరిగిన జడకొప్పు కోలాటం ఆద్యంతం ఆకర్షణీయంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో 5 వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పటాన్ నబీఖాన్, ఉపాధ్యక్షులు మధ్యబొయిన తిరుమలేష్,కొత్తపల్లి వెంకన్న, సయ్యద్ జావిద్,వినయ్ వర్మ, వల్లపట్ల శివకృష్ణ ,నయీం, మొండి కత్తి గోపీచంద్, నవీన్ మహిళలు తదితరులు పాల్గొన్నారు..

# సిపిఆర్ పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి






**అక్షర విజేత నిజామాబాద్ సిటీ :** సిపిఆర్ వారోత్సవాల్లో భాగంగా నిజామాబాద్ మెడికల్ హాస్పిటల్ కాలేజ్ మెడికో లు మంగళవారం సాయంత్రం నగరంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో వినూత్న రీతిలో ఫ్లాస్మబ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ కాలేజ్ విద్యార్థులు డాన్సులు చేస్తూ, పాటలు పాడుతూ సిపిఆర్ చేసే పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమాన్ని వాహనాల్లో వెళ్లే ప్రజలు ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా మెడ్కోలు మాట్లాడుతూ అత్యవసర సందర్భంలో సిపిఆర్ చేస్తే పాణాలు కాపాడుతామని అన్నారు. ప్రతి ఒక్కరూ సిపిఆర్ పై అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కృష్ణమోహన్, ప్రొఫెసర్లు డాక్టర్ జలగం తిరుపతిరావు, డాక్టర్ నాగమోహన్రావు, విజయ్ కిషోర్ విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్తి సమాచారం ఇస్తున్న బోర్డ్ అధికారులు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** కంటోన్మెంట్ బోర్డులో ఆర్టిఐ ద్వారా సమాచారం కోసం దరఖాస్తు చేయగా, అసంపూర్తిగా సమాచారం ఇచ్చినట్లు స్థానికులు వివరించారు. నియోజకవర్గానికి సంబంధించి త్రిమూర్తి వీకర్ సెక్షన్ సి హెచ్ ఎస్ ప్లాట్157 కు సంబంధించిన వివరాలు కావాలని, గత నెల 22వ తేదీన దరఖాస్తు చేయగా.. పూర్తి సమాచారం ఇవ్వకుండా అధికారులు చేతులు దులుపుకున్నారని నాయకుడు బొట్టు ప్రభాకర్ వెల్లడించారు. సమాచారం ఇవ్వకుండా మోసం చేస్తున్నారని ఆరోపించారు. చెప్పలేని పరిస్థితి అని ఆయన వెల్లడించారు. సమాచారం ఇవ్వడానికి అధికారులను స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇదే విషయం పై సదరు వ్యక్తి అధికారులను ప్రశ్నించేందుకు సిద్ధ మయ్యారు. అధికారుల నుండి ఎటువంటి సమాధానం వస్తుందో వేచి చూడాల్సి ఉంది. లేదంటే అధికారులపై కోర్టుకు వెళ్ళేందుకు వెనకాడబోమని ఆయన స్పష్టం చేశారు.

# రసూల్‌పురా నాలా రిటైనింగ్ వాల్ నిర్మించాలని బీఆర్ఎస్ నేతల విజ్ఞప్తి



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** కంటోన్మెంట్ నియోజకవర్గ రెండో వార్డ్ శ్రీలంక బస్తీ నుండి పట్నీ నాలా వరకు, రసూల్‌పురా నాలా రెండో వార్డు లో రిటైనింగ్ వాల్ ను నిర్మించాలని కోరుతూ బోర్డు సీఈవో మధుకర్ నాయక్ కి స్థానిక బీఆర్ఎస్ నేతలు విజ్ఞప్తి చేశారు. వర్షాకాలంలో ఇళ్లలోకి నీరు రావడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మేము రంగంలో పేర్కొన్నారు. వార్డు రెండులో నాలా కు రిటైనింగ్ వాల్ నిర్మించాలని ఆయన దృష్టికి తీసుకువెళ్లినట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ టీ.ఎన్ శ్రీనివాస్, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పనస సంతోష్, టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కుమార్ ముదిరాజ్, దేవెళ్లపల్లి శ్రీనివాస్, నర్సింహా, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం పని చేస్తే న్యాయం జరుగుతోంది

**బీజేపీ నాయకురాలు ప్రభ గౌడ్**



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** పార్టీ కోసం పనిచేస్తే వారికి తగిన సమయంలో గుర్తింపునిస్తుంది బిజెపి మహిళా నేత ప్రభ గౌడ్ తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల బరిలో లంకల దీపక్ రెడ్డి పేరును ఖరారు చేయడంపై ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అమీర్పేటలోని బిజెపి కార్యాలయానికి వెళ్లి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఉప ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరడం ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెందిందని మండిపడ్డారు. పేదలకు ఇండ్లు ఇస్తామన్న హామీ నెరవేరలేదని, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ రాలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రోడ్లు పాడైన పట్టించుకోని పరిస్థితులు నియోజకవర్గం లో నెలకొన్నాయని ఆమె తెరమీదకి తీసుకొచ్చారు. ఇవే అంశాలను ఎన్నికల ప్రచార హస్త్రాలుగా ప్రజల్లోకి వెళ్తామన్నారు.

# మౌంట్ ఎవరెస్ట్ ను అధిరోహిస్తాను ఆర్థిక అవరోధా లను తొలగించ శీ డి

**మౌంటెనీర్ మోతీ కుమార్ విజ్ఞప్తి**







**అక్షర విజేత ఖమ్మం:-** మౌంట్ ఎవరెస్ట్ అధిరోహణ కోసం ఆర్థిక సాయం చేయాలని దాతలకు మౌంటెనీర్ మోతీకుమార్ బుధవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం, సోమ్లా నాయక్ తండాకు చెందిన తాను ఇప్పటికి ఆఫ్రికాలోని మౌంట్ కిలిమాంజారో, రష్యాలో మౌంట్ ఎల్బ్రూస్ అధిరోహించినట్లు తెలిపారు. ప్రస్తుత తన లక్ష్యం ప్రపంచంలోని ఎత్తయిన శిఖరం మౌంట్ ఎవరెస్ట్‌ను అధిరోహించడమేనని తెలిపారు. ఎవరెస్ట్ యాత్రకు అనుమతి ఫీజులు, పరికరాలు, గైడ్స్, ట్రైనింగ్, బీమా, ప్రయాణ ఖర్చులు మొత్తం 44.40 లక్షలవుతుందని తెలిపారు. ఈ యాత్ర ద్వారా నా కలను నెరవేర్చుకోవడమే గాకుండా తెలంగాణ యువతకు ప్రేరణగా నిలవాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. నిరు పేద కుటుంబం వచ్చిన తన వద్ద అంత డబ్బు లేదని, ప్రభుత్వంతో పాటు ప్రయివేట్ సంస్థలు, దాతలు విరాళాల రూపంలో సహకరించాలని కోరారు. సహృదయులు 9346433658 నెంబర్‌కు ఫోన్ పే, గూగుల్ పే ద్వారా ఆర్థిక సాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# చేతుల శుభ్రత తోనే ఆరోగ్యం



**అక్షర విజేత, నిజామాబాద్ సిటీ :** చేతుల పరిశుభ్రత వలన వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు అనేక రోగాలకు గురికాకుండా వైరస్ బ్యాక్టీరియా ఫంగల్ ఇన్ఫెక్షన్స్ దీంతోపాటు నులిపురుగుల భారీ నుండి రక్షణ కలుగుతుందని రక్తహీనతకు గురికాకుండా ఉండవచ్చునని ఆరోగ్య విద్యా బోధకులు ఘన్పూర్ వెంకటేశ్వర్లు అన్నారు అక్టోబర్ 15 గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే అంతర్జాతీయ చేతుల పరిశుభ్రత దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం జిపిఎస్ కోట గల్లి శంకర్ భవన్ ప్రాథమిక పాఠశాలలో చేతులు శుభ్రం చేసుకునే విధానంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది భోజనానికి ముందు మలవిసర్జన తర్వాత సబ్బుతో చేతులు శుభ్రపరచు కోకపోవడం వలన ప్రపంచవ్యాప్తంగా లక్షల మంది రోగాల బారిన పడి మరణిస్తున్నారని ఆయన అన్నారు ప్రతి ఒక్కరు చేతులు శుభ్రపరచుకునే అలవాటు చేసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు విద్యార్థి దశనుండే చేతులు శుభ్రత పాటించినట్లయితే వ్యక్తిగత ఆరోగ్యం పెరుగుతుందని జీవితంలో ఉన్నత లక్ష్యాలు చేరుకుంటారని అన్నారు సమావేశంలో పాల్గొన్న జిల్లా సైన్స్ అధికారి గంగా కిషన్ మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత శుభ్రతతో పాటు పర్యావరణాన్ని కాపాడుకుంటూ మీ అమ్మ పేరు మీద ఒక మొక్కను నాటి పర్యావరణాన్ని ప్రకృతిని కాపాడాలని సూచించారు ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచందర్ గైక్వాడ్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సౌందర్య ముకుంద్ సంతోష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ఉప ఎన్నికల్లో దీపక్ రెడ్డి గెలుపు ఖాయం




**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి పేరును ఖరారు చేయడంతో ఆయన భార్య హరిత దీపక్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. పార్టీ కోసం కుటుంబాన్ని సైతం పక్కనపెట్టి పనిచేశారని ఆమె గుర్తు చేశారు. తాను పార్టీకి చేసిన సేవలను గుర్తించే కంద్రమంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్రావు దీపక్ రెడ్డికి టికెట్ ఇచ్చారని వివరించారు. ఈసారి జూబ్లీహిల్స్ లో కమలం జెండా ఎగురుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో అనేక సమస్యలు ఉన్నట్లు తెలిపిన ఆమె, బస్తీ వాసులు ఎక్కువగా ఉన్నారని వాటి అభివృద్ధికి కృషి చేస్తామని వివరించారు. గత కొద్ది రోజుల క్రితం నియోజకవర్గం లో కురిసిన వర్షాల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నా రని వారికి సహాయం చేయడంలో దీపక్ రెడ్డి క్రియాశీలక పాత్ర పోషించినట్లు వెల్లడించారు. గతంలో టిడిపి కోసం, తాజాగా బిజెపి పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్నాయన విజయం సాధిస్తారని ధీమా ఉందన్నారు. నియోజకవర్గంలోని అన్ని డివిజన్లో పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేసి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం చేయడం ఆయన సొంతం అన్నారు.

# శివలింగాన్ని దస్వామ్ చేసిన వ్యక్తులని కఠినంగా శిక్షించాలి మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్




**అక్షర విజేత తెలకపల్లి :** తెలకపల్లి మండలం ఆలేరు గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు చిన్నారెడ్డి ఆధ్వర్యంలో శివలింగాన్ని ధ్వంసం చేసిన దుండగులను శిక్షించాలని హిందూ సంఘాల .బిజెపి .%=ూా% నాయకులు ఆలేరు గ్రామానికి వెళ్ళినిరసన తెలియజేయడం జరిగింది.. ఈ కార్యక్రమానికి సంఘీభావంగా అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు హాజరై హిందువులందరూ కూడా ఏకంకండి, ఇలాంటి సంఘటనలు జరగడం చాలా బాధాకరం నిందితులు ఎంతటి వారైనా ఏ మతానికి చెందిన వారైనా కఠినంగా శిక్షించాలని చట్టపరంగా వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసు వారిని కోరడం జరిగింది.. అలాగే హిందువులు కూడా అందరూ ఒకే తాటిపై ఉంటూ మన గుడి మనమే రక్షించుకోవాలి మన దేశా%శీ%తో పాటు మన గుళ్లను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క హిందూపై ఉందని వారు అనడం జరిగింది.. గుళ్లపై దాడులు చేస్తే సహించేది లేదు దేశంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో అన్ని మతాలవారు చాలా ప్రశాంతంగా ఉన్నారు కొంతమంది కావాలనీ ఇలాంటి పనులు చేయడం వలన శాంతిభద్రతలకు వివాదం కలిగించే ఏ ఒక్కరిని కూడా వదిలిపెట్టవద్దనీ వారు ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.. హిందువులంటే కులాలు కాదు హిందువులంటే అందరిని గౌరవించి అందరిని ఆదరించే గొప్ప సంస్కృతిని కాపాడుతున్న వారు అనేది మర్చిపోవద్దని అలాగే ఈ దేశంలో ఉంటూ దేశంలో తింటూ దేశానికి వ్యతిరేకంగా పనిచేస్తున్న ఏ ఒక్క శక్తిని కూడా వదిలిపెట్టవద్దని అలాగే నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం దేశంలో ఉన్న అన్ని గుడిలో ఆధ్యాత్మిక వైపు సనాతన ధర్మం వైపు హిందువులు ఏకతాటిపై ఉండాలని వారు ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.. ఈ చర్యకు పాల్పడిన దుండగులను వెంటనే పోలీసు వారు పట్టుకొని తగిన శిక్ష విధించకుంటే హిందువులంతా ఒక్కటై వారికి శిక్ష హిందువుల విధించాల్సి వస్తుందని హెచ్చరించారు అలాగే గుడి ఆవరణలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని ఆ పరమశివుని శివలింగాన్ని ప్రతిష్ఠించాలని దాని కావాల్సిన అండదండలు అందిస్తామణి గువ్వల బాలరాజు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు వేముల నరేందర్ రావు మాట్లాడుతూ హిందువులంటే కేవలం ఓటు బ్యాంకు రాజకీయమే కాదు హిందువులంటే అన్ని పార్టీల్లో ఉన్న హిందువులు అని గుర్తు చేసుకోండి రాజకీయ నాయకులారా అని వారు అనడం జరిగింది రాజకీయాలు పక్కన పెట్టి హిందువులకు ఏ ఆపద వచ్చినా అందరూ ఒకే మాటపై ఉంటూ గుళ్లను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి హిందువునిపై ఉందని వారు ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమం లో గ్రామస్తులు ఈశ్వరయ్య. శ్రీను కృష్ణ. రవి. రవీందర్ రావు నాయకులు నాయారణరెడ్డి నాగేందర్ గౌడ్ సుధాకర్ రెడ్డి బాబు సాగర్ కృష్ణయ్య శివయ్య గౌడ్.రాజవర్ధన్ రెడ్డి.వెంకటేష్ రాజు రాముడు తదితరులు పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో మాగంటి సునీత విజయం కోసం కృషి చేయాలి

## కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ విజయం కోసం ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేయాలని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు. బుధవారం జరిగిన శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, స్వర్గీయ మాగంటి గోపీనాథ్ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పేదల పక్షాన నిలిచారు. ఆయన ప్రారంభించిన అభివృద్ధి పథకాలు కొనసాగించేందుకు మాగంటి సునీత గెలుపు అత్యంత అవసరమని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ విజయం సాధిస్తేనే రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే పరిస్థితి వస్తుంది, మోసపూరిత హామీలతో ప్రజలను మభ్యపెట్టిన కాంగ్రెస్ పార్టీకి ఉపఎన్నిక ఓటమి కనువిప్పు కలిగిస్తుందని అన్నారు. ఎన్నికల ప్రచారం మరింత ముమ్మరంగా చేయాలని, ఇంటింటికీ బీఆర్ఎస్ పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు కృష్ణారావు సూచించారు.

# త్రివేణిలో చట్టాలపై న్యాయ అవగాహన సదస్సు





**అక్షర విజేత ఖమ్మం:-** త్రివేణి స్కూల్ లో అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా నిన్న న్యాయ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా నాయా అధికార సంస్థ ఖమ్మం సెక్రెటరీ కె.వి.చంద్రశేఖర్ రావు. మాట్లాడుతూ విద్యార్థుల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఏదైనా న్యాయం సలహా నిమిత్తం టోల్ ఫ్రీ నెంబర్ 15100 కి ఫోన్ చేసి సమాచారం పొందవచ్చునని ఎవరికైనా ఆర్థిక స్తోమత లేని యెడల ఉచిత న్యాయవాదిని అందిస్తామని విద్యార్థులు ఫోన్లకు ఆకర్షితులు కావద్దని ప్రభుత్వ రంగ సంస్థలలో కానీ ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందే విధంగా మేము పనిచేస్తామని నిర్భయ చట్టం 2012 గురించి వివరించారు, విద్యార్థులు సరియైన క్రమశిక్షణలో పెరగాలని శ్రద్ధగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని మైనర్లు బైకులు నడిపి ప్రమాదాలకు గురి కావద్దని అలాగే ర్యాగింగ్ కు పాల్పడవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పి.రాజేంద్రప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ ఎండి.ముస్తాఫ, క్యాంపస్ ఇంచార్జ్ జి. వి. చార్లెస్, న్యాయవాది హరి, ఉపాధ్యాయునికి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రుణాలు చెల్లించని రైతులకు నోటీసులు

## రావలసిన బకాయిలు 25 కోట్ల రూపాయలు.

## కోటి రూపాయలు మాత్రమే వసూలు చేసిన మంచాల పి.ఎ.సి.ఎస్.




**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :** మంచాల రైతు సేవా సహకార సంఘంలో ఎల్.టీ రుణాలపై బకాయిలు చెల్లించని ఖాతాదారులకు నోటీసులు ఇచ్చారు. మార్చి వరకు 25 కోట్లు రావాల్సి ఉండగా సుమారు కోటి రూపాయల వరకే బకాయిలు వసూలు అయ్యాయని అధికారులు తెలిపారు. రుణాలు పొంది బకాయిలు చెల్లించని రైతులతో బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో దాదాపు 50 మంది రైతులు హాజరయ్యారు. గత 4 సంవత్సరాల నుండి 640 మంది బకాయి పడ్డ రైతులకు నోటీసులు ఇచ్చామని తెలిపారు. ఈనెల చివరిలోపు రుణాలు చెల్లిస్తామని సమావేశంలోని పాల్గొన్న రైతులు హామీ ఇచ్చారని జాయింట్ రిజిస్టర్ ఓ.ఎస్.డి సూర్య చంద్రరావు తెలిపారు. సకాలంలో రుణాలు చెల్లించి సొసైటీ బాగుకై సహకరించాలని వెదిరె హనుమంత్ రెడ్డి రైతులందరికీ విజ్ఞప్తి చేశారు. సకాలంలో బకాయిలు చెల్లించని రైతులపై చట్టపరమైన చర్యలు ఉంటాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ వెదిరె హనుమంత్ రెడ్డి, మేనేజర్ నవీన్ కాంత్ రెడ్డి, సూపర్వైజర్ బలవంత రెడ్డి, నాగరాజు, సీఈవో రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానికత ఆధారంగా లారీ ఓనర్ల కు ఇసుక క్వారీలలో ఇసుక నింపాలి



**అక్షర విజేత, గణపురం :** గణపురం మండలం భారతీయ జనాతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి,జిల్లా అధ్యక్షులు ఏడునుతుల నిశిదర్ రెడ్డి, ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ఊర నవీన్ రావు ఆధ్వర్యంలో జయశంకర్ జిల్లా లోని ఇసుక క్వారీ ల వద్ద ఇసుక లోడింగ్ కీ వెళ్లిన లారీలా దగ్గర అదనముగా డబ్బులు వసూలు చేస్తున్నారని టీఎస్ఎండిసి 14 టైర్ల లారీ కీ 32 టన్నులకు డబ్బులు తీసుకోని లోడింగ్ దగ్గర మాత్రం 30 టన్నులు మాత్రమే ఇసుక నింపుతున్నారని. దీని వలన నేరుగా వినియోగ దారుని మీద సుమారుగా ఒక్క లారీ కీ పది వేళ రూపాయలు అధిక భారం పడుతుందని అలాగే గత ప్రభుత్వం జయశంకర్ జిల్లా ను స్థానిక జిల్లాగా గుర్తించి మధ్యాహ్నం మూడు గంటల సమయంలో స్పెషల్ అలాట్మెంట్ చేసేది కానీ ఇప్పటి ప్రభుత్వం స్థానికతను తుంగలో తొక్కి స్థానిక వినియోగదారుల మీద స్థానిక లారీ ఓనర్ల మీద ఉక్కు పాదం మోపుతుంది.కావున పై అంశాలపై టీజీఎండిసి ఎండీ తో చర్చించి వినియోగదారులపై అధిక భారం పడకుండా చర్యలు తీసుకోవాలి అని స్థానిక జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వినతిపత్రం మీద సానుకూలంగా స్పందించిన కలెక్టర్ తక్షణమే చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ని ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమం లో జిల్లా కోశాధికారి ఎర్రబెల్లి భాస్కరరావు, జిల్లా నాయకులు చందర్, మండల ఉపాధ్యక్షులు డాకురి కృష్ణారెడ్డి, మండల కోశాధికారి వడ్డం రాజశేఖర్, రేపాక సంతోష్ పాల్గొన్నారు.

# మోటార్సైకిల్ నుండి రూ. 2.25 లక్షల నగదు అపహరణ



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమరం భీం కాగజ్ నగర్ పట్టణంలో బుధవారం తహశీల్దారు కార్యాలయం ఎదుట నిలిపి ఉంచిన మోటారైకిల్లో ఉన్న రూ. 2 లక్షల 25 వేల నగదును గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు ఈ ఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది సమాచారం అందుకున్న కాగజ్నగర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని సీసీటీవీ కెమెరా దృశ్యాలను పరిశీలిస్తూ నిందితుల కోసం గాలిస్తున్నారు ఈ చోరీతో ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి పోలీసులు త్వరలోనే నిందితులను పట్టుకుంటామని హామీ ఇచ్చారు

# మొరం టిప్పర్ పట్టివేత



**అక్షర విజేత కృష్ణ :** కృష్ణ మండలకేంద్రంలో కృష్ణ ఎస్సై నవీద్ మరియు పోలీస్ సిబ్బంది చెక్ పోస్ట్ దగ్గర వాహనాలను తనిఖీ చేస్తుండగా ఒక టిప్పర్ KA33A4124 అనుమానాస్పదంగా తిరుగుతుండగా ఆపి తనిఖీ చేయగా ఆ టిప్పర్ నిండా మొరం ఉన్నది, అనుమతులు లేకుండా నడుపుతున్నందున అట్టి టిప్పర్ ను స్టేషన్ కు తరలించి,డ్రైవర్ నాగరాజు ఓనర్ హన్మె గౌడ షాపూర్ ఇద్దరి మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు కృష్ణ ఎస్ ఐ నవీద్ తెలిపారు

# వ్యవసాయ యాంత్రికరణ దరఖాస్తులు సేకరణ.. ఏవో సాయి శివ



**అక్షర విజేత ఎర్రుపాలెం :** రైతులకు సబ్సిడీపై వ్యవసాయాంత్రికరణ పరికరాలను అందించునున్నట్లు ఎర్రుపాలెం వ్యవసాయ అధికారి బిసాయి శివ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎర్రుపాలెం మండలంలో రైతులందరికీ విన్నవించినది ఏమనగా వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను మండల వ్యవసాయదారులకు చిన్న,సన్న కారు,ఎస్సీ,ఎస్టీ మరియు మహిళా రైతులకు 50% సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని,అదేవిధంగా పెద్ద రైతులకు 40% సబ్సిడీ ఇవ్వనున్నట్టు తెలిపారు. దరఖాస్తు దారులు ఈనెల24 వరకు అప్లికేషన్లను సేకరించడం జరుగుతుందని అర్జీదారులు ఎర్రుపాలెం మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో అందజేయాలన్నారు. రైతులకు అందించే యాంత్రిక పరికరాలు మాన్యువల్ స్ప్రేయర్లు, పవర్ స్ప్రేయర్స్, పవర్ టిల్లర్, బ్రష్ కట్టర్ మరియు పవర్ విడర్ సబ్సిడీ మీద కేటాయించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని మండల రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని అందుకు కావలసిన ఆయా పత్రాలు ఆధార్ కార్డు,పట్టాదారు పాస్ బుక్కు, రైతు యొక్క రెండు ఫోటోలతో అందజేయాలని విజ్ఞప్తి చేశారు

# దండారి ఉత్సవాలకు నిధులు మంజూరు చేయాలి రాజ్ గోండ్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు పంద్రం శంకర్




**అక్షర విజేత. అదిలాబాద్ జిల్లా బ్యూరో :** ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల కేంద్రం లో రాజ్ గోండ్ సేవా సమితి గొండ్వాన రాయి సెంటర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా రాజ్ గోండ్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు పంద్రం శంకర్, మాట్లాడుతు 2025 సంవత్సరనికి దీపావళి పండుగను పురస్కరించుకొని, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లోని ప్రతి గోండ్ గుడాలలో గుస్సాడి దండారి ఉత్సవాలు వారం రోజుల పాటు నిర్వహించడం జరుగుతుంది. కావున రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడ దీపావళి పండుగకు ముందే దండారి చెక్కుల పంపిణి జరిగే విదంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, రాజ్ గోండ్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు పంద్రం శంకర్ కోరారు. ఈ కార్యక్రమం లో రాజ్ గోండ్ సేవా సమితి బోథ్ డివిజన్ అధ్యక్షులు దుర్వ విశ్వశ్వర్ రావు, మండల అధ్యక్షులు కనక అమృత్ రావు, రాయి సెంటర్ పట్నాపూర్ సర్మేడి ఆడేం భీంరావ్, బాబేర సర్మేడి మాడవి గంగారాం, తోడసాం నీలాకాంత్ పటేల్ ,తొడసం గోపాల్ ఉపాధ్యక్షుడు ,మండడి మోహన్, గోడం రమేష్ ,బంక గంగయ్య, మాడవి కృష్ణ మాజీ ఉప సర్పంచ్, ఉయిక భీంరావ్ నాయకపోడ్ సంఘం నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

# దంతాన్ పల్లి గ్రామంలో ఆర్విఎం వైద్యశాలద్వారా ఉచిత వైద్య శిబిరం !!



**అక్షర విజేత ,శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని దాంతన్ పల్లి గ్రామంలో ఆర్ వి ఎం వైద్యశాల ద్వారా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కన్నారం దుర్గేష్ ,మాజీ ఉప సర్పంచ్ ములుగు నాగేశ్వర్రావు, వైద్యులు ,శుభం, సౌమ్య, సింధు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 250 మంది పేషెంట్లను చూడడం జరిగిందని అన్నారు . బీపీ షుగర్ అలాంటి సమస్యలను కూడా పరిష్కరించామని అన్నారు . మానస్ మార్కెటింగ్ మేనేజర్ లక్ష్మణ్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ప్రకాష్ మరియు గ్రామస్థులు నర్సింలు, శివకుమార్, శ్రీనివాస్, మధు ,తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎర్రగడ్డలో ఇంటింటి ప్రచారం ముమ్మరం

## బీఆర్ఎస్ నేతలు ఉత్సాహం






**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల ప్రచార జోరును పెంచినట్లు తెలుస్తోంది. ఎర్రగడ్డ డివిజన్ ఇంచార్జ్ కూకట్పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశం మేరకు ఎర్రగడ్డ డివిజన్ బూత్ నంబర్ 401,402,403,404,405, 406,407 లో ఇన్చార్జులు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో ఎర్రగడ్డ నేతాజీ నగర్,నటరాజ్ నగర్,సుల్తాన్ నగర్, సౌత్ శంకర్ లాల్ నగర్ లో స్థానిక నాయకులు, మహిళా నాయకురాళ్లతో కలిసి ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ చేసిన మోసాలను ఓటర్లకు వివరించారు. బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రగడ్డ డివిజన్ స్థానిక సీనియర్ నాయకులు షరీఫ్ బాయ్, జావిద్ ఖాన్, అజీం భాయ్,సల్మాన్ భాయ్, 119 డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్ బాయ్, సెక్రెటరీ హరినాథ్, కర్రె జంగయ్య ,దినేష్ బాయ్, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

# గణపురం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాక్ పోలింగ్



**అక్షర విజేత,గణపురం:** గణపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన మాక్ పోలింగ్ కార్యక్రమం విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలను తెలుపుతూసాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు హేమలత, దేవేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం,నిజమైన ఎన్నికల ప్రక్రియను అనుకరిస్తూ ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల నుంచి ఐదుగురు విద్యార్థులు వివిధ పదవుల కోసం నామినేషన్లు దాఖలు చేయగా,వీరిలో ముగ్గురు అభ్యర్థులు పోటీలో నిలిచారు.ఈ ముగ్గురు విద్యార్థులకు ఎన్నికల గుర్తులు కేటాయించి,పోలింగ్ ప్రక్రియను నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులంతా ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొన్నారు.ఓటింగ్ ప్రక్రియ, బ్యాలెట్ విధానం, ఓటరు హక్కులు, గోప్యత, ఎన్నికల నీతి నియమావళి వంటి అంశాలపై విద్యార్థులకు వివరణాత్మక అవగాహన కల్పించారు. విద్యార్థులు ఓటర్లు, పోలింగ్ అధికారులు, ఎన్నికల ఏజెంట్ల పాత్రలను పోషిస్తూ, ఎన్నికల వాతావరణాన్నిఅనుభవపూర్వకంగా తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేసు సతీష్ కుమార్ మాట్లాడుతూ ఈ మాక్ పోలింగ్ ద్వారా విద్యార్థులలో రాజకీయ స్పృహను,బాధ్యతాయుత ఓటింగ్ పట్ల ఆసక్తిని పెంచుతాయని, భవిష్యత్‌లో బాధ్యతాయుత ఓటర్లుగా మారేందుకు ఈ కార్యక్రమం విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భరత్ కుమార్, కుమారస్వామి, శాకీరాబేగం, రాంబాబు, రమేష్, శ్రీనివాస్, దిల్ షాద్, పీడీ సరిత, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజల సంక్షేమమే ముఖ్యం

ఆడపిల్ల వివాహానికి 1,05,116 రూపాయలు

అబ్బాయి వివాహానికి 55,116 రూపాయలు

గ్రామ ప్రజలు జరుపుకునే ప్రతి ఫంక్షన్ కు ఫంక్షన్ హాల్ ఉచితం

గ్రామంలో ఎవరు మరణించిన దహన సంస్కారాల కోసం 11 వేల ఆర్థిక సహాయం

బిఆర్ఎస్ పార్టీ కోట్ పల్లి మండల అధ్యక్షుడు తాజా మాజీ సర్పంచ్ సుందరి అనిల్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా కోట్ పల్లి మండల పరిధిలోని కరీంపూర్ గ్రామంలో నివసిస్తున్న ప్రతి ఆడ పిల్ల వివాహానికి 105116(ఒక లక్ష ఐదు వేయుల నూట పదహారు రూపాయలు) ఇస్తామని బిఆర్ఎస్ పార్టీ కోటిపల్లి మండల అధ్యక్షుడు, కరీం పూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ సుందరి అనిల్ అన్నారు. )కరీంపూర్ గ్రామం లో నివసిస్తున్న ప్రతి అబ్బాయి వివాహానికి 55116 రూపాయలు (యాభై ఐదు వేయుల నూట పద ఆరు రూపాయలు) అందజేస్తామని పేర్కొన్నారు. కరీంపూర్ గ్రామ ప్రజలకు వివాహానికి, ఎంగేజ్మెంట్, బర్త్డేలకు అన్ని శుభ కార్యలకు ఫంక్షన్ హాల్ ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చారు.కరీంపూర్ గ్రామంలో నివసిస్తున్న అన్నిమతాల వర్గాల ప్రజలకు ఎవరు మరణించిన దహన సంస్కారాల నిమిత్తం 11000 రూపాయల సహాయం అందజేస్తామని అన్నారు. గ్రామలో నివసిస్తున్న ప్రజలకు అనారోగ్య పరంగా ఆపరేషన్ నిమిత్తమై ఖర్చులకోసం 15 వేల రూపాయలు అందజేస్తామని అన్నారు. గ్రామంలో ప్రతి సంవత్సరం రంజాన్ పండుగకి గ్రామస్తులందరికీ ఇఫ్తార్ విందు, మొహర్రం పండుగకి గ్రామస్తులందరికీ అన్నదానం ఏర్పాటు చేస్తానని అన్నారు. గ్రామంలో సొంత ఇల్లు నిర్మాణానికి స్లాబ్ సమయంలో రూ, 21వేల ఆర్థిక సహాయం అందజేస్తామని అన్నారు.ఈ పథకాలు రాజకీయాలతో సంబంధం లేకుండా కులాలకు మతాలకు అతీతంగా గ్రామంలో నివసిస్తున్న ప్రజలకు అందజేస్తామని అన్నారు.

# రాష్ట్ర బంద్‌కు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు

బీసీల న్యాయమైన పోరాటానికి తోడుగా కేటీఆర్





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** రాష్ట్ర బంద్ 'బంద్ ఫర్ జస్టిస్' కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతూ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక ప్రకటన చేశారు. ఈనెల 18న బీసీ జేఏసీ ఆధ్వర్యంలో జరగబోయే బంద్‌కు బీఆర్ఎస్ పార్టీ తన మద్దతు తెలిపిందని కేటీఆర్ వెల్లడించారు. బుధవారం బీసీ జేఏసీ నాయకులు చైర్మన్ ఆర్. కృష్ణయ్య, వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ విజిఆర్ నారగోని, కో చైర్మన్ రాజారామ్ యాదవ్ తదితరులు కేటీఆర్‌ను కలసి విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చి, ఆచరణలో మాత్రం మోసం చేసింది, బీసీలతో న్యాయం చేయాలన్న చిత్తశుద్ధి ఆ పార్టీకి లేదు, కానీ బీఆర్ఎస్ ఎప్పుడూ బీసీ సమాజంతోనే ఉందని వ్యాఖ్యానించారు. బీసీలకు తగిన రిజర్వేషన్లు కల్పించాలన్న డిమాండ్‌పై అన్ని కులాలు, సంఘాలు, పార్టీలకతీతంగా ఏకం కావాల్సిన అవసరం ఉందని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, కార్పొరేషన్ మాజీ చైర్మన్లు, బీసీ సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా భారతరత్న మాజీ రాష్ట్రపతి

ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



**అక్షర విజేత, తాండూరు :** భారతరత్న మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతి వేడుకలు తాండూరు బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా మహనీయునికి ఫోటోకు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించరు ఈ కార్యక్రమం లో బిజెపి పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం జిల్లా కార్యదర్శి బంటారం బద్రేశ్వర్ పట్టణ ఉపాధ్యక్షులు చదివి ప్రకాష్ ప్రహ్లాద్ జాదవ్ ప్రధాన కార్యదర్శి మంతటి రాజు కార్యదర్శులు రామచందర్ కృష్ణ పటేల్ కలం అభిమానులు కోడూరు సంతోష్ కుమార్ వినోద్ కుమార్ భోగేశ్వర్ తదితరులు పాల్గొని ఘన నివాళులు అర్పించడం జరిగింది

# ప్రమాదవశాత్తు మంజీరలో నీట మునిగి వ్యక్తి మృతి





**అక్షరవిజేత,పాపన్నపేట :** ప్రమాదవశత్తు మోటార్ పైపు సరిచేస్తూ మంజీర నదిలో మునిగి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కుర్తివాడలో చోటుచేసుకుంది. ఎస్సై సారా శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన పక్రమొల్ల ఆబేద్(53) గ్రామ శివారులో భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు. పంట ఎండిపోవడంతో మోటార్ సరి చేయడానికి గ్రామానికి చెందిన మరో వ్యక్తితో కలిసి మంజీర నది ఒడ్డుకు చేరుకున్నారు. అక్కడ మోటర్ పైపు సరి చేస్తూ ఆబేద్ నీట మునిగాడు. ఎంతటికి పైకి రాకపోవడంతో అక్కడే ఉన్న మరో వ్యక్తి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మంగళవారం సాయంత్రం మంజీరా నదిలో వెతికినప్పటికీ మృతదేహం ఆచూకీ దొరకలేదు. బుధవారం ఉదయం మరోసారి వెతకగా ఆబేదు మృతదేహం లభ్యమైనది. ఆబేద్ భార్య సహనాజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# భూమి రీ సర్వే పనులు పారదర్శకంగా ఉండాలి

భూమి రికార్డుల సర్వే అండ్ సెటిల్మెంట్ విభాగం

హెడ్ క్వార్టర్ డిప్యూటీ డైరెక్టర్ కే.సూర్యరావు

డిఎల్ పురంలో రీ సర్వే పనులను పరిశీలించిన

మూడు జిల్లాల రీసర్వే నోడల్ అధికారి





**అక్షర విజేత నక్కపల్లి :** రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూమి రీ సర్వే పనులు పారదర్శకంగా ఉండాలని భూమి రికార్డుల సర్వే అండ్ సెటిల్మెంట్ విభాగం హెడ్ క్వార్టర్ డిప్యూటీ డైరెక్టర్,పార్వతీపురం, అనకాపల్లి,కాకినాడ జిల్లాల రీ సర్వే నోడల్ అధికారి కే.సూర్యరావు సర్వే సిబ్బందిని ఆదేశించారు.మండలంలోని డిఎల్ పురంలో జరుగుతున్న రీ సర్వే పనులను బుధవారం ఆయన జిల్లా సర్వే అధికారులతో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన డియల్ పురం రెవెన్యూ గ్రామాలలో జరుగుతున్న రీ సర్వే పనుల తీరును పరిశీలించారు. సర్వే పనుల నాణ్యత, రీ సర్వేల తీరు తెన్నుల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. అలాగే సర్వే సిబ్బంది ద్వారా రోజువారీ సర్వే నోటీసులు గ్రామంలోని రైతులందరికీ సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు.రీ సర్వేకు సంబంధించి రైతుల వద్ద ఉన్న నోటీసులను తీసుకొని పరిశీలించారు. భూమిపై హాజరైన రైతుల నుండి డాక్యుమెంటేషన్ ప్రక్రియ ఏ విధంగా జరుగుతున్నదనే దానిమీద తీక్షణంగా పరిశీలించారు. ఇందులో భాగంగా డిప్యూటీ డైరెక్టర్ సూర్యరావు దస్తావేజులన్నింటినీ క్షుణ్ణంగా తనిఖీ చేశారు. భూమ్మీద సర్వే సమయంలో ప్రధానంగా రెండు కీలక సూచనలు ఇచ్చారు.ఇందులో ప్రధానంగా రైతులకు భూములు ఎలా దఖలు పడ్డాయనే దానిమీద భూమి మీద ఉన్న రైతు వద్ద డాక్యుమెంట్లు సహా వీఆర్వోల వద్ద ఉన్న రికార్డులను పరిశీలించాలన్నారు. భూమి సర్వే ప్రక్రియ పూర్తయిన తర్వాత డాటా ఎలా పొందుపరుస్తున్నారనే దానిమీద మండల సర్వేయర్ పొడకట్ల సత్తిబాబు సహా రి సర్వే సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.డాక్యుమెంటేషన్ కలిగి ఉన్న రైతులు భూమిపై ఉండి,దస్తావేజులు ఉన్నప్పటికీ వెబ్ ల్యాండ్ లో వివరాలు లేకపోతే,అదే రోజు మ్యుటేషన్ (మార్పు) చేసి, యాజమాన్య హక్కు (రికార్డ్ ఆఫ్ రైట్స్) నిబంధనల ప్రకారం మ్యుటేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే పిత్రార్జితం నుండి సాగు చేసుకుంటున్న రైతులు భూమి మీద ఉండి, పిత్రార్జితం నుండి సాగు చేసుకుంటున్నప్పటికీ ఆన్లైన్ లో వివరాలు నమోదు కాకపోతే నిబంధనల ప్రకారం మ్యుటేషన్ చేయాలని సంబంధిత వీఆర్వో డిప్యూటీ డైరెక్టర్ సూర్యారావు ఆదేశించారు.అలాగే రోజువారీ ప్రగతి,లక్ష్యం మేరకు ముందుగా ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం రీ సర్వే పనులను పూర్తి చేయాలని భూమి రికార్డుల సర్వే అండ్ సెటిల్మెంట్ విభాగం హెడ్ క్వార్టర్ డిప్యూటీ డైరెక్టర్,3 జిల్లాల రీ సర్వే నోడల్ అధికారి కే. సూర్యరావు సర్వే సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా సర్వేయర్ గోపాలరాజు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే కె.బంగారు దేవి, తహసిల్దార్ ఆర్.నరసింహమూర్తి, మండల సర్వేయర్ పొడకట్ల సత్తిబాబు, వీఆర్వో సహా రీ సర్వే బృందాలు పాల్గొన్నాయి.

# తెలంగాణ రాష్ట్ర బందును విజయవంతం చేయాలి

బీసీ జేఏసీ చైర్మన్ మరియు బీసీ సంక్షేమ సంఘం

మహబూబాద్ జిల్లా అధ్యక్షులు గుండగాని వేణు



**అక్షర విజేత మరిపెడ :** బీసీ రిజర్వేషన్లు పెంచాలని దశాబ్దాలుగా మనం పోరాటం చేయడం మూలంగా రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు పెంచుతూ జీవో నెంబర్ తొమ్మిదిని విడుదల చేయడం జరిగింది బీసీ రిజర్వేషన్ల పెంపును వ్యతిరేకిస్తూ రెడ్డి జాగృతికి చెందిన నేతలు మన రిజర్వేషన్లను కోర్టులో కేసులు వేసి అడ్డుకుంటున్నారు మనని అడుగడుగునా అవమానిస్తున్నారు ఐదు శాతం లేనటువంటి వాళ్ళు 60% ఉన్న బీసీలను రాజకీయంగా అణిచివేయాలని చూస్తున్నారని బీసీ జేఏసీ చైర్మన్ మరియు బీసీ సంక్షేమ సంఘం మహబూబాద్ జిల్లా అధ్యక్షులు గుండగాని వేణు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పించాల్సిన పార్టీలు బీసీల పట్ల చిన్నచూపు చూపుతూ, ఈ సమయంలో మన బీసీల భవిష్యత్తు కోసం మన జాతి ఆత్మగౌరవం కోసం హైకోర్టు తీర్పును నిరసిస్తూ అలాగే బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణలు కల్పించాలని ప్రధాన డిమాండ్లతో బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు ఈనెల అక్టోబర్ 18 తేదీన తెలంగాణ రాష్ట్ర బందును విజయవంతం చేయాలని అన్నారు. ఈ బంద్ రేపటి మన బిడ్డల భవిష్యత్తు కోసమే మన ఆత్మ గౌరవాన్ని చాటడానికి మన బీసీల ఐక్యతను మరొకసారి రుజువు చేస్తూ రేపటినుండి 18న నిర్వహించే రాష్ట్ర బంద్ వరకు జరుగు కార్యక్రమాలన్నింటినీ విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సీనియర్ నాయకులు రాంపల్లి అబ్బయ్య, బిఎస్ రాజు మరిపెడ మండలం అధ్యక్షులు ఉప్పల రమేష్, ప్రధాన కార్యదర్శి కొత్తకొండ భరత్, రామచంద్రయ్య, యూత్ అధ్యక్షులు పవన్ ,సాయి, లింగమూర్తి, అర్జున్, ప్రవీణ్ ,ఇతర బీసీ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన ఉచిత శిశు హృదయ (పెడియాట్రిక్ కార్డియాక్) స్క్రీనింగ్ శిబిరం







ఐ ఏ పి అధ్యక్షులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్



**అక్షర విజేత ఖమ్మం:-** చిన్న పిల్లల్లో గుండే సంబంధిత సమస్యలు రోజురోజుకి పెరుగుతున్నాయి . అందుకని ఏఐజి హాస్పిటల్స్ బంజారా హిల్స్ హైదరాబాద్ వారి సహకారంతో ఇండియన్ అసోసియేషన్ పెడియాట్రిక్ (ఐ ఏ పి) ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఉచిత శిశు హృదయ (పెడియాట్రిక్ కార్డియాక్) స్క్రీనింగ్ శిబిరం ఐఎంఏ హాల్లో ఏర్పాటు చేశామని నిర్వాహకులు తెలిపారు . జననానికి సంబంధిత హృదయ సమస్యలు , హృదయ స్పందనలో తేడాలు , హృదయంలో రంధ్రాలు , శ్వాస సమస్యలు , శ్వాసనాళ ఇన్ఫెక్షన్లు ఉన్న పిల్లలు ఏడుస్తున్నప్పుడు చర్మం నీలిరంగు అవడం వంటివి పై ఉచిత 2డి ఏచో కో స్క్రీనింగ్ చేయించుకోవడానికి వచ్చిన పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు . పుట్టినప్పుడు తీవ్రమైన గుండె సమస్యలు ఉన్న శిశువులకు వెంటనే శస్త్రచికిత్స చేయించుకోవడం అలాగే గతంలో శస్త్రచికిత్స జరిగిన పిల్లలకు అవసరమైన సలహా సూచనలు అందించారు . ప్రతి బిడ్డకీ ఆరోగ్యకరమైన హృదయ స్పందన అవసరం ఎంతైనా ఉందన్నారు . ఈ కార్యక్రమంలో హెచ్ ఓ డి %ఢ% సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రిక్ కార్డియాక్ సర్జన్ డాక్టర్ చిన్నస్వామి రెడ్డి , కన్సల్టెంట్ పీడియాట్రిక్ కార్డియాక్ డాక్టర్ దసన్న లింగ స్వామి , ఇండియన్ అసోసియేషన్ పెడియాట్రిక్ అధ్యక్షులు డాక్టర్ కె. ప్రదీప్ కుమార్ , సెక్రెటరీ డాక్టర్ ఎ. భారత కుమార్ , ట్రెజరర్ డాక్టర్ సాయి భార్గవ లు పాల్గొన్నారు .

# శుక్రవారం తెరుచుకోనున్న ఏడుపాయల అమ్మవారి ప్రధాన ఆలయం






ఆలయాన్ని శుద్ధిచేస్తున్న సిబ్బంది

సంప్రోక్షణ-ప్రత్యేక పూజల మధ్య అమ్మవారికి పంచామృతంతో అభిషేకాలు

వరదల వల్ల ఏడుపాయల ఆలయానికి రూ.1.50 కోట్ల నష్టం

మంజీర ఉధృతితో 62 రోజులుగా గర్భాలయంలో పూజలందుకోని దుర్గాదేవి అమ్మవారు



**అక్షరవిజేత,పాపన్నపేట :** సింగూరు ప్రాజెక్టు నుండి భారీగా మంజీర నీటి ప్రవాహం ఉండటంతో 62 రోజులపాటు జలదిగ్బంధంలో ఉన్న వనదుర్గా మాత ఆలయం ప్రస్తుతం నీటి ఉధృతి తగ్గడంతో శుక్రవారం ఉదయం దుర్గాదేవి అమ్మవారి ప్రధాన ఆలయాన్ని తెరవబోతున్నారు.ఆలయాన్ని పూర్తిగా శుద్ధి చేసి శుక్రవారం ఉదయం ప్రధాన ఆలయం గర్భాలయంలో వనదుర్గాభవానీ మాత అమ్మవారికి సంప్రోక్షణ-ప్రత్యేక పూజల మధ్య పంచామృతంతో ఈఓ చంద్రశేఖర్, ఆలయ ప్రధాన పూజారి శంకర్ శర్మ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ప్రత్యేక విశేష పూజలు నిర్వహించనున్నారు. అనంతరం భక్తుల దర్శనానికి ఆలయ అధికారులు అనుమతించనున్నారు. మంజీర భారీ వరదల వల్ల ఏడుపాయల ఆలయానికి రూ.1.50 కోట్ల నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేశారు. ఆలయంలో విపరీతమైన చెత్తాచెదారం,చెట్ల పొదలు,భారీగా ఇసుక మేటలు వేయగా, ఆలయంతో పాటు బురద గర్భగుడి, క్యూలైన్, ధ్వజస్తంభం తదితర ప్రాంతాల్లో మొత్తం బురద పేరుకుపోయింది. ప్రసాదం కౌంటర్ షెడ్డు, రేకులతోపాటు, క్యూ లైన్లు, ఆలయం చుట్టూ ఉన్న ఐరన్ జాలీలు పూర్తిగా కొట్టుకుపోయాయి. కింద ఉన్న మార్బుల్స్ సైతం వరద ఉధృతికి కొట్టుకుపోయాయి, దీంతో ఆలయ సిబ్బంది ఆలయాన్ని పూర్తిగా శుభ్రం చేశారు. ఇక రాజ గోపురం నుండి ఆలయం వరకు వెళ్లే దారిలో కొంతమేర నీరు ప్రవహిస్తుండడంతో పెద్ద ఎత్తున రహదారి పొడుగునా పాకురు పట్టి ఉంది దాన్ని శుభ్రం చేయాలసిఉంది. ఎన్నడూ లేని విధంగా ఆగస్టు 14 వ తేదీ నుండి నేటి వరకు 62 రోజుల పాటు మంజీర ఆలయం ముందు నుండి ఉధృతంగా ప్రవహించిన విషయం విధితమే. ఆగస్టు 14 నుండి నేటి వరకు ఇంకా రాజగోపురం లోనే అమ్మవారికి పూజలు కొనసాగుతున్నాయి భక్తులు దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఘనపురం వనదుర్గా ప్రాజెక్టును, ఏడుపాయల ఆలయాన్ని చెక్ డ్యాంలను పెద్దఎత్తున పర్యాటకులు సందర్శిస్తున్నారు.

# మొదటి విడత మెగా డ్రైవింగ్ లైసెన్స్ మేళ కు యువతకు ఆహ్వానం

5 మండలాల యువత, ప్రజలు ఈ నెల 18 వరకు వివరాలను పోలీస్ స్టేషన్ నందు నమోదు చేసుకోవాలి.

వాహన నియమ నిబంధనలు పాటించేలా చర్యలు.

నార్నూర్, గాదిగూడ, బజార్ హత్నూర్, సిరికొండ, బీంపూర్ మండలాల యువతకు మొదటి విడతలో సదవకాశం.

ఆధార్ కార్డు, టెన్త్ క్లాస్ మెమో లేదా అడ్రస్ ప్రూఫ్ జిరాక్స్‌ను పోలీస్ స్టేషన్ నందు అందజేయాలి.

ఆన్లైన్ నందు, లేదా మీసేవ సెంటర్లలో రుసుములు చెల్లించాలి.

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.



అక్షర విజేత: అదిలాబాద్ జిల్లా బ్యూరో : ఆదిలాబాద్ జిల్లాలో నిరుపేద యువతీ, యువకులు, ప్రజలు రోడ్డుపై ప్రయాణించేటప్పుడు వాహన నియమ నిబంధనలు పాటించడానికి ప్రత్యేకంగా జిల్లా పోలీసు యంత్రాంగం తరఫున మొదటి విడత 5 మండలాలలో మెగా డ్రైవింగ్ లైసెన్స్ మేళా కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారు, ఈ సందర్భంగా 5 మండలాలు నార్నూర్, గాదిగూడ, బజార్ హత్నూర్, సిరికొండ, బీంపూర్ లలో యువత, ప్రజలు తమ యొక్క ఆధార్ కార్డు మరియు అడ్రస్ ప్రూఫ్, లేదా టెన్త్ క్లాస్ మెమో జిరాక్సులను సంబంధిత పోలీసు స్టేషన్ల నందు అందించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. వీరూ మొదటగా ఆన్లైన్ నందు లేదా. మీసేవ కేంద్రాల్లో లర్నింగ్ లైసెన్స్ కై 600 రూపాయల రుసుము చెల్లించవలసిందిగా ఉంటుందని, తదుపరి లర్నింగ్ డ్రైవింగ్ లైసెన్స్ వచ్చిన తర్వాత నెల రోజుల నుండి ఆరు నెలల లోపు పర్మినెంట్ లైసెన్స్ కొరకు 1200 రూపాయల రుసుమును ప్రభుత్వానికి చెల్లించవలసింది ఉంటుందని తెలియజేశారు. ఈ మెగా డ్రైవింగ్ లైసెన్స్ మేళా ను ప్రజలు, యువత పెద్ద ఎత్తున సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలిపారు. ఈనెల 18వ తారీకు వరకు రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. యువత ప్రజలు వాహన నియమనిబంధనలు పాటించాలని, ప్రమాదాలకు గురి కాకుండా లైసెన్సులు నియమాలు ఉపయోగపడతాయని సూచించారు.

# బొలిబొత్తుల దేవదాసు ప్యానెల్ ఇంటింటి ప్రచారం



అక్షర విజేత గజ్వేల్ : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పద్మశాలి సహకార సంఘం ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతుంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం రెండుసార్లు సంఘానికి అధ్యక్ష పదవికి నామినేషన్ వేసిన బొల్లిబత్తుల దేవదాసు ప్యానల్ ఆధ్వర్యంలో ప్రజ్ఞాపూర్ లోని బీడీ కాలనీలో పద్మశాలి కులస్తుల ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించడం జరిగింది.ప్రచారంలో ముఖ్యంగా మచ్చలేని వ్యక్తి ఉపాధ్యాయ పదవి విరమణ పొందిన దేవదాసుని గెలిపించాలని కుర్చీ గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించి పద్మశాలి కులస్తులకు సంబంధించిన సమస్యలు పరిష్కరించేందుకు ముందుండే వ్యక్తి అని ఆదివారం 19వ తారీకు జరిగే పద్మశాలి సంఘం ఎన్నికల్లో అధిక ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్ష పదవిని ఆశిస్తున్న దేవదాసు మరియు వారి యొక్క ప్యానెల్ కోట కిషోర్ గడిపల్లి ఎల్లంరాజు మరియు దేవసాని హనుమందాస్ సబ్బని నరేష్ లు వారితోపాటు యువజన సంఘం నాయకులు కార్యకర్తలు కలిసి ప్రచారం చేస్తున్నారు. ప్రచారంలో సిద్దిపేట జిల్లా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు గాడి పల్లి అనూప్ తో పాటు పద్మశాలి సంఘం ప్రతినిధులు ఇంటింటి వెళ్లి ప్రచారం చేస్తున్నారు. గెలుపు దిశగా దేవదాస్ ప్యానెల్ కుర్చీ గుర్తు ప్రజల్లోకి దూసుకుపోతుందని ప్రతి ఒక్కరూ ఆదరిస్తున్నారని పద్మశాలలకు సంబంధించిన ఫంక్షన్ హాల్ అలాగే అభివృద్ధి కార్యక్రమాల్లో ముందుండి త్వరితీ గతినపూర్తి చేస్తానని తెలిపిన అధ్యక్ష అభ్యర్థి దేవదాస్ అలాగే వారి కార్యవర్గం సభ్యులు కూడా పద్మశాలి కులస్తులందరి సమస్యలు తీర్చడానికి ముందు ఉంటామని ఒక్క అవకాశం తమ అమూల్యమైన ఓటును కుర్చీ గుర్తుకు వేసి అత్యధిక మెజార్టీతో ఆదివారం జరిగే పోలింగ్లో వేసి గెలిపించాలని వారు కోరారు.ఇంకా నాలుగు రోజుల పాటు ప్రచారం కొనసాగుతుందని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ లో ఉన్న పద్మశాలి కుల బాంధవుల ఇండ్లలోకి వెళ్లి తమ ప్యానల్ అయిన కుర్చీ గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నట్లు ముందుగా పద్మశాలి ఫంక్షన్ హాల్ను ఆరు నెలల్లో అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తానని ఇప్పటివరకు గత పది సంవత్సరాల్లో ఫంక్షన్ హాల్ పనులు ప్రారంభమయ్యాయి కానీ ఇంకా పూర్తి చేయలేదని గతంలో పద్మశాలి అధ్యక్షులుగా చేసిన వారు ఎవరు కూడా దాన్ని పూర్తి చేయలేదని రిటైర్డ్ హెడ్మాస్టర్ గా సంఘానికి సేవలు అందిస్తున్న దేవదాసు ని ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపించాలని వారు కోరుతున్నారు. ప్రచార కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు యువజన సంఘం నాయకులు పద్మశాలి కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వేడెక్కుతున్న రాజకీయం మొదలైన కుల చిచ్చు

రెడ్డి జేఏసీ నాయకుడు మాధవరెడ్డి ప్రెస్ మీట్ లో మాట్లాడిన మాటలు మీడియా ముఖంగా వాక్యాలు ఉపసంహరించుకోవాలి..

డిమాండ్ చేస్తున్న గోగికార్ శివకుమార్, బీసీ నాయకుడు, కాప్రా డివిజన్..



అక్షర విజేత, కాప్రా : మేడ్చల్ జిల్లా కాప్రా మండలం మండలం బీసీ నాయకుడు గోగికార్ శివకుమార్ మాట్లాడుతూ మొన్న ఒక రెడ్డి జేఏసీ నాయకులు మాధవ రెడ్డి ఒక ప్రెస్ మీడియాతో మాట్లాడుతూ రెడ్డిల స్థాయి సాకారులతో బీసీలు బతుకుతున్నారన్న వాగు వ్యాఖ్యలను వెంటనే మీడియా ముఖంగా వాక్యాలను ఉపసంహరించుకోవాలి క్షమాపణ చెప్పాలి ఈ వ్యాఖ్యల పైన బీసీ వర్గం మండిపడుతుంది తీవ్రంగా ఖండిస్తుందిమేము బీసీలు ఎవరి పైన ఆధారపడి బతకరు బీసీలు అంటే ఉత్పత్తి కులాలు , మా శ్రమతో, మా సామర్థ్యంతో ఎదిగిన వర్గం.'రెడ్డిల అండలేకుండా బతకగలరా? అన్న వ్యాఖ్య బీసీ ఆత్మగౌరవానికి సంబంధించిన విషయం .ఇది సామాజికంగా విభజన కలిగించే, ప్రజాస్వామ్యానికి విరుద్ధమైన మాట.తెలంగాణలో ప్రతి వర్గం ఈ రాష్ట్ర నిర్మాణంలో చెమటోడ్చింది.బీసీలు కేవలం ఓటర్లుగా కాదు, రైతులుగా, వ్యాపారులుగా, కార్మికులుగా, ఉద్యోగులుగా ు ప్రతి రంగంలో నిలబడ్డారు.మా శ్రమపై ఇతర వర్గాలు ఆధారపడతాయి కానీ మేము ఎవరిపైనా ఆధారపడం.ఇలాంటి వ్యాఖ్యలు చేసిన వారు వెంటనే ప్రజలముందు క్షమాపణ చెప్పాలి.తెలంగాణ బీసీ సమాజం ఆత్మగౌరవం మీద ఎవరైనా దాడి చేస్తే మేము మౌనంగా ఉండం.మేము సవాలు విసురుతున్నాం బీసీ వర్గం లేకుండా ఏ రాజకీయ పార్టీ, ఏ ఆర్థిక వ్యవస్థ, ఏ సమాజం ముందుకు వెళ్లగలదో చూపించండి! మేము తెలంగాణ ఉద్యమంలో మెజార్టీ పాత్రలో ఉన్న బీసీలుమేమే తెలంగాణ వెన్నెముక, మేమే రాష్ట్రాభివృద్ధికి మూలస్థంభం. ప్రజాస్వామ్యంలో ఎవరూ ఎవరికీ పెద్దలు, చిన్నవారు కాదు మా గౌరవం మా చేతిలోనే ఉంటుంది. గోగి కార్ శివకుమార్ బీసీ నాయకుడు, కాప్రా డివిజన్, ఉప్పల్ నియోజకవర్గం

# ఆర్.టి.ఐ జిల్లా మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలి





జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే కు వినతి

సమాచార హక్కు రక్షణ చట్టం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కొండగుర్ల కమలాకర్

అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:- కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ని సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆర్టిఐ వారోత్సవాలను పునస్కరించుకొని మర్యాద పూర్వకంగా కలిసి సమాచార హక్కు చట్ట బలోపేతం కొరకు వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కొండగుర్ల కమలాకర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం జిల్లా మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో (గ్రామపంచాయతీ స్థాయి వరకు) సమాచార బోర్డులు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని సమాచార హక్కు చట్టం సెక్షన్ 4(1) (బి) ప్రకారం స్వచ్ఛందంగా వెల్లడించాల్సినా సమాచారం ప్రజలకు అందుబాటులో ఉంచాలని సమాచార హక్కు చట్టం సెక్షన్ 26 ప్రకారం ప్రజలకు శాఖ పరమైన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని మరియు ముఖ్యంగా సమాచార హక్కు చట్టం దరఖాస్తుదారులకు కార్యకర్తల రక్షణకు సంబంధించిన మెమో నెంబర్ 33086 సమర్థవంతంగా అమలు చేయాలని విన్నవించారు దరఖాస్తు దారుల వివరాలు బహిర్గతం కాకుండా చూడాలని దరఖాస్తుదారులకు చట్ట ప్రకారం గడువులోపు సమాచారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు ప్రభుత్వ శాఖల పరంగా సహ చట్టంపై జిల్లా డివిజన్ మండల స్థాయిల్లో నిర్వహించే ఆర్టిఐ కార్యక్రమాలకు సొసైటీ సభ్యులను భాగస్వామ్యం చేయాలని కోరారు సమాచార హక్కు రక్షణ చట్టం సొసైటీ ప్రభుత్వ అధికారులతో కలిసి సమన్వయంతో నిరంతరం సహ చట్టం అమలుకు కృషి చేస్తుందనీ అన్నారు సహ చట్టం అమలు బలోపేతంపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్టు సమాచార బోర్డుల ఏర్పాటులో గ్రామస్థాయి వరకు ఉత్తర్వులు జారీ చేస్తామని తెలిపినట్లు జిల్లా కమిటీ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం జిల్లా అధ్యక్షులు కబీర్ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగారి ప్రవీణ్ జిల్లా సలహాదారులు రామ్టెంకి కృష్ణ జిల్లా ఉపాధ్యక్షులు జాడి ప్రవీణ్ జిల్లా ప్రచార కార్యదర్శి శ్రీనివాస్ డివిజన్ అధ్యక్షులు జాడి రవిదాస్ జిల్లా కమిటీ సభ్యులు ఐటమ్ కిరణ్ డివిజన్ కమిటీ సభ్యులు సురేష్, ఆసిఫాబాద్ మండల అధ్యక్షులు సుధాకర్ అజిత్ వాంకిడి మండల సభ్యులు శ్రీనివాస్ తిరుపతి కాగజ్ నగర్ మండల కమిటీ సభ్యులు మద్దెల సురేష్ సిర్పూర్ మండల కమిటీ సభ్యులు ఫయాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

# ఆధ్యాత్మిక సేవల గుర్తింపులో తెలంగాణకు ప్రాధాన్యత

షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు



అక్షర విజేత షాద్నగర్ : ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు శ్రీశైలం అభివృద్ధి బోర్డు సభ్యులు చిలివేరి కాశీనాథ్ కు సన్మానం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్యాత్మిక అభివృద్ధి పరంగా తెలంగాణ ప్రాంత నాయకులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో చేయూతను అందిస్తున్నారని ఆయా దేవాలయాల అభివృద్ధి సంక్షేమ బోర్డులకు సంబంధించి తెలంగాణ నాయకుల భాగస్వామ్యాన్ని కోరుతున్నారని ఇది ఎంతో శుభ పరిణామం అని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు బక్కని నర్సింలు అన్నారు. శ్రీశైలం పవిత్ర పుణ్యక్షేత్రం జ్యోతిర్లింగం బోర్డు సభ్యులుగా నూతనంగా తెలంగాణ ప్రాంతం నుండి ఎంపికైన చిలివేరి కాశీనాథ్ కు ఆయన సన్మానించారు. శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి జానంపేట దేవాలయంలో ఆయనకు స్వాగతం పలికి వేద ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు మీడియాతో మాట్లాడుతూ.. గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో సదుద్దేశంతో తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యుడుగా తనకు మొట్టమొదట అవకాశం కల్పించారని ఆ తర్వాత తెలంగాణ ప్రాంతానికి చెందిన నర్సిరెడ్డిని కూడా టీటీడీ బోర్డు సభ్యుడుగా అవకాశం కల్పించినట్లు గుర్తు చేశారు. అలాగే సనత్ నగర్ టిడిపి మాజీ ఎమ్మెల్యే శ్రీపతి రాజేశ్వరరావు కుమారుడు బీసీ సెల్ నాయకులు శ్రీపతి సతీష్ కు కాణిపాకం దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులుగా అవకాశం కల్పించారని పేర్కొన్నారు. అలాగే తెలంగాణ ప్రాంతానికి చెందిన ప్రెస్ కోఆర్డినేటర్ ప్రకాష్ రెడ్డికి శ్రీకాళహస్తీశ్వర బోర్డు సభ్యులుగా అవకాశం కల్పించాలని గుర్తు చేశారు. తెలంగాణకు ఆధ్యాత్మికపరంగా సముచిత స్థానం లభించేలా ఇక్కడి నాయకులకు అవకాశాలు కల్పిస్తున్న నారా చంద్రబాబు నాయుడు అదే విధంగా యువ నాయకులు మంత్రి లోకేష్ బాబు లకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రాంతాలు వేరైనా మన అంతరంగం ఒకటేనని రెండు ప్రాంతాలను సమదృష్టితో చూస్తూ నాయకులకు ఆధ్యాత్మికపరంగా కూడా ఆయా దేవాలయాల్లో సేవ చేసుకునే భాగ్యాన్ని కల్పిస్తున్నందుకు ఆయన తెలుగుదేశం ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు..

# 18న బందును విజయవంతం చేయాలి

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ గుడిసె లక్ష్మణ్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి : ఈ నెల 18న జరుప తలపెట్టిన బీసీ బందును జయప్రదం చేయాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జి లక్ష్మణ్ అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని క్లబ్ ఫంక్షన్ హాల్ లో బీసీ నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్ని కుల సంఘాలకు బందు చేయాలని బందును దిగ్విజయం చేయాలని వేడుకున్నారు ఈ సందర్భంగా బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు యాదగిరి యాదవ్ మాట్లాడుతూ, అన్ని రాజకీయ పార్టీల బీసీ నాయకులు పార్టీలకతీతంగా బందులో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు లక్ష్మణ్ ముదిరాజ్, డిఆర్ శేఖర్ ముదిరాజ్, వడ్డెర సంఘం అధ్యక్షులు అంజయ్య, యాదవ సంఘం అధ్యక్షులు శంకర యాదవ్, వెంకట దాస్, మాజీ సర్పంచ్ ఎక్స్ జడ్పిటిసి సభ్యులు శివరాజు, అడ్వకేట్ రాజశేఖర్ గౌడ్, సంఘం నుంచి సత్యనారాయణ గౌడ్, రాములు గౌడ్, కుమ్మర సంఘం అధ్యక్షుడు మారుతి, కోడి లక్ష్మణ్ ఎల్లయ్య, జి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి జోలికి వెళ్తే కఠిన చర్యలు తప్పవు...




అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి : గంజాయి సాగుచేసిన వినియోగించిన రవాణా చేసిన కఠిన చర్యలు తప్పవని ఎస్సై వెంకటకృష్ణ అన్నారు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గంజాయి నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు దానిలో భాగంగా గ్రామాల్లో గంజాయిని సమూలంగా రూపుమాపేందుకు పోలీస్ శాఖ గట్టి నిఘా పెట్టిందన్నారు గుట్టుగా పంట చేలలో గంజాయి మొక్కలు సాగు చేస్తే చూస్తూ ఊరుకోబోమని సాగు చేసే వారిపై కేసులు నమోదు చేస్తున్నామన్నారు గంజాయి ని సేవించిన రవాణా చేసిన శిక్షార్హులని అన్నారు మండలంలో గంజాయి నిర్మూలన కోసం ప్రత్యేక సిబ్బంది ద్వారా నిఘా పెట్టమన్నారు ప్రధానంగా గ్రామాల్లో యువత గంజాయి బారినపడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు ప్రత్యేక కిట్ల ను ఉపయోగించి గంజాయి సేవించే వారిని గుర్తిస్తామన్నారు అందుకోసం ప్రత్యేక కిట్లను అందుబాటులో ఉంచమన్నార మండలంలోని ప్రజలందరూ గంజాయిని సమూలంగా రూపుమాపేందుకు పోలీసులకు సహకారం అందించాలన్నారు గ్రామాల్లో ఎవరైనా గంజాయి సాగు చేస్తున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు

# ఫోటో గ్రాఫర్ (రిపోర్టర్) పల్లెపొంగు ఉపేందర్ కి ఆర్థిక సహాయం చెసిన మండల అధ్యక్షులు సామల కోటెశ్వరావు



అక్షర విజేత ముదిగొండ:- ముదిగొండ మండల ఫోటోలు %డ% వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ముదిగొండ మండలానికి చెందిన ఫోటో %డ% వీడియో గ్రాఫర్ అసోసియేషన్ సభ్యుడు న్యూ లక్ష్మీపురం నివాసి పల్లెపొంగు ఉపేందర్ ఆరోగ్య సమస్యల కారణంగా (షుగర్ సమస్య) తన వృత్తినికొనసాగించలేకపోతున్నారు ఈ సందర్భంలో, ఉపేందర్ కి ఆర్థిక సాయం రూపంలో ?16,000/- ముదిగొండ మండల ఫోటోలు %డ% వీడియో గ్రాఫర్ అసోసియేషన్ తరఫున అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నాయకులు, ఖమ్మం టౌన్ సీనియర్ ఫోటోగ్రాఫర్స్, అలాగే ముదిగొండ మండల ఫోటో %డ% వీడియో గ్రాఫర్ మిత్రులు సహాయం చేశారు. సహకరించిన అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు: మండల అధ్యక్షులు సామల కోటేశ్వరరావు కోశాధికారి: మేకపోతుల చందు ఉపాధ్యక్షులు తలారి కాంతారావు, తలారి ప్రకాష్ గౌరవ సలహాదారుడు: షేక్ సైదులు.తోటి ఫోటోగ్రాఫర్: అశోక్ పొడుగు.మరియు అనేక మంది ఫోటో వీడియో గ్రాఫర్ మిత్రులు ముదిగొండ మండల అధ్యక్షులు సామల కోటేశ్వరరావు ఈ కార్యక్రమానికి హాజరైన, సహకరించిన అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# సివిఆర్ కళాశాల సందర్శించిన మహేశ్వరం డిసిపి



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :- ఇబ్రహీంపట్నంలోని సివిఆర్ ఇంజనీరింగ్ కళాశాలను మహేశ్వరం డిసిపి డి.సునీత రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతోని పరిచయం చేసుకొని సంభాషిస్తూ సైబర్ నేరం, మాదకద్రవ్య దుర్వినియోగం, రోడ్డు భద్రత వంటి క్లిష్టమైన అంశాలపై అవగాహన కల్పించడంపై దృష్టి సారించారు. ఈ కార్యక్రమంలో ఎసిపి ఇబ్రహీంపట్నం రాజు, ఎసిపి మహేశ్వరం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి





అక్షర విజేత, ఉప్పల్ : మేడ్చల్ జిల్లా ఉప్పల్ మండలం ఉప్పల్ డివిజన్ లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి. కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. అందులో భాగంగానే బుధవారం పరమేశ్వర్ రెడ్డి ,రజితపరమేశ్వర్ రెడ్డి రామంతాపూర్ శ్రీరామణపురం లో విస్తృతంగా పర్యటించారు. ఈ కాలనీలో 98 లక్షలతో జరుగుతున్న స్టామ్ వాటర్ డ్రైన్ అభివృద్ధి పనులను డిఈ వెన్నెల గౌడ్ ,ఏఈ రాజ్ కుమార్ , హెచ్ఎండబ్ల్యూఎస్ డీజీఏమ్ రజినీకాంత్ రెడ్డి ,మేనేజర్ శ్రీవాణి ,డిఈ చందన తో కలిసి పరిశీలించారు.రామంతాపూర్ శ్రీరమణ పురం,చర్చి కాలనీ లో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా కొత్త స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణం పనులు జరుగుతున్నాయి తొందరలోనే స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ పనులు సీసీ రోడ్లు పూర్తి చేస్తామని కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమం లో శ్రీరామణపురం కాలనీ అధ్యక్షులు రాములు ,పి రాఘవేందర్,లుకాన్,సుధాకర్,జానీ,బాల ,బాబురావు ,సల్లా ప్రభాకర్ రెడ్డి,రత్నారెడ్డి ,పూస శ్రీనివాస్ ,లుధు రెడ్డిభాస్కర్ ,సంతోష్ ,పాండు ,సురేష్ ,ఆనంద్ ,కృష్ణ ,రాజు సాయిబాబా,టీ నవీన్ కుమార్ ,బాలస్వామి జార్జ్ యాదయ్య కృష్ణ స్వామి వెంకటరెడ్డి లింగస్వామి హరిప్రసాద్ రామకృష్ణ జయపాల్ రెడ్డి వినోద్ ఆరోగ్యమ్మ ఇన్నాశమ్మ మేరీ రోజు మేరీ లక్ష్మి మల్లమ్మ అంజనాదేవి తదితరులు పాల్గొన్నారు.

# దృష్టి మరల్చి...

# ఐదున్నర తులాల బంగారం నగల చోరీ

**అక్షరవిజేత,పాపన్నపేట :** బంగారం ఇంత మొత్తం మెడలో వేసుకు తిరుగుతే దొంగలు ఎత్తుకెళ్తారు జాగ్రత్త... అంటూ భార్యాభర్తల దృష్టి మరల్చి దుండగులు చోరీకి పాల్పడిన సంఘటన మెదక్ జిల్లా పాపన్నపేట మండల పరిధిలోని కొత్తపల్లి బ్రిడ్జి సమీపంలో బుధవారం చోటుచేసుకుంది. పాపన్నపేట ఎస్సై సారా శ్రీనివాస్ గౌడ్ సమాచారం మేరకు మండల పరిధిలోని నాగసానిపల్లి గ్రామానికి చెందిన భూసనేల్లి కిషన్ అతడి భార్య మణెమ్మ ఇరువురు కలిసి తమ బంధువుల వద్దకు ఒక విందుకోసం టేక్మాల్ మండల పరిధిలోని ఎల్లుపేట గ్రామానికి స్కూటీపై బయలుదేరారు. కొత్తపల్లి బ్రిడ్జి వద్దకు రాగానే ఎదురుగా బైక్ పై వచ్చిన ఇరువురు వారిని ఆపి మేము ఆఫీసర్లమని, ఇంత నగలు వేసుకొని తిరగడం భావ్యం కాదని వారికి నచ్చ చెప్పారు. వాటిని తీసి ముల్లె కట్టి డిక్కీలో వేసుకోమని చెప్పడంతో, మానెమ్మ తమ మెడలో ఉన్న నాలుగు తులాల పుస్తెలతాడు ,తులం నర బంగారు గుండ్లను కర్చీప్ లో కట్టి డిక్కిలో వేశారు. ఇదే అదనుగా భావించిన దుండగులు వారిని మైమరిపించి ఆ నగలను తస్కరించి పారిపోయారు. కొద్ది దూరం వారు వెళ్లిపోయాక, బాధితులు డిక్కిలో చూసుకొని లబోదిబోమన్నారు. వెంటనే పాపన్నపేట పోలీస్ స్టేషన్ కు చేరుకొని ఫిర్యాదు చేశారు. ఈ విషయమై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ వివరించారు.

# విశాఖలో గూగుల్ డాటా సెంటర్

# ఏర్పాటుకు ఒప్పందం చారిత్రాత్మకం

### మండల టిడిపి అధ్యక్షులు ప్రదీప్

### పట్టణంలో టిడిపి జనసేన అధినాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం

### మండల టిడిపి శ్రేణులు,

### విద్యార్థులతో భారీ ర్యాలీ

**అక్షర విజేత పాయకరావుపేట :** విశాఖ నగరంలో గూగుల్ సంస్థ డేటా సెంటర్ ఏర్పాటు చారిత్రాత్మకం, శుభపరిణామని మండల టిడిపి అధ్యక్షులు చింతలపు ప్రదీప్ (పద్దు) అన్నారు.రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖల మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు చింతలపు ప్రదీప్, పట్టణ పార్టీ అధ్యక్షులు యాల్ల వరహాలుబాబు ల ఆధ్వర్యంలో పట్టణంలోని మంగవరం రోడ్డు జంక్షన్ నుండి పాండురంగ స్వామి దేవస్థానం వరకు సుమారు 500 మంది విద్యార్థులతో ప్ల కార్డులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా టిడిపి నేతలు ఆ పార్టీ శ్రేణులు సహా ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు సీఎం చంద్రబాబు,విద్యాశాఖ మంత్రి లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చింతలపు ప్రదీప్, పట్టణ పార్టీ అధ్యక్షులు యాల్ల వరహాలుబాబు లు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ఉద్యోగాలు లేక చదివిన చదువుకి న్యాయం చేకూర్చలేక ఇబ్బందుల్లో ఉన్న విద్యార్థులకు ఇటీవల జరిగిన మెగా డీఎస్సీ ఎంతో ఊరటనిచ్చిందన్నారు. అలాగే.ఆసియాలోనే అతిపెద్ద కంపెనీగా పేరొందిన గూగుల్ డేటా కేంద్రం విశాఖపట్నంలోకి రావడానికి ఎన్డీఏ ప్రభుత్వం ఇబ్బంది కుదుర్చుకోవడం ఓ చారిత్రాత్మకం, శుభ పరిణామమని విద్యార్థుల హర్షద్వాణాల మధ్య అన్నారు.తద్వారా రానున్న కాలంలో తమ చదువులకు న్యాయం చేకోరే విధంగా ఎన్నో ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కలిగే వీలు ఉందన్న ఆశాభావాన్ని మండల పార్టీ అధ్యక్షులు చింతలపు ప్రదీప్, పట్టణ పార్టీ అధ్యక్షులు యాల్ల వరహాలుబాబు లు వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పల్లా విలియం కేరీ,టిడిపి ప్రధాన కార్యదర్శి బొంది కాశి విశ్వనాథ్, పిఎసిఎస్ చైర్మన్ చిక్కాల శ్రీను, ఆపార్టీ సీనియర్ నాయకులు గొర్రెల రాజబాబు, మజ్జూరి నారాయణరావు, పెద్దిరెడ్డి శ్రీను ,గూటూరు శ్రీను,దేవవరపు ఆనంద్, మల్లిపెద్ది వెంకటరమణ, మండల తెలుగు యువత అధ్యక్షులు గొల్లపల్లి నాగు,రాజాన ఆది, చెరుకూరి పేర్రాజు,పెద్దిరెడ్డి పండు, ఐటీడీపీ అధ్యక్షులు బొలిశెట్టి నాగేశ్వరరావు ,సూర సుబ్రమణ్యం, బోడపాటి శ్రీను, మంజులూరి దుర్గాప్రసాద్,కసింకోట సత్తిబాబు, గంటా మణికంఠ,బంగారి,పట్టణ శాఖ జనసేన పట్టణ పార్టీ అధ్యక్షులు ఆచంట దొర, కర్రి బాబురావు సహా అధిక సంఖ్యలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈగలు, బొద్దింకలకు

# కేరాఫ్ అడ్రస్ ఇబ్రహీంపట్నం రాఘవేంద్ర

### రాఘవేంద్ర హోటల్ దోశలో ఈగ.

### వరస సంఘటనలతో ఇబ్రహీంపట్నం ప్రజలు ఆగ్రహం.








**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మున్సిపల్ చౌరస్తాలోని రాఘవేంద్ర హోటల్ లో దోశలో ఈగలు వచ్చాయి. ఇబ్రహీంపట్నం మొలుగు శ్రీనివాస్ బుధవారం రాఘవేంద్ర హోటల్ లో మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో తినడానికి సెట్ దోశ ఆర్డర్ ఇవ్వగా పనిచేసే వ్యక్తి దోష తీసుకువచ్చి టేబుల్ పై పెట్టగా ఆకలితో ఉన్న శ్రీనివాస్ దోష తినడం ప్రారంభించగానే దోష కురుమలో చనిపోయిన ఈగ కనిపించడంతో ఒక్కసారిగా ఉలిక్కిపడి అక్కడ ఉన్న సిబ్బందిని ప్రశ్నించగా ఈగ వస్తే ఏం చేయమంటారని, కావాలంటే కురుమ తెచ్చిస్తా తినండి అని నిర్లక్ష్యపు సమాధానం చెప్పడంతో తీవ్ర ఆందోళనకు గురైన శ్రీనివాస్ మున్సిపల్ అధికారులకు సమాచారం అందించాడు. శ్రీనివాస్ అప్పటికే ఈగ ఉన్న కుర్మను శ్రీనివాస్ తినడం జరిగింది. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ రెడ్డికి రాతపూర్వకంగా ఫిర్యాదు చేయగా మున్సిపల్ కమిషనర్ స్పందిస్తూ రాఘవేంద్ర హోటల్ పై ఫుడ్ సేఫ్టీ అధికారులతో సంప్రదించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రాఘవేంద్ర హోటల్ లో ఇదివరకు కూడా ఈగలు, బొద్దింకలు వచ్చిన సంఘటనలు చాలా ఉన్నాయి. ఇలా వరుసగా ఈగలు బొద్దింకలు రావడంతో స్థానిక ప్రజలు ఆగ్రహంతో ఈ హోటల్ ను సీజ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# మహేశ్వరంలో కెసిఆర్ రిసార్ట్ లో రేవ్ పార్టీ భగ్నం

### మహేశ్వరంలో కే. చంద్రారెడ్డి రిసార్ట్ పై దాడులు నిర్వహించిన రాచకొండ ఎస్ఓటీ పోలీసులు

### ఏపీకి చెందిన ఫర్టిలైజర్ కంపెనీ పార్టీ ఏర్పాటు చేసినట్లు గుర్తింపు


### వివిధ డీలర్లకు పార్టీ ఏర్పాటు చేసిన ఫర్టిలైజర్ కంపెనీ

### ఇందులో 14 మంది మహిళలతో సహా మొత్తం 50 మంది ఉద్యోగులు ఉన్నట్లు గుర్తించిన పోలీసులు

### పార్టీలో లిక్కర్‌తో పాటు అమ్మాయిలను అదుపులోకి తీసుకున్న పోలీసులు





**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం గట్టుపల్లి సమీపంలో లో కే చంద్రారెడ్డి,కి చెందిన ఫామ్ హౌస్ లో రేవ్ పార్టీని పోలీసులు భగ్నం చేశారు, ఒక విత్తనాల కంపెనీ యజమాన్యం తమ సంస్థ ఉద్యోగులు పలువురు, డీలర్లను తమ వ్యాపార కార్యకలాపాలలో మచ్చిక చేసుకునేందుకు పార్టీ ఏర్పాటు చేసింది పార్టీలో 14 మంది మహిళలతో పాటు 50మంది ఉద్యోగులు డీలర్ పాల్గొన్నారు, విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఓటి పోలీసులు ఫామ్హౌస్ పై దాడులు నిర్వహించి రేవ్ పార్టీని భగ్నం చేశారు రేగుపాటులో పాల్గొన్న పలువురిని అదుపులోకి తీసుకొని మహేశ్వరం పోలీస్ స్టేషన్ తరలించారు, పార్టీలో మద్యం ఏర్పాటు చేయడం తో పాటు అమ్మాయిలను ఉండడం పార్టీకి ఎలాంటి అనుమతి లేకపోవడంతో పోలీసులు నిర్వాహకులపై కేసులు నమోదు చేసినట్లు సమాచారం,

# టీ తాగే డబ్బులు పొదుపు చేస్తే చాలు.. రూ.3 లక్షల రాబడి పొందవచ్చు! ఎలాగంటే..?













సుకన్య సమృద్ధి యోజన ద్వారా ఆడపిల్లల భవిష్యత్తును ప్రకాశవంతం చేయవచ్చు. నెలకు రూ.500 పొదుపు చేయడం ద్వారా, 15 సంవత్సరాలలో లక్షల రూపాయలు సంపాదించవచ్చు. సుకన్య సమృద్ధి యోజనలో నెలకు రూ.500 లేదా రూ.1000 పెట్టుబడి పెట్టడం ద్వారా, 21 సంవత్సరాల తర్వాత లక్షల్లో రిటర్న్స్ పొందవచ్చు. చాలా మంది డబ్బు సంపాదిస్తారు కానీ, డబ్బులను పొదుపు చేయలేరు. అందుకే మంత్ ఎండ్ వచ్చేసరికి చిన్ని చిన్న అప్పులు చేయడం, ఏదైనా పెద్ద అవసరమో, అపదో వస్తే.. పెద్ద మొత్తంలో అప్పులు చేయడం లాంటివి చేస్తుంటారు. కానీ, పొదుపు చేస్తే అలాంటి ఇబ్బందులు ఉండవు. ఆ పొదుపు చిన్న మొత్తంలో అయినా సరే.. కచ్చితంగా అవసరానికి అక్కరకు వస్తుంది. పెద్దగా ఏం అవసరం లేదు.. చాలా మందికి రోజు టీ తాగే అలవాటు ఉంటుంది. చాలా మంది డబ్బు సంపాదిస్తారు కానీ, డబ్బులను పొదుపు చేయలేరు. అందుకే మంత్ ఎండ్ వచ్చేసరికి చిన్ని చిన్న అప్పులు చేయడం, ఏదైనా పెద్ద అవసరమో, అపదో వస్తే.. పెద్ద మొత్తంలో అప్పులు చేయడం లాంటివి చేస్తుంటారు. కానీ, పొదుపు చేస్తే అలాంటి ఇబ్బందులు ఉండవు. ఆ పొదుపు చిన్న మొత్తంలో అయినా సరే.. కచ్చితంగా అవసరానికి అక్కరకు వస్తుంది. పెద్దగా ఏం అవసరం లేదు.. చాలా మందికి రోజు టీ తాగే అలవాటు ఉంటుంది.

1 / 5

ఇంట్లో తాగినా కూడా బయటికి వెళ్లిన సమయంలోనో, ఆఫీస్ నుంచి అలా కాసేపు బయటికి వెళ్తేనో.. బయట టీ షాపుల్లో కూడా తాగుతూ ఉంటారు. ఈ రోజుల్లో చిన్న చిన్న బడ్డి కొట్లలతో కూడా టీ మినిమమ్ రూ.10 నుంచి రూ.20 మధ్య ఉంది. సరే.. యావరేజ్‌గా ఓ రూ.15 అనుకోండి. రోజుకు ఒకసారి బయట టీ తాగితే నెలకు రూ.450 అవుతుంది. దానికి ఇంకో రూ.50 కలిపి.. ఆ డబ్బుని పొదుపు చేస్తే చాలు రూ.3 లక్షలు తిరిగి పొందవచ్చు. అది ఎలాగో ఇప్పుడు మరింత వివరంగా తెలుసుకుందాం.. ఇంట్లో తాగినా కూడా బయటికి వెళ్లిన సమయంలోనో, ఆఫీస్ నుంచి అలా కాసేపు బయటికి వెళ్తేనో.. బయట టీ షాపుల్లో కూడా తాగుతూ ఉంటారు. ఈ రోజుల్లో చిన్న చిన్న బడ్డి కొట్లలతో కూడా టీ మినిమమ్ రూ.10 నుంచి రూ.20 మధ్య ఉంది. సరే.. యావరేజ్‌గా ఓ రూ.15 అనుకోండి. రోజుకు ఒకసారి బయట టీ తాగితే నెలకు రూ.450 అవుతుంది. దానికి ఇంకో రూ.50 కలిపి.. ఆ డబ్బుని పొదుపు చేస్తే చాలు రూ.3 లక్షలు తిరిగి పొందవచ్చు. అది ఎలాగో ఇప్పుడు మరింత వివరంగా తెలుసుకుందాం..

2 / 5


సుకన్య సమృద్ధి యోజన.. ఈ స్కీమ్ గురించి వినే ఉంటారు. ఆడ పిల్లల చదువు, పెళ్లి కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పథకం. ఇందులో నెలకు కేవలం రూ.500 పెట్టుబడి పెడితే ఎంత రిటర్న్స్ వస్తాయో ఇప్పుడు తెలుసుకుందాం. సుకన్య సమృద్ధి యోజన మెచ్యూరిటీ సమయం 21 ఏళ్లు ఉంటుంది. అయితే అమ్మాయికి 18 ఏళ్లు వచ్చాక చదువు కోసం కొంత మొత్తంలో డబ్బు తీసుకోవచ్చు. పూర్తి మొత్తం తీసుకోవాలంటే మాత్రం 21 ఏళ్లు వచ్చే వరకు ఆగాల్సిందే. సుకన్య సమృద్ధి యోజన.. ఈ స్కీమ్ గురించి వినే ఉంటారు. ఆడ పిల్లల చదువు, పెళ్లి కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పథకం. ఇందులో నెలకు కేవలం రూ.500 పెట్టుబడి పెడితే ఎంత రిటర్న్స్ వస్తాయో ఇప్పుడు తెలుసుకుందాం. సుకన్య సమృద్ధి యోజన మెచ్యూరిటీ సమయం 21 ఏళ్లు ఉంటుంది. అయితే అమ్మాయికి 18 ఏళ్లు వచ్చాక చదువు కోసం కొంత మొత్తంలో డబ్బు తీసుకోవచ్చు. పూర్తి మొత్తం తీసుకోవాలంటే మాత్రం 21 ఏళ్లు వచ్చే వరకు ఆగాల్సిందే.

3 / 5 సుకన్య సమృద్ధి పాలసీ కింద పోస్ట్ ఆఫీస్ లేదా బ్యాంకులో ఖాతా తెరవవచ్చు. దీనికి అమ్మాయి జనన ధృవీకరణ పత్రం, తల్లిదండ్రుల గుర్తింపు కార్డు, చిరునామా రుజువు, పాన్ కార్డ్ అవసరం. ఇందులో మీరు నెలకు రూ. 500 పెట్టుబడి పెడుతూ.. 15 ఏళ్లు కొనసాగిస్తే.. రూ.90 వేలు జమ అవుతుంది. దీనిపై రూ.1,87,103 వడ్డీ లభిస్తుంది. పథకం మెచ్యూరిటీ అనంతరం మీకు రూ.?2,77,103 లభిస్తుంది. ఇలా మీరు వడ్డీ రూపంలోనే ఏకంగా సుమారు రూ.2 లక్షలు సొంతం చేసుకోవచ్చు సుకన్య సమృద్ధి పాలసీ కింద పోస్ట్ ఆఫీస్ లేదా బ్యాంకులో ఖాతా తెరవవచ్చు. దీనికి అమ్మాయి జనన ధృవీకరణ పత్రం, తల్లిదండ్రుల గుర్తింపు కార్డు, చిరునామా రుజువు, పాన్ కార్డ్ అవసరం. ఇందులో మీరు నెలకు రూ. 500 పెట్టుబడి పెడుతూ.. 15 ఏళ్లు కొనసాగిస్తే.. రూ.90 వేలు జమ అవుతుంది. దీనిపై రూ.1,87,103 వడ్డీ లభిస్తుంది. పథకం మెచ్యూరిటీ అనంతరం మీకు రూ.?2,77,103 లభిస్తుంది. ఇలా మీరు వడ్డీ రూపంలోనే ఏకంగా సుమారు రూ.2 లక్షలు సొంతం చేసుకోవచ్చు.

4 / 5

ఒకవేళ మీరు ఈ పథకంలో నెలకు రూ.1000 పెడితే 15 ఏళ్లలో ?1.80 లక్షలు జమ అవుతుంది. దానిపై ?3,74,206 వడ్డీ. మొత్తం ?5,54,206 వస్తుంది. ఈ పథకంలో ఏటా కనీసం రూ.250 పెట్టుబడి పెట్టొచ్చు. గరిష్టంగా రూ.1,50,000 వరకు పెట్టుబడి పెడుతూ వెళ్లొచ్చు. ఒక కుటుంబంలో గరిష్టంగా ఇద్దరు ఆడపిల్లలకు ఈ ఖాతాలు తెరవవచ్చు. కవలలు ఉంటే ఎక్కువ ఖాతాలు తెరవవచ్చు. రూ.1.5 లక్షల వరకు పన్ను మినహాయింపు కూడా ఉంటుంది. ఒకవేళ మీరు ఈ పథకంలో నెలకు రూ.1000 పెడితే 15 ఏళ్లలో ?1.80 లక్షలు జమ అవుతుంది. దానిపై ?3,74,206 వడ్డీ. మొత్తం ?5,54,206 వస్తుంది. ఈ పథకంలో ఏటా కనీసం రూ.250 పెట్టుబడి పెట్టొచ్చు. గరిష్టంగా రూ.1,50,000 వరకు పెట్టుబడి పెడుతూ వెళ్లొచ్చు. ఒక కుటుంబంలో గరిష్టంగా ఇద్దరు ఆడపిల్లలకు ఈ ఖాతాలు తెరవవచ్చు. కవలలు ఉంటే ఎక్కువ ఖాతాలు తెరవవచ్చు. రూ.1.5 లక్షల వరకు పన్ను మినహాయింపు కూడా ఉంటుంది.

# పిత్త దోషానికి పతంజలి నుంచి అద్భుతమైన ఆయుర్వేద పరిష్కారం!




వాతావరణం, ఆహారపు అలవాట్లు మన ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయి. మనం ఏది తిన్నా అది మన శరీరానికి శక్తిని ఇస్తుంది. ఆరోగ్యంగా ఉండటానికి సమతుల్య ఆహారం తీసుకోవడం మంచిది. ఇది కాకుండా ఆయుర్వేదంలో వాత, పిత్త, కఫ అనే మూడు దోషాలు ఉన్నాయి. శరీరంలో శక్తి, పనితీరుకు ఇది చాలా ముఖ్యమైనది. కానీ కొన్నిసార్లు వేసవిలో పిత్త దోష పెరుగుదల సమస్య చాలా సాధారణం అవుతుంది. దీనివల్ల అనేక రకాల జీర్ణక్రియ, చర్మ సంబంధిత సమస్యలు వస్తాయి. పిత్త దోషాన్ని ఆయుర్వేదంలో పేర్కొన్న సహజ పద్ధతుల ద్వారా కూడా నయం చేయవచ్చు. ఆయుర్వేదం గురించి ప్రజలకు అవగాహన కల్పించే లక్ష్యంతో యోగా గురువు బాబా రామ్‌దేవ్ పతంజలిని ప్రారంభించారు. ఆచార్య బాలకృష్ణ ఆయుర్వేదం గురించి సమాచారాన్ని అందిస్తూ ఒక పుస్తకాన్ని కూడా రాశారు. ఈ పుస్తకం పేరు "ఆయుర్వేద శాస్త్రం". ఆరోగ్యంగా ఉండటానికి, ఆయుర్వేదానికి సంబంధించిన అనేక విషయాలు ఈ పుస్తకంలో వివరించారు. ఇందులో పిత్త దోషం గురించి కూడా పేర్కొన్నారు. ఈ పుస్తకంలో పిత్త దోషం పెరగడానికి గల కారణం, దానిని సమతుల్యం చేయడానికి తీసుకోవలసిన చర్యల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. ఆయుర్వేదంలో మూడు దోషాలు ఉన్నాయి.. వాత, పిత్త, కఫ. శరీరాన్ని నిర్మించడంలో, సమతుల్యతను కాపాడుకోవడంలో ఈ మూడూ ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. శరీరంలో ఉత్పత్తి అయ్యే హార్మోన్లు, ఎంజైమ్‌లను పైత్యరసం నియంత్రిస్తుంది. ఇది జీర్ణక్రియ, జీవక్రియకు బాధ్యత వహిస్తుంది. శరీర ఉష్ణోగ్రత, జీర్ణ అగ్ని (ఆహారాన్ని జీర్ణం చేయడానికి, దాని పోషకాలను గ్రహించడానికి పనిచేస్తుంది) వంటివి పిత్తం ద్వారా మాత్రమే నియంత్రించబడతాయి. ఇది చర్మాన్ని ఆరోగ్యంగా, ప్రకాశవంతంగా ఉంచడంలో సహాయపడుతుంది. దీనితో పాటు, పిత్తం మానసిక ఆరోగ్యానికి సంబంధించిన తెలివితేటలు, జ్ఞానం, ఆత్మవిశ్వాసం వంటి విధులను కూడా ప్రభావితం చేస్తుంది. శరీరంలో పిత్త అసమతుల్యత కారణంగా, జీర్ణక్రియ ప్రభావితమవుతుంది. పైత్యరసం అసమతుల్యమైనప్పుడు, అది జీర్ణ శక్తిని బలహీనపరుస్తుంది, ఇది అజీర్ణం, కఫం సంబంధిత సమస్యలను కలిగిస్తుంది. శరీరంలో ఐదు రకాల పిత్తాలు ఉంటాయి. పచ్చక పిత్తం ఈ పిత్తం జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది, ఇది ఆహారాన్ని జీర్ణం చేయడంలో గ్రహించడంలో సహాయపడుతుంది. రజ్జక పిత్తం ఈ పిత్తం రక్త ఉత్పత్తి, ప్రసరణతో సంబంధం కలిగి ఉంటుంది. సాధక పిత్తం ఇది మానసిక సామర్థ్యం, భావోద్వేగాలతో కూడా ముడిపడి ఉంటుంది. ఇది పనిని సరిగ్గా పూర్తి చేయడానికి మాకు వీలు కల్పిస్తుంది. సంతృప్తి, ఉత్సాహం పెంపొందుతాయి. క్రిటిక్ పిత్తం ఈ పిత్తం కళ్ళను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. భ్రజక్ పిత్తం ఈ పిత్తం శరీర ఉష్ణోగ్రతను, చర్మంపై మెరుపును తీసుకురావడానికి పనిచేస్తుంది.

**పైత్యరసం పెరగడానికి కారణాలు**

పైత్యరసం పెరగడానికి అనేక కారణాలు ఉండవచ్చు. ఇది చిన్న వయసులో సహజంగా పెరుగుతుంది. దీనికి కారణం ఎక్కువగా కారంగా, చేదుగా, మసాలాగా, నూనెతో కూడిన ఆహారం, వేయించిన ఆహారాన్ని తీసుకోవడం. దీనితో పాటు, వెనిగర్, సోర్ క్రీం, ఆల్కహాలిక్ పానీయాలు, పులియబెట్టిన పానీయాలు వంటి పుల్లని, పులియబెట్టిన ఆహారాలను అధికంగా తీసుకోవడం కూడా దీనికి ఒక కారణం. పొడి కూరగాయలు, అధిక ఉప్పు ఉన్న ఆహారాలు, నిర్ణీత సమయంలో తినకపోవడం, అజీర్ణం, సిట్రిక్, ఆమ్ల ఆహారాలు, పెరుగు, మజ్జిగ, క్రీమ్ ఉడికించిన పాలు, గోహ్, కట్వారా చేపలు, గొర్రె, మేక మాంసం ముఖ్యంగా పిట్టను తీవ్రతరం చేస్తాయి. ఆహారం కాకుండా దీనికి అనేక ఇతర కారణాలు ఉండవచ్చు. భావోద్వేగపరమైన ఆటంకాలు, ఒత్తిడి, అంటే అధిక కోపం, నిరాశ, ఏదైనా విషయం గురించి నిరంతరం ఒత్తిడి, వేడి, అలసట వంటివి కూడా శరీరంలో పిత్త దోష పెరుగుదలకు కారణమవుతాయి. వాతావరణంలో మార్పులతో పాటు, అధిక వేడి, సూర్యకాంతిలో ఉండటం వల్ల కూడా పిత్త దోషం పెరుగుతుంది.

**పెరిగిన పిత్త దోష లక్షణాలు**

పైత్య రుగ్మత పెరగడం వల్ల శరీరంలో అనేక రకాల మార్పులు కనిపిస్తాయి. దీనిలో, అలసట, బలహీనత, శరీర ఉష్ణోగ్రత పెరుగుదల, అధిక వేడి అనుభూతి వంటి లక్షణాలు కనిపిస్తాయి. దీనితో పాటు, చర్మ సంబంధిత సమస్యలు కూడా సంభవించవచ్చు, దీనిలో పైత్యం పెరిగినప్పుడు చర్మంలో వాపు, దద్దుర్లు, మొటిమలు, పూతల, దుర్వాసన, శరీర దుర్వాసన, గొంతు నొప్పి, తల తిరగడం, మూర్ఛపోవడం, చర్మం, మూత్రం, గోర్లు, కళ్ళు పసుపు రంగులోకి మారడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. కోపం, ఓపిక లేకపోవడం, చిరాకు, తనను తాను శపించుకోవడం వంటి మానసిక ఆరోగ్య సంబంధిత లక్షణాలు కూడా కనిపించవచ్చు.

**పిట్ట దోషాన్ని ఈ విధంగా నియంత్రించండి**

ముందుగా పిత్త దోష అసమతుల్యతకు కారణాన్ని కనుగొని దానికి దూరంగా ఉండటం చాలా ముఖ్యం. ఇది కాకుండా, పిత్తాన్ని సమతుల్యం చేయడానికి పతంజలిలో అనేక పద్ధతులు వివరించబడ్డాయి.

**విరేచనం**

విరేచన లేదా చికిత్సా ప్రక్షాళన అనేది తీవ్రతరం అయిన పిట్టను నియంత్రించడానికి ఉత్తమ మార్గం. పిట్ట మొదట్లో కడుపు, చిన్న ప్రేగులలో పేరుకుపోతుంది, భేదిమందులు ఈ ప్రాంతాలకు చేరుకుని సేకరించిన పిట్టను తగ్గిస్తాయి. నిర్విషీకరణ అనేది శరీరం నుండి విషాన్ని తొలగించడానికి ఔషధ పదార్థాలను ఉపయోగించే ఆయుర్వేద ప్రక్రియ.

**ధ్యానం**

ధ్యానం చేయడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యానికి చాలా మేలు జరుగుతుంది. ఇది మనస్సును కేంద్రీకరించడంలో, ప్రశాంతపరచడంలో సహాయపడుతుంది, శరీరానికి చల్లదనాన్ని కూడా అందిస్తుంది, ఇది పైత్యాన్ని, దాని వేడిని తగ్గించడంలో సహాయపడుతుంది.

**సమతుల్యం చేయడానికి ఏమి తినాలి**

పైత్యరసాన్ని సమతుల్యం చేయడానికి, ఆహారంలో వివిధ మార్పులు అవసరం. దీని కోసం, అనేక రకాల ఆహారాలను ఆహారంలో చేర్చుకోవచ్చు. నెయ్యిని క్రమం తప్పకుండా తినవచ్చు. ఇది శరీరంపై శీతలీకరణ ప్రభావాన్ని కలిగి ఉంటుంది. పైత్యరసాన్ని సమతుల్యంగా ఉంచడంలో సహాయపడే అనేక లక్షణాలను కలిగి ఉంటుంది. దీనితో పాటు, జిడ్డుగల, మృదువైన పదార్థాలు కూడా దీనికి సహాయపడతాయి. నిజానికి, నెయ్యిలో అనేక రకాల ఔషధ గుణాలు కనిపిస్తాయి. అందువల్ల దీనిని వివిధ మార్గాల్లో ఉపయోగించవచ్చు. కలబంద రసం, మొలకెత్తిన ధాన్యాలు, సలాడ్, గంజి తీసుకోవడం ద్వారా పిట్టను తగ్గించవచ్చు. వేడి వల్ల పిత్తం పెరుగుతుంది కాబట్టి ఎక్కువ శారీరక శ్రమ చేయడం లేదా ఎండలో బయటకు వెళ్లడం మానుకోండి. సూర్యాస్తమయాన్ని చూడండి, చంద్రకాంతిలో కూర్చోండి, సరస్సు లేదా ప్రవహించే నీటి దగ్గర ప్రకృతిలో సమయం గడపండి, చల్లని గాలిని ఆస్వాదించండి.

# పంక్చర్ రిపేర్ పేరుతో మోసం! మిమ్మల్ని ఎలా బురిడీ కొట్టిస్తున్నారో తెలుసా?

చాలా మంది వాహనదారులు టైర్ పంక్చర్ సమస్యను ఎదుర్కొంటారు. అప్పుడు దగ్గరలోని పంక్చర్ షాపుకు వెళ్లడం సాధారణం. అయితే, కొన్నిసార్లు ఈ సాధారణ ప్రక్రియ కూడా మోసానికి దారితీయవచ్చు. మీరు ఊహించని విధంగా మిమ్మల్ని కొందరు మోసం చేసే అవకాశం ఉంది. అలాంటి ఒక మోసం గురించే ఇప్పుడు మనం తెలుసుకోబోతున్నాం.

**నకిలీ పంక్చర్లు:**


ఇది ఒక మోసం. పంక్చర్ రిపేర్ షాపు యజమాని లేదా పనిచేసే వ్యక్తి టైర్‌కు ఒకటే పంక్చర్ ఉన్నప్పటికీ అనేక పంక్చర్లు ఉన్నాయని చెబుతాడు. అలా చెప్పి ప్రతి రిపేర్‌కు అదనంగా డబ్బు వసూలు చేస్తారు.

**ఎక్కువ పంక్చర్లు:**

ఉదాహరణకు, వారు "సార్, మీ టైర్‌కు 2, 3 లేదా అంతకంటే ఎక్కువ పంక్చర్లు ఉన్నాయి" అని చెప్పి ఒక పంక్చర్ రిపేర్‌కు బదులు ఎక్కువ పంక్చర్ల రిపేర్‌కు డబ్బు తీసుకుంటారు. ఒక పంక్చర్ రిపేర్‌కు రూ. 100 అయితే, వారు మూడు పంక్చర్లు ఉన్నాయని చెబితే, మీరు కేవలం రూ. 100కు బదులు రూ. 300 చెల్లించాల్సి వస్తుంది.

**ఏం చేయాలి:**

కొందరు పంక్చర్ రిపేర్ చేసేవారు అక్రమంగా డబ్బు సంపాదించడానికి తప్పుడు మార్గాలు అనుసరిస్తున్నారు. వారి మోసపూరిత చర్యల గురించి చాలామందికి తెలియదు. దీనివల్ల వాహనదారులు తమ కష్టార్జితాన్ని పోగొట్టుకుంటున్నారు. వారు చేసే మోసాల్లో ముఖ్యమైనది నకిలీ పంక్చర్లు చూపించడం. మీ టైర్‌కు నిజానికి ఒకే పంక్చర్ ఉన్నప్పటికీ, అక్కడ పనిచేసే వ్యక్తి మీకు రెండు లేదా మూడు అంతకంటే ఎక్కువ పంక్చర్లు ఉన్నాయని నమ్మబలుకుతాడు. దీనికి కారణం ఒక్కో పంక్చర్‌కు వేర్వేరుగా డబ్బు వసూలు చేయవచ్చు. ఉదాహరణకు, ఒక సాధారణ పంక్చర్ రిపేర్‌కు వారు రూ. 100 తీసుకుంటుంటే, మీ టైర్‌కు మూడు పంక్చర్లు ఉన్నాయని చెబితే మీరు రూ. 300 చెల్లించాల్సి వస్తుంది. నిజానికి అక్కడ ఒకే పంక్చర్ ఉంటుంది. ఇలాంటి మోసాలు చాలా తెలివిగా జరుగుతాయి. చాలామంది దీనిని గుర్తించలేరు. మరి ఇలాంటి మోసాల బారిన పడకుండా ఉండాలంటే ఏం చేయాలి? కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా మీరు మోసపోకుండా ఉండవచ్చు. మీరు పంక్చర్ షాప్‌కు వెళ్లినప్పుడు, రిపేర్ చేసే వ్యక్తికి అదనపు ఛార్జీలు చెల్లించడానికి అంగీకరించే ముందు టైర్‌కు నిజంగా ఎన్ని పంక్చర్లు ఉన్నాయో స్వయంగా చూడమని అడగండి. ఒకటికి మించి పంక్చర్లు ఉన్నాయని వారు చెబితే, వాటిని మీకు స్పష్టంగా చూపించమని కోరండి. కొన్నిసార్లు వారు కావాలనే ఎక్కువ పంక్చర్లు సృష్టించే అవకాశం కూడా ఉంటుంది. కాబట్టి, మీరు టైర్‌ను పరిశీలించేటప్పుడు జాగ్రత్తగా ఉండండి. అనుమానాస్పదంగా అనిపిస్తే, వేరే షాప్‌లో కూడా ఒకసారి చూపించుకోవడం మంచిది.



## పసిడి ప్రియులకు షాక్.. ఒక్కరోజులోనే భారీగా



## పెరిగిన బంగారం ధరలు..

గతంలో ఎన్నడూ లేని విధంగా పసిడి ధరలు పరుగులు పెడుతున్న విషయం తెలిసిందే.. నెల క్రితం లక్ష మార్కు దాటేసిన బంగారం ధరలు.. ఆ తర్వాత అంతగా దూకుడు కొనసాగించలేదు. ఆ తర్వాత ధరలు క్రమంగా తగ్గుతూ వచ్చాయి.. ఈ క్రమంలోనే మంగళవారం తగ్గిన బంగారం ధరలు.. బుధవారం భారీగా పెరిగాయి.. ఒక్కరోజే పసిడి ధర దాదాపుగా రూ.2400 పెరిగింది. లక్ష మార్కు దాటిన తర్వాత.. నెల వ్యవధిలో ధరలు ఇంతలా పెరగడం ఇదే మొదటిసారి.. బుధవారం బులియన్ మార్కెట్ ప్రకారం..24 క్యారెట్ల పసిడి ధర పది గ్రాములపై రూ.2400 మేర ధర పెరిగి రూ.97,420 గా ఉంది. 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 2,200 మేర ధ పెరిగి రూ.89,300 లుగా ఉంది. వెండి కిలో ధర రూ.100 మేర ధర తగ్గి.. రూ.96,900 లుగా ఉంది.

**బంగారం, వెండి ధరలు..**

హైదరాబాద్ లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.97,420గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ. 89,300లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర హైదరాబాద్‌లో రూ.1,07,900లుగా ఉంది.

విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.97,420గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ. 89,300లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,07,900లుగా ఉంది.

ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.89,450, 24 క్యారెట్ల ధర రూ.97,570 గా ఉంది.

ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.89,300, 24 క్యారెట్ల ధర రూ.97,420 గా ఉంది.

చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.89,300, 24 క్యారెట్ల రేటు రూ.97,420 గా ఉంది.

బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.89,300, 24 క్యారెట్ల ధర రూ.97,420 గా ఉంది.



## ఎగుమతులతో ఇతర దేశాల మతిపోగొడుతున్న భారత్.. ఆ రంగంలో వేగంగా వృద్ధి

భారతదేశంలో ఇటీవల కాలంలో ఎగుమతుల రంగం వేగంగా వృద్ధి సాధిస్తుంది. భారతదేశంలో వృద్ధి చూసి ఇతర దేశాలు షాక్ అవుతున్నాయంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా దేశంలో పీఎల్ఐ స్కీమ్ లాంచ్ చేశాక తయారీ రంగం వేగంగా వృద్ధి సాధిస్తుంది. దీంతో ఎగుమతులు కూడా భారీగా పెరిగాయి. స్మార్ట్ ఫోన్స్ ఎగుమతులు దేశంలో ఆకర్షణీయ వృద్ధిని సాధించాయి. ఇటీవల విడుదలైన డేటా ప్రకారం దేశంలో పెట్రోలియం ఉత్పత్తులు, వజ్రాలు వంటి సాంప్రదాయ ఎగుమతులను అధిగమించి భారతదేశ స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు గత మూడేళ్లల్లో బాగా పెరిగాయి. అమెరికాకు దాదాపు ఐదు రెట్లు, జపాన్‌కు దాదాపు నాలుగు రెట్లు పెరిగాయి. స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 2023-24లో 15.57 బిలియన్ల డాలర్లు, 2022-23లో 10.96 బిలియన్ల డాలర్ల నుంచి 2024-25లో 24.14 బిలియన్ల డాలర్లకు చేరుకున్నాయి. గత ఆర్థిక సంవత్సరంలో భారతదేశం స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో అత్యధిక వృద్ధిని నమోదు చేసిన మొదటి ఐదు దేశాలు అమెరికా, నెదర్లాండ్స్, ఇటలీ, జపాన్, చెక్ రిపబ్లిక్‌గా ఉన్నాయి. అమెరికాకు భారతదేశం ఎగుమతులు 2022-23లో 2.16 బిలియన్ల డాలర్ల నుంచి 2023-24లో 5.57 బిలియన్ల డాలర్లకు, 2024-25లో 10.6 బిలియన్ల డాలర్లకు పెరిగాయి. ఎగుమతుల విషయంలో జపాన్‌లో కూడా గణనీయమైన ఎగుమతి వృద్ధి నమోదైంది. ఈ దేశానికి ఎగుమతులు 2022-23లో 120 మిలియన్ల డాలర్లకు నుంచి 2025 ఆర్థిక సంవత్సరంలో 520 మిలియన్ల డాలర్లకు పెరిగాయి. ఈ వేగవంతమైన పెరుగుదల వల్ల స్మార్ట్‌ఫోన్లు భారతదేశంలో అత్యధికంగా ఎగుమతి చేసిన వస్తువుల్లో ఒకటిగా మారిందని. పెట్రోలియం ఉత్పత్తులు, వజ్రాలు వంటి ఎగుమతులను అధిగమించడానికి దోహదపడిందని వాణిజ్య మంత్రిత్వ శాఖ అధికారి తెలిపారు. ఉత్పత్తి-సంబంధిత ప్రోత్సాహక (పీఎల్ఐ) పథకం వంటి ప్రభుత్వ పథకాల వల్ల వృద్ధి వేగంగా పెరిగిందని నిపుణులు చెబుతున్నారు. 'మేక్ ఇన్ ఇండియా' సర్వీస్ నివేదిక ప్రకారం 2024లో భారతదేశ స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో ఆపిల్, సామ్‌సంగ్ దాదాపు 94 శాతం వాటాను కలిగి ఉన్నాయి. 2024లో మేడ్-ఇన్- ఇండియా స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు సంవత్సరానికి 6 శాతం పెరిగాయి. 2025లో భారతదేశంలో స్మార్ట్‌ఫోన్ తయారీ వృద్ధి అంచనా 2025లో రెండంకెలలో పెరుగుతుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.



## ఇది కదా కావాల్సింది.. భారీగా తగ్గిన బంగారం ధరలు.. హైదరాబాద్, విజయవాడలో తులం ఎంత ఉందంటే..

ఏప్రిల్ 22న లక్ష మార్కు దాటేసిన బంగారం ఆ తర్వాత ఆ దూకుడు కొనసాగించలేదు. ఆ రోజు నుంచి ఇప్పటి వరకూ మధ్యలో ఒకటి రెండు సార్లు మాత్రమే పసిడి ధర స్వలంగా పెరిగింది. ఓవరాల్‌గా ఈ నెల రోజుల్లోనే 7 వేల రూపాయల రేటు తగ్గినట్లు మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. తాజాగా.. బంగారం ధర భారీగా తగ్గింది. గత నెల తులం బంగారం లక్షదాటేసింది. అయితే చూస్తుండగానే బంగారం ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. స్టాక్‌మార్కెట్ల జోరుతో దిగివవస్తోంది బంగారం ధర. ఆల్‌టైమ్ హై నుంచి దాదాపు 7వేల రూపాయల మేర పసిడి ధర తగ్గింది. ఏప్రిల్ 22న లక్ష మార్కు దాటేసిన బంగారం ఆ తర్వాత ఆ దూకుడు కొనసాగించలేదు. ఆ రోజు నుంచి ఇప్పటి వరకూ మధ్యలో ఒకటి రెండు సార్లు మాత్రమే పసిడి ధర స్వలంగా పెరిగింది. ఓవరాల్‌గా ఈ నెల రోజుల్లోనే 7 వేల రూపాయల రేటు తగ్గినట్లు మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. తాజాగా.. బంగారం ధర భారీగా తగ్గింది. మంగళవారం తులం బంగారంపై రూ.500 మేర ధర తగ్గింది. 22 క్యారెట్ల బంగారం పదిగ్రాములపై రూ.450, 24 క్యారెట్లపై రూ.490 మేర ధర తగ్గింది. వెండి కిలోపై రూ.1000 మేర ధర తగ్గింది.

**ప్రస్తుతం బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే**

హైదరాబాద్ 24 క్యారెట్ల బంగారం ధర రూ.95,020గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ. 87,100లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర హైదరాబాద్‌లో రూ.1,08,000లుగా ఉంది.

విజయవాడ, విశాఖపట్నంలో 22 క్యారెట్ల బంగారం ధర రూ. 87,100, 24 క్యారెట్ల బంగారం ధర రూ.95,020 గా ఉంది. కిలో వెండి ధర రూ.1,08,000లుగా ఉంది.

ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.87,250, 24 క్యారెట్ల ధర రూ.95,170 గా

## విజయవాడ టూ తిరుపతి.. ఇకపై నాలుగున్నర గంటలే.. రయ్..రయ్‌మని దూసుకెళ్లొచ్చు

విజయవాడ ప్రయాణీకులకు గుడ్ న్యూస్. ఇకపై విజయవాడ టూ తిరుపతి ప్రయాణం మరింత తగ్గనుంది. కేవలం నాలుగున్నర గంటల్లోనే మీరు శ్రీవారి దర్శనానికి వెళ్లొచ్చు. అదేంటో మరి.! ఆ విషయం ఈ వార్తలో చూసేద్దాం పదండి.! ఓ సారి లుక్కేయండి మరి. విజయవాడ-బెంగళూరు మధ్య కొత్త వందేభారత్ ట్రైన్ పట్టాలెక్కనుంది. అదేంటి.! బెంగళూరుకు వందేభారత్ అయితే.. తిరుపతి టైటిల్‌లో పెట్టారనుకుంటున్నారా.! వయా తిరుపతి మీదుగా వెళ్లే ఈ ట్రైన్ శ్రీవారి భక్తులకు గుడ్‌న్యూస్ అందించనుంది. తిరుమల వెళ్లే భక్తులను తక్కువ సమయంలోనే గమ్యస్థానాలకు చేర్చనుంది. ఇప్పటికే విజయవాడ-బెంగళూరు వందేభారత్ ట్రైన్ నడిపేందుకు ప్రతిపాదనలు సిద్ధం కాగా.. ఇది తొమ్మిది గంటల్లోనే గమ్యస్థానం చేరుకోనుంది. 7 %ూజ% చైర్‌కార్, ఒకటి ఎగ్జిక్యూటివ్ చైర్‌కార్ బోగీలతో ఈ ట్రైన్ నడపనున్నట్లు తెలుస్తోంది. ఈ వందేభారత్ ట్రైన్ మంగళవారం మినహా వారంలో మిగిలిన ఆరు రోజులు నడవనుంది. ట్రైన్ నెంబర్ 20711తో విజయవాడలో ఇది ఉదయం 5.15 గంటలకు బయల్దేరి.. ఎస్ఎంవీటీ బెంగళూరుకి 14.15 గంటలకు చేరుకుంటుంది. అలాగే తిరుగు ప్రయాణంలో 20712 నెంబర్‌తో బెంగళూరులో మధ్యాహ్నం 14.45 గంటలకు స్టార్ట్ అయి.. విజయవాడకు 23.45 గంటలకు చేరుకుంటుంది. తెనాలి, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, కాట్పాడి, కృష్ణరాజపురం స్టాప్‌లు కాగా.. విజయవాడ(ఉదయం 5.15) నుంచి తిరుపతి(ఉదయం 9.45)కి కేవలం నాలుగున్నర గంటలు మాత్రమే ప్రయాణం ఉండనుంది. ఇప్పటివరకు విజయవాడ నుంచి బెంగళూరు వెళ్లేవారికి ప్రశాంతి ఎక్స్‌ప్రెస్, మూడు రోజులు మాత్రమే నడిచే కొండవీడు ఎక్స్‌ప్రెస్ మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఈ వందేభారత్ రైలు వస్తే.. ఇకపై ఆ ప్రయాణీకుల కష్టాలు తీరనున్నట్టే.విజయవాడ టూ తిరుపతి.. ఇకపై నాలుగున్నర గంటలే.. రయ్..రయ్‌మని దూసుకెళ్లొచ్చు విజయవాడ ప్రయాణీకులకు గుడ్ న్యూస్. ఇకపై విజయవాడ టూ తిరుపతి ప్రయాణం మరింత తగ్గనుంది. కేవలం నాలుగున్నర గంటల్లోనే మీరు శ్రీవారి దర్శనానికి వెళ్లొచ్చు. అదేంటో మరి.! ఆ విషయం ఈ వార్తలో చూసేద్దాం పదండి.! ఓ సారి లుక్కేయండి మరి.



విజయవాడ-బెంగళూరు మధ్య కొత్త వందేభారత్ ట్రైన్ పట్టాలెక్కనుంది. అదేంటి.! బెంగళూరుకు వందేభారత్ అయితే.. తిరుపతి టైటిల్‌లో పెట్టారనుకుంటున్నారా.! వయా తిరుపతి మీదుగా వెళ్లే ఈ ట్రైన్ శ్రీవారి భక్తులకు గుడ్‌న్యూస్ అందించనుంది. తిరుమల వెళ్లే భక్తులను తక్కువ సమయంలోనే గమ్యస్థానాలకు చేర్చనుంది. ఇప్పటికే విజయవాడ-బెంగళూరు వందేభారత్ ట్రైన్ నడిపేందుకు ప్రతిపాదనలు సిద్ధం కాగా.. ఇది తొమ్మిది గంటల్లోనే గమ్యస్థానం చేరుకోనుంది. 7 %ూజ% చైర్‌కార్, ఒకటి ఎగ్జిక్యూటివ్ చైర్‌కార్ బోగీలతో ఈ ట్రైన్ నడపనున్నట్లు తెలుస్తోంది. ఈ వందేభారత్ ట్రైన్ మంగళవారం మినహా వారంలో మిగిలిన ఆరు రోజులు నడవనుంది. ట్రైన్ నెంబర్ 20711తో విజయవాడలో ఇది ఉదయం 5.15 గంటలకు బయల్దేరి.. ఎస్ఎంవీటీ బెంగళూరుకి 14.15 గంటలకు చేరుకుంటుంది. అలాగే తిరుగు ప్రయాణంలో 20712 నెంబర్‌తో బెంగళూరులో మధ్యాహ్నం 14.45 గంటలకు స్టార్ట్ అయి.. విజయవాడకు 23.45 గంటలకు చేరుకుంటుంది. తెనాలి, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, కాట్పాడి, కృష్ణరాజపురం స్టాప్‌లు కాగా.. విజయవాడ(ఉదయం 5.15) నుంచి తిరుపతి(ఉదయం 9.45)కి కేవలం నాలుగున్నర గంటలు మాత్రమే ప్రయాణం ఉండనుంది. ఇప్పటివరకు విజయవాడ నుంచి బెంగళూరు వెళ్లేవారికి ప్రశాంతి ఎక్స్‌ప్రెస్, మూడు రోజులు మాత్రమే నడిచే కొండవీడు ఎక్స్‌ప్రెస్ మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఈ వందేభారత్ రైలు వస్తే.. ఇకపై ఆ ప్రయాణీకుల కష్టాలు తీరనున్నట్టే.

## గ్యాస్ సిలిండర్ సబ్సిడీ డబ్బులు అకౌంట్లోకి రాలేదా..? అసలు కారణం ఇదే!



ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తోంది. అందులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'దీపం' పథకం ఒకటి. ఈ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్లపై రాయితీ డబ్బులు జమ అవుతాయి. అయితే, కొందరు లబ్ధిదారుల ఖాతాల్లో ఈ డబ్బులు సకాలంలో పడటం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి. అసలు ఈ ఆలస్యానికి కారణం ఏమిటి? ప్రభుత్వం ఈ సమస్యపై ఎలాంటి వివరణ ఇస్తోంది? మీ రాయితీ సొమ్ము ఎందుకు జమ కాలేదో ఇప్పుడు తెలుసుకుందాం. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'దీపం' పథకం కింద గ్యాస్ సిలిండర్లపై రాయితీ డబ్బులు విడుదల చేస్తోంది. అయితే, కొంతమంది లబ్ధిదారులకు ఈ డబ్బులు సకాలంలో జమ కావడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ ఆలస్యానికి గల కారణాలను, ప్రభుత్వం నుంచి అందిన వివరణను పరిశీలిద్దాం.

**ఆలస్యానికి ప్రధాన కారణాలు:**

సాంకేతిక సమస్యలు: ప్రభుత్వం చెబుతున్న దాని ప్రకారం, లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ కావడంలో సాంకేతిక లోపాలు ప్రధాన కారణం. ముఖ్యంగా రెండో విడత సిలిండర్లకు సంబంధించిన రాయితీ డబ్బులు విడుదల చేయడంలో ఇవి తలెత్తాయి. ఆధార్ లింక్, పూర్తి కాకపోవడం: మీ ఆధార్ కార్డు బ్యాంకు ఖాతాకు లింక్ చేయకపోవడం లేదా ప్రక్రియ పూర్తి కాకపోవడం వల్ల కూడా డబ్బులు జమ కావడంలో జాప్యం జరుగుతుంది.

**ప్రభుత్వం హామీ ఏమిటి?**

అధికారులు చెబుతున్న దాని ప్రకారం, తొలి విడతలో డబ్బులు పొందిన వారందరికీ రెండో విడత రాయితీ డబ్బులు తప్పకుండా అందుతాయి. సాంకేతిక సమస్యల కారణంగానే ఈ నిధుల విడుదల ఆలస్యమైందని, వారం రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తవుతుందని, డబ్బులు ఖాతాల్లో జమ అవుతాయని వారు స్పష్టం చేస్తున్నారు.

**తీసుకోవాల్సిన చర్యలు:**

గతంలో డబ్బులు రాని లబ్ధిదారులు, లేదా ప్రస్తుతం ఆలస్యమవుతున్నవారు తమ బ్యాంకు ఖాతాను ఆధార్‌తో లింక్ చేయించుకోవాలని, అలాగే ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని అధికారులు సూచిస్తున్నారు. కాబట్టి, మీ ఖాతాలో గ్యాస్ రాయితీ డబ్బులు జమ కాకపోయినా కంగారు పడాల్సిన అవసరం లేదు అని ప్రభుత్వం భరోసా ఇస్తోంది. సాంకేతిక సమస్యలు పరిష్కారమై, అర్హులైన ప్రతి ఒక్కరికీ డబ్బులు అందుతాయని అధికారులు చెబుతున్నారు. అంతేకాకుండా, సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లకు సంబంధించిన రాయితీ డబ్బులను ఒకేసారి చెల్లించే అంశంపై కూడా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

## ఈ బుల్లి ఎస్‌యూవీలు భలే బాగున్నాయ్.. దాదాపు ఒకే ఫీచర్లతో రెండు కార్లు

మన దేశంలోని కార్ల మార్కెట్ లో వివిధ కంపెనీల మధ్య పోటీ నెలకొంది. ప్రజల అవసరాలు, ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా వివిధ మోడళ్ల వాహనాలు తయారవుతున్నాయి. నేటి కాలంలో మధ్యతరగతి ప్రజలు కూడా కార్లను వినియోగిస్తున్నారు. వారి ఆదాయ స్థాయికి అనుగుణంగా అందుబాటు ధరల్లో లభించడమే దీనికి కారణం. పెట్రోలు, డీజిల్, సీఎన్జీ, ఎలక్ట్రిక్.. ఇలా అనేక విభాగాల్లో కార్లు సందడి చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో మధ్యతరగతి ప్రజలు కొనుగోలు చేయగలిగే కార్లలో సిట్రోయెన్ సీ3, టాటా పంచ్ ముందుంటాయి. సీఎన్జీ విభాగంలో కూడా వీటిని అందుబాటులోకి తీసుకువచ్చారు. వీటి మధ్య తేడాలు, ధర, ఇతర ప్రత్యేకతలను ఇప్పుడు తెలుసుకుందాం ఫ్రెంచ్ కంపెనీ నుంచి విడుదలైన సిట్రోయన్ సీ3 కారును మన దేశ మార్కెట్ కు అనుగుణంగా తయారు చేశారు. దీన్ని ఇటీవల సీఎన్జీ పవర్ ట్రెయిన్ ఎంపికతో ఆధునీకరించారు. అయితే సీఎన్జీ కిట్లను డీలర్ స్థాయిలో ఇన్ స్టాల్ చేస్తారు. మార్కెట్ లో ప్రస్తుతం ఉన్న మారుతీ బాలెనో, ఇతర ప్రీమియం హ్యచ్ బ్యాక్ లకు సిట్రోయెన్ సీ3 పోటీగా మారుతుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా టాటా పంచ్ తో ప్రధాన పోటీ ఉంటుంది. ఎందుకంటే ఇవి రెండింటినీ బేబీ ఎస్ యూవీలుగా భావించవచ్చు. స్టైల్, పవర్ ట్రెయిన్, ఇతర లక్షణాలలో ఒకే విధంగా కనిపిస్తాయి.

**ధరజి**

సిట్రోయెన్ సీ3 కారు రూ.6.23 లక్షల(ఎక్స్ షోరూమ్)కు అందుబాటులోకి వచ్చింది. అదనంగా మరో రూ.93 వేలు చెల్లించి సీఎన్జీ కిట్ ను ఏర్పాటు చేసుకోవచ్చు. 1.2 లీటర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ ఇంజిన్ కలిగిన లైవ్, ఫీల్, ఫీల్ (ఓ), ఫైన్ వేరియంట్ల కోసం ప్రత్యేకంగా ఈ కిట్లను తయారు చేశారు.

టాటా పంచ్ ఐసీఎన్జీ కారు ధర రూ.7.30 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభమవుతుంది.



**ప్రత్యేకతలుజి**

సిట్రోయెన్ సీ3 కారులో 1.2 లీటర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ ఇంజిన్ ఏర్పాటు చేశారు. దీనికి ఐదు స్పీడ్ గేర్ బాక్స్ జత చేశారు. ఇంజిన్ నుంచి రూ.81 బీహెచ్ పీ, 115 ఎన్ ఎం టార్కు విడుదల అవుతుంది. ఇక సీఎన్ జీ ఎంపికతో వాస్తవ అవుట్ పుట్ ను కంపెనీ తెలపలేదు. అయితే ఫ్యాక్టరీ పరీక్షించిన కిట్లు 28.1 కిలోమీటర్ల వరకూ మైలేజీ ఇస్తాయని చెబుతున్నారు. టాటా పంచ్ లో 1.2 లీటర్ల మూడు సిలిండర్ల ఇంజిన్ ఏర్పాటు చేశారు. పెట్రోలుతో నడిచేటప్పుడు 84.82 బీహెచ్ పీ శక్తి, 113 ఎన్ఎం టార్కును ఉత్పత్తి చేస్తుంది. సీఎన్ జీలో వాడినప్పుడు అవుట్ పుట్ 72.39 బీహెచ్పీ, టార్క్ 103 ఎన్ఎంకి తగ్గుతుంది. 5 స్పీడ్ మాన్యువల్ గేర్ బాక్స్, లేదా 5 స్పీడ్ ఏఎంటీకి ఇంజిన్ ను జత చేశారు. టాటా పంచ్ ప్యూర్ ఐసీఎన్ జీ సుమారు 26.99 కిలోమీటర్ల మైలేజీ ఇస్తుంది.

**తక్కువ ఖర్చు**

సాధారణంగా పెట్రోలు, డీజిల్ తో కార్లు నడుస్తాయి. ఇటీవల ఎలక్ట్రిక్ కార్లకు కూడా డిమాండ్ పెరిగింది. అయితే పెట్రోలు, డీజిల్ ధరలు మండిపోతుండడంతో మధ్యతరగతి ప్రజలకు కారు నిర్వహణ భారంగా మారింది. ఈ నేపథ్యంలో సీఎన్ జీ వాహనాలు మంచి ప్రత్యామ్నాయంగా మారాయి. పెట్రోలు, డీజిల్ తో పోల్చితే సీఎన్ జీ ఖర్చు తక్కువ. అలాగే ఎక్కువ మైలేజీని అందిస్తాయి. పర్యావరణానికి కూడా ఏమాత్రం నష్టం కలిగించవు. ఈ నేపథ్యంలో సీఎన్ జీ వాహనాలను కొనుగోలు చేయడానికి ప్రజలు ఇష్టపడుతున్నారు.

## కొండ ప్రాంతాలకు కారులో వెళుతున్నారా..? ఈ చిట్కాలు పాటించడం మస్ట్..!



వివిధ ప్రాంతాలలో పర్యటించి, అక్కడి ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదించడానికి చాలా మంది ఇష్టపడతారు. కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి కారులో దూర ప్రాంతాలకు వెళ్లాలని కోరుకుంటారు. నేటి ఆధునిక జీవిన విధానంలో ఒత్తిడి నుంచి ఉపశమనానికి ఇలాంటి యాత్రలు ఎంతో ఉపయోగపడతాయి. సాధారణంగా ఎత్తయిన ప్రదేశాలు, కొండలు, గుట్టలు, మెలికలు తిరిగే రహదారులపై ప్రయాణం చాలా బాగుంటుంది. అయితే మైదానాల్లో కారును నడపటానికి, కొండల్లో డ్రైవింగ్ చేయడానికి మధ్య చాలా తేడా ఉంటుంది. కొండల్లో కారు నడిపేటప్పుడు కొన్ని సవాళ్లు ఎదురవుతాయి. వాటితో అప్రమత్తంగా ఉండకపోతే పెను ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో డ్రైవింగ్ చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలుసుకుందాం.

**లైట్లు, హారన్**

కొండల్లో కారులో నడిపేటప్పుడు హారన్, హెడ్ లైట్లు తప్పనిసరిగా వినియోగించాలి. ముఖ్యంగా హెయిర్ పిన్ బెండ్, బ్లైండ్ కర్వ్ సమీపించేటప్పుడు హారన్ కొట్టాలి. దాని వల్ల ఎదురుగా వచ్చే ఇతర వాహనాలను అప్రమత్తం చేయవచ్చు. అలాగే కొండల్లో పొగమంచు ఎక్కువగా ఉండడం వల్ల దారి స్పష్టంగా కనిపించదు. ఈ సమయంలో హెడ్ లైట్లు, ఫాగ్ లైట్లు వేయడం వల్ల ఎదురుగా వచ్చే వాహనాలతో ఎలాంటి ఇబ్బంది ఉండదు.

**ఒత్తిడి**

మీరు చిన్నకారు, లేదా పాత కారులో వెళుతున్నప్పుడు ఇంజిన్ పై ఎక్కువ ఒత్తిడి పెంచకూడదు. ఓవర్ లోడుతో ప్రయాణించడం వల్ల కూడా ఇబ్బంది కలుగుతుంది. ఇంజిన్ నుంచి బ్యాటరీకి శక్తి వస్తుంది. కారులో బ్యాటరీ ద్వారా పనిచేసే ఉపకరణాలను వినియోగించడం వల్ల బ్యాటరీపై, చివరకు ఇంజిన్ పై ఒత్తిడి పడుతుంది. ఇలాంటి సమయంలో కారులోని ఏసీని ఆఫ్ చేయడం మంచిది.

**బంగారం ప్రియులకు షాక్.. మళ్లీ పెరుగుతున్న ధరలు..**

**తులం ఎంత ఉందంటే**

**ఓవర్ టేక్**

కొండలు, ఎత్తయిన ప్రదేశాల్లో రోడ్లపై ప్రయాణం చేసేటప్పుడు ముందు వాహనాలను ఓవర్ టేక్ చేయడానికి ప్రయత్నించకూడదు. దానివల్ల ఎదుట వచ్చే వాహనాలతో పాటు మీకు కూడా ప్రమాదం జరగొచ్చు. కొండలపై ఎత్తయిన రోడ్లకు పక్కనే లోతయిన ప్రదేశాలు ఉంటాయి. ముందు వాహనాన్ని ఓవర్ టేక్ సమయంలో ఏమాత్రం తేడా వచ్చినా పల్లపు ప్రాంతాల్లోకి కారు బోల్తా పడే ప్రమాదం ఉంది.

**గేర్ల వినియోగం**

కారును డ్రైవింగ్ చేసేటప్పుడు గేర్లను సక్రమంగా వినియోగించడం చాలా అవసరం. లేకపోతే నియంత్రణ చాలా కష్టమవుతుంది. ఉదాహరణకు మొదటి గేర్ లో ఎత్తుకు వెళితే, అదే గేర్ లో పల్లపు ప్రాంతానికి రావాలి.

**ఇంజిన్ బ్రేకింగ్**

కొండలపై ఎత్తయిన ప్రాంతాల నుంచి కిందకు వెళ్లినప్పుడు ఇంజిన్ బ్రేకింగ్ ఇంజిన్ బ్రేకింగ్ వినియోగించడం ఉపయోగంగా ఉంటుంది. బ్రేక్ పెడల్ వాడితే బ్రేక్ ప్యాడ్లు త్వరగా వేడెక్కుతాయి. దీని వల్ల ఒక్కోసారి బ్రేకులు పనిచేయకపోవచ్చు. ఇంజిన్ బ్రేకింగ్ వల్ల అలాంటి ఇబ్బందులు ఉండవు.

## భారీ తగ్గింపు ధరకే బెస్ట్ ఎలక్ట్రిక్ స్కూటర్..అసలైన ఆఫర్ ఇదే.!

ప్రస్తుతం మన దేశంలో ఎలక్ట్రిక్ స్కూటర్ల హవా నడుస్తోంది. ఎక్కడ చూసినా ఇ- స్కూటర్లు, ఇ- బైక్‌లు పరుగులు పెడుతున్నాయి. పల్లెల నుంచి పట్టణాల వరకూ వీటి వినియోగం పెరిగింది. ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలను కొనుగోలు చేయడానికి ప్రజలు ఎంతో ఆసక్తి చూపుతున్నారు. ప్రముఖ కంపెనీలన్నీ ఇ-విభాగంలో ద్విచక్ర వాహనాలను విడుదల చేస్తున్నాయి. మారుతున్న కాలానికి అనుగుణంగా ఈవీ స్కూటర్స్‌లో అనేక ఫీచర్లను ప్రవేశపెడుతున్నాయి. ఈ నేపథ్యంలో టీవీఎస్ కూడా తన ఎలక్ట్రిక్ వాహనాలను విస్తరించుకుంటూ పోతోంది. మార్కెట్‌లో తన స్థానాన్ని మరింత పదిలం చేసుకోవడానికి కృషి చేస్తోంది. ముఖ్యంగా తన ఐక్యూబ్ పోర్టుపోలియోను విస్తరించుకుంటూ పోతోంది. దానిలో కొత్త వేరియంట్లను విడుదల చేస్తోంది. అలాగే ధరలను తగ్గించి కొనుగోలుదారులకు మరింత అందుబాటులోకి తీసుకువస్తోంది. ప్రయాణ అవసరాల కోసం ఎలక్ట్రిక్ స్కూటర్‌ను కొనుగోలు చేయాలనుకుంటున్నారా, అందుబాటు ధరలో ఉండే స్కూటర్ కోసం ఎదురు చూస్తున్నారా, ఏమైనా తగ్గింపు లభిస్తే బాగుంటుందని భావిస్తున్నారా.. అయితే మీ నిరీక్షణకు తెర దింపేయ్యండి. వెంటనే స్కూటర్ కొనుగోలుకు ముహూర్తం పెట్టేసుకోండి. ఎందుకంటే ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ టీవీఎస్ తన ఐక్యూబ్ ఎలక్ట్రిక్ స్కూటర్లపై భారీ తగ్గింపును ప్రకటించింది. అత్యంత తక్కువ ధరకు బెస్ట్ బ్రాండ్ ఈవీ కొనుగోలు చేయాలనుకునేవారికి ఇదే మంచి అవకాశం. ఈ నేపథ్యంలో ఐక్యూబ్‌పై అందిస్తున్న తగ్గింపు ధరలను తెలుసుకుందాం. టీవీఎస్ ఐక్యూబ్ స్కూటర్‌కు మన దేశంలో మంచి డిమాండ్ ఉంది. ప్రముఖ బ్రాండ్ కావడంతో విక్రయాలు జోరుగా సాగుతున్నాయి ఈ ఎలక్ట్రిక్ స్కూటర్ ఐదు వేర్వేరు ట్రిమ్ లెవెల్స్‌లో అందుబాటులో ఉంది. 2.2 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ తో వచ్చే స్కూటర్‌ను బేసిక్ వేరియంట్ అంటారు. అయితే దీని ధరలో కంపెనీ ఎలాంటి మార్పు చేయలేదు. 3.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్‌తో వస్తున్న ఐక్యూబ్ ఐ వేరియంట్ ధర రూ.1.56 లక్షల నుంచి రూ.1.40 లక్షలకు తగ్గింది. 3.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ కలిగిన ఐక్యూబ్ ఎస్‌టీ వేరియంట్ రూ.1.50 లక్షలకు అందుబాటులోకి వచ్చింది. గతంలో రూ.1.65 లక్షలు ఉండేది. ఐక్యూబ్ ఎస్‌టీ (5.3 కేడబ్ల్యూహెచ్) వేరియంట్ బ్యాటరీ సామర్థ్యం పెరిగింది. గతంలో 5.1 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ఉండేది. అలాగే ధర రూ.1.85 లక్షల నుంచి రూ.1.59 లక్షలకు తగ్గింది. సింగిల్ చార్జింగ్‌పై సుమారు 212 కిలోమీటర్లు పరుగులు తీస్తుంది. పైన తెలిపినవన్నీ ఎక్స్ షోరూమ్ ధరలు. ఎలక్ట్రిక్ వెహికల్స్‌పై రాష్ట్ర ప్రభుత్వాల ఇచ్చే సబ్సిడీ కారణగా వివిధ నగరాల్లో ధరలు మారే అవకాశం ఉంది.



# వైన్ షాపుల్లో చోరీకి పాల్పడిన ఆరుగురు అరెస్ట్



**భైంసా, (తెలంగాణ చరిత్ర,) అక్టోబర్ 11:** ముధోల్,తానూర్ మండల కేంద్రాలలోని వైన్ షాపులలో చోరీలకు పాల్పడ్డ ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ తెలిపారు,శనివారం భైంసా పట్టణంలోని ఎస్‌డీపీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ వివరాలు వెల్లడించారు, నిందితులు నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం తాడ్ బిలోలీ గ్రామానికి చెందినవారుగా గుర్తించారు, వీరు ముధోల్ కేంద్రంలోని రాజరాజేశ్వరి వైన్ షాప్‌లో రూ,2.50 లక్షలు, తానూర్ కేంద్రంలోని శ్రీలక్ష్మి వైన్ షాపులో దాదాపు రూ, 80 వేలు చోరీ చేశారని ఏఎస్పీ పేర్కొన్నారు, అంతేకాకుండా, వైన్ షాపుల్లోని మద్యం బాటిళ్లను కూడా తీసుకెళ్లి రెంజల్ మండలంలోని బెల్ట్ షాపులలో విక్రయించారని తెలిపారు,ముధోల్, తానూర్ ఎస్ హెచ్ ఓలు టెక్నికల్ ఎవిడెన్స్ (సాంకేతిక ఆధారాల) సహాయంతో దుండగులను పట్టుకున్నారన్నారు, చోరీకి పాల్పడేటప్పుడు దుండగులు దుకాణాల్లోని సీసీటీవీ కెమెరాలను గమనించి, ఆ ఆధారాలు దొరకకుండా ఉండేందుకు డివిఆర్లను దొంగిలించి బాసర గోదావరి నదిలో పడేసినట్లు తెలిపారు, కేసును చాకచక్యంగా ఛేదించిన ముధోల్,తానూర్ పోలీసులను జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ అభినందించారు, ఈ సమావేశంలో ముధోల్ సీఐ జి. మల్లేష్, ఎస్ఐ బిట్ల పెర్సిస్, తానూర్ ఎస్ఐ షేక్ జుబేర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్యుల మాస వర్గ శిక్షణ విజయవంతంగా









**భైంసా (తెలంగాణ చరిత్ర,) అక్టోబర్ 11:** నిర్మల్ జిల్లా ఆచార్యుల నిరంతర శిక్షణ మాస వర్గం శనివారం భైంసా కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశు మందిరం, కిసాన్ గల్లి పాఠశాలలో ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో మొత్తం 159 మంది మాతాజీలు, ఆచార్యులు పాల్గొన్నారు. శిక్షణా కార్యక్రమంలో బోధన పద్ధతులు, ప్రశ్న పత్రాల తయారీ, డిజిటల్ తరగతుల నిర్వహణ, కృత్య ఆధారిత బోధన పద్ధతులు వంటి అంశాలపై ఆచార్యులకు వివరణాత్మక శిక్షణ ఇవ్వబడింది.భౌద్ధిక్ కాలంలో మాస గీతాలు, ప్రార్థన, భోజన మంత్రం, సమత, యోగాచాప్, కోలాటం, చెక్క భజన, ఆటలు వంటి కార్యక్రమాలు ఉత్సాహంగా నిర్వహించారు.ఉదయం ప్రార్థనతో ప్రారంభమైన ఈ మాస వర్గం సాయంత్రం సమారోప్ కార్యక్రమంతో ముగిసింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా,సరికొండ దామోదర్ అదిలాబాద్ విభాగ్ అధ్యక్షులు, కాళీమహంతి వేణుమాధవ్ అదిలాబాద్ విభాగ్ శైక్షణిక్ ప్రముఖ్,పురస్తు గోపాల్ కిషన్ నిర్మల్ జిల్లా కార్యదర్శి,సాధుల కృష్ణదాస్ గారు కిసాన్ గల్లి పాఠశాల సమితి అధ్యక్షులు,డా. నాగేష్ నిర్మల్ జిల్లా సభ్యులు,కుంట కాశీనాథ్ కిసాన్ గల్లి పాఠశాల అధ్యక్షులు,పాల్గొని ఆచార్యులను అభినందించారు.

# వివాహిత అదృశ్యంపై మిస్సింగ్ కేసు



**ములకలపల్లి (తెలంగాణ చరిత్ర) అక్టోబర్ 11 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం ముత్యాలంపాడు గ్రామానికి చెందిన పోడియం కాంచన భర్త ప్రసాద్, వయసు 35 సంవత్సరంలు ,కులం :ఎస్టి కోయ, ఆమె మిస్సయిన తేదీ 16 /9/ 2025న ఉదయం 9 గంటలకు హాస్పిటల్ కి వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి తిరిగి ఈరోజు వరకు రాకపోవడంతో ఈరోజు వరకు వెతికి ఆమె భర్త పొడియం ప్రసాద్ దరఖాస్తు ఇవ్వడంతో మిస్సింగ్ కేస్ ములకలపల్లి పిఎస్ లో నమోదు చేయడం జరిగింది. ములకలపల్లి ఎస్సై మధు ప్రసాద్ తెలిపారు.

## దళిత చీఫ్ జస్టిస్ గవాయి పై

# దాడిని ఖండిస్తున్నా దళిత రత్న



**వరంగల్ అర్బన్ ప్రతినిధి (తెలంగాణ చరిత్ర,) అక్టోబర్ 11:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయి పై ఆర్ ఎస్ ఎస్ కు చెందిన న్యాయవాది రాకేష్ కిషోర్ చేసిన దాడి అమానుషమని, దేశ ప్రజాస్వామ్యానికి మచ్చ అని తెలంగాణ దళిత రిజర్వేషన్ పోరాట సమితి , రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దళితరత్న వక్కల కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఒక ప్రకటనలో వారు మాట్లాడుతూ, సనాతన హిందూ ధర్మం పేరుతో మతోన్మాద అడ్వకేట్ రాకేష్ కిషోర్ సుప్రీంకోర్టు ప్రాంగణంలోనే సిజెఐ గవాయి పై పాదరక్ష విసరడం అత్యంత దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది కేవలం వ్యక్తిగత దాడి కాదని, రాజ్యాంగ పునాదులపై జరిగిన దాడి అని తెలిపారు. రాజ్యాంగ విలువలను కాపాడడానికి సుప్రీంకోర్టు ఈ ఘటనను సుమోటోగా తీసుకొని దాడికి పాల్పడిన అడ్వకేట్ ను తక్షణమే అరెస్టు చేసి దాడి వెనుకుని శక్తులను గుర్తించి కఠినంగా శిక్షించాలని వక్కల కుమార్ డిమాండ్ చేశారు.

# సాబీర్ పాషా సమక్షంలో సిపిఐలో 40 కుటుంబాలు చేరిక

ఆదివాసీలకు ఎర్రజెండానే అండ

పేద కుటుంబాల సంక్షేమమే సిపిఐ అజెండా

సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



**లక్ష్మీదేవిపల్లి/ కొత్తగూడెం (తెలంగాణ చరిత్ర,) అక్టోబర్ 11:** లక్ష్మీదేవిపల్లి మండలం ఉమ్మడి బంగారుచెలక జిపి పరిధిలోని లక్ష్మి పురం గ్రామపంచాయతీ పరిధిలోని పలుగ్రామాల నుంచి 40కుటుంబాలవారు శుక్రవారం రాత్రి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సమక్షంలో సిపిఐలో చేరారు. ఆర్లగండి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో లక్ష్మీపురం పంచాయతి మాజీ సర్పంచ్ వర్ష వసంత్, మాజీ ఉప సర్పంచి బాడిశ మోహనరావు, గ్రామపెద్దలు శంకర్, తాటి రాంబాబు, గోపాల్, సూర్య ప్రకాష్, నరేష్ తదితరులకు ఎర్ర కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జరిగిన సమావేశంలో సాబీర్ పాషా మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీలో నివసిస్తున్న ఆదివాసీ కుటుంబాలకు సిపిఐలో అండ అని, వారికి అండగా నిలబడి సమస్యల పరిస్కారంకోసం కృషి చేస్తుంది ఎర్ర జెండానేని అన్నారు. సిపిఐ పట్టణాలకే పరిమితమై ఉండదని, పేదలు ఏ మారుమూల నివసించిన వారి సంక్షేమ భాధ్యతను సిపిఐ మోస్తుందన్నారు. పేదకుటుంబాల సంక్షంకోసమే సిపిఐ పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఏజెన్సీ గ్రామాలపై ప్రేత్యేక ధ్రుష్టి సారించి అభివృద్ధికి బాటలు వేస్తున్నారని, గత నాయకులు మారుమూల పల్లెలను పట్టించుకోకుండా మొకం చాటేసిన పరిస్థితులను గుర్తించిన ఏజెన్సీ ప్రజలు సిపిఐ వైపు ఆకర్షితులవుతున్నారన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి దీటి లక్ష్మీపతి, మండల నాయకులు దార శ్రీనివాసరావు, కంటెం సత్యనారాయణ, జోగా రామయ్య, పారిపర్తి రాజు, జోగ రాజబాబు, రామస్వామి, పుల్లయ్య, కార్తీక్, నవీన్, మోహన్ ముత్తయ్య, రాజు, చంద్రం తదితరులు పాల్గొన్నారు. ఇ

# మంత్రులు ఉత్తమ్, సీతక్క తో కలిసి ఎమ్మెల్యే దొంతి ని పరామర్శించిన కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



**(వరంగల్ (తెలంగాణ చరిత్ర,) అక్టోబర్ 11:** నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి తల్లి గారైన దొంతి కాంతమ్మ గారు ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఈరోజు వారి హన్మకొండ నివాసంలో మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి గారు, సీతక్క గారు, ఎంపీలు, ఎమ్మెల్సీలు,ఎమ్మెల్యేలతో కలిసి వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి గారు పరామర్శించారు. అనంతరం దొంతి మాధవ రెడ్డి నివాసంలో బనకచర్ల కాలేశ్వరం ప్రాజెక్టు గురించి పత్రికా విలేఖరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు కార్పొరేషన్ చైర్మన్లు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ రాష్ట్ర జిల్లా మండల డివిజన్ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# చలికాలంలో మీ ఇమ్యూనిటీ పవర్‌ను ఇలా పెంచుకోండి ఇంట్లోనే చ్యవన్ ప్రాశ్‌ను ఇలా తయారు చేయండి



చిన్నతనంలో చాలా మంది చ్యవన్‌ప్రాశ్ లేహ్యాన్ని తినే ఉంటారు. ఈ రోజుల్లో చాలా మంది దీన్ని తినడం లేదు కానీ ఇమ్యూనిటీని పెంచడంలో ఇది అద్భుతంగా పనిచేస్తుంది. మార్కెట్‌లో మనకు పలు రకాల కంపెనీలకు చెందిన చ్యవన్ ప్రాశ్‌లు అందుబాటులో ఉన్నాయి. అయితే మార్కెట్‌లో ఉన్న చ్యవన్ ప్రాశ్‌లు వద్దనుకుంటే మీరు ఇంట్లోనే సులభంగా దీన్ని తయారు చేసుకోవచ్చు. ఇందులో అనేక రకాల ఆయుర్వేద మూలికలు కలుస్తాయి. దీన్ని రోజూ తింటే శరీర రోగ నిరోధక శక్తి పెరగడంతోపాటు అనేక లాభాలు కలుగుతాయి. ఇక చ్యవన్ ప్రాశ్ లేహ్యాన్ని ఎలా తయారు చేయాలి, దీని తయారీకి కావల్సిన పదార్థాలు ఏమిటి.. అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.

చ్యవన్ ప్రాశ్ ప్రధాన ఉద్దేశం ఇదే..

అనేక రకల ఆయుర్వేద మూలికలను వేసి తయారు చేసే చ్యవన్ ప్రాశ్ అనేక బ్యాక్టీరియా, వైరల్ ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తుంది. చ్యవన్ అంటే ఒక ముని పేరు. ప్రాశ్ అంటే ప్రత్యేకమైన ఆహారం అని అర్థం. చ్యవన్ అనే ముని దీన్ని తయారు చేసినందున దీనికి చ్యవన్ ప్రాశ్ అనే పేరు వచ్చింది. చ్యవన్ ప్రాశ్‌ను చలికాలంలో కచ్చితంగా తీసుకోవాల్సి ఉంటుంది. దీంతో అనేక ఆరోగ్య సమస్యల నుంచి బయట పడవచ్చు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు చ్యవన్ ప్రాశ్‌ను ఎవరైనా సరే తినవచ్చు. చ్యవన్ ప్రాశ్ ప్రధాన ఉద్దేశం రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేయడమే. దీంతో శరీర సహజసిద్ధమైన శక్తి ఉత్తేజితం అవుతుంది. శరీరం ఎర్ర రక్త, తెల్ల రక్త కణాలను మరింత సమర్థవంతంగా ఉత్పత్తి చేసుకుంటుంది. అలాగే చ్యవన్ ప్రాశ్‌ను తినడం వల్ల గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే శ్లేష్మం పోతుంది. దీంతో శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. కనుక చలికాలంలో చ్యవన్ ప్రాశ్‌ను తప్పనిసరిగా తినాల్సి ఉంటుంది.

కావల్సిన పదార్థాలు..

చ్యవన్ ప్రాశ్ లేహ్యం తయారీకి గాను కంపెనీలు పొటాషియం సార్బేట్‌ను ఉపయోగిస్తాయి. ఇది ఒక ప్రిజర్వేటివ్. కానీ మనం ఇంట్లో తయారు చేసే చ్యవన్‌ప్రాశ్‌కు ఇది అవసరం లేదు. మనకు కావల్సినప్పుడు చ్యవన్ ప్రాశ్‌ను తయారు చేసుకుని వాడవచ్చు. చ్యవన్ ప్రాశ్ తయారీకి గాను తురమిన బెల్లం వాడాల్సి ఉంటుంది. అలాగే తేనె, ఇతర ఆయుర్వేద మూలికలు కూడా ఇందుకు అవసరం అవుతాయి. చ్యవన్ ప్రాశ్‌ను తయారు చేసేందుకు ఉసిరికాయలు 750 గ్రాములు, చక్కెర 750 గ్రాములు, తేనె 85 గ్రాములు, వెన్న పావు కిలో, నువ్వుల నూనె 75 ఎంఎల్, యాలకులు 25 గ్రాములు, త్రిఫల చూర్ణం 12 గ్రాములు, గుడుచి సత్వ 12 గ్రాములు, వంశలోచన్ 12 గ్రాములు, చందనం 10 గ్రాములు, పిప్పళ్లు 10 గ్రాములు, అల్లం (పొడి) 10 గ్రాములు, దశమూలం 5 గ్రాములు, బిర్యానీ ఆకులు 5 గ్రాములు, జాజికాయ 5 గ్రాములు, లవంగాలు 5 గ్రాములు, చైనీస్ దాల్చిన చెక్క 5 గ్రాములు, మిరియాలు 5 గ్రాములు, ప్రవాల భస్మం 2.5 గ్రాములు, మృగశృగ భస్మం 2.5 గ్రాములు, నాగకేసరం 2.5 గ్రాములు కావల్సి ఉంటుంది.

ఎలా తయారు చేయాలి..?

అన్ని పదార్థాలకు చెందిన పొడులను కలిపి ఒక గాజు పాత్రలో వేసి పక్కన పెట్టాలి. ఉసిరికాయలను బాగా కడిగి పొడిగా అయ్యే వరకు ఉంచాలి. ఉసిరికాయల్లోంచి గింజలను తీసేయాలి. ఉసిరికాయలను కుక్కర్‌లో వేసి 2 విజిల్స్ వచ్చే వరకు ఉడికించాలి. తరువాత వాటిని పేస్ట్‌లా చేసి పక్కన పెట్టాలి. అనంతరం నాన్‌స్టిక్ పాన్ తీసుకుని అందులో వెన్న, నూనె, చక్కెర వేయాలి. అందులో ముందు సిద్ధం చేసుకున్న ఉసిరికాయ పేస్ట్‌ను వేసి బాగా కలపాలి. తరువాత స్టవ్‌ను చిన్న మంటపై పెట్టి ఉడికించాలి. దీంతో అందులో ఉన్న తేమ అంతా బయటకు పోతుంది. తరువాత ముందుగా సిద్ధం చేసి పెట్టుకున్న పొడులను వేసి బాగా కలపాలి. తరువాత స్టవ్ ఆఫ్ చేసి మిశ్రమం బాగా చల్లగా అయ్యే వరకు ఉంచాలి. అనంతరం ఆర్గానిక్ తేనె వేసి బాగా కలపాలి. తరువాత ఈ మిశ్రమాన్ని పొడిగా ఉండే గ్లాస్ బాటిల్‌లోకి తీసుకోవాలి. దీంతో చ్యవన్ ప్రాశ్ రెడీ అయినట్లే. దీన్ని మీరు కావల్సినప్పుడు తినవచ్చు. పెద్దలు దీన్ని రోజుకు ఒక టీస్పూన్ తినవచ్చు. పిల్లలకు అర టీస్పూన్ నుంచి పావు టీస్పూన్ సరిపోతుంది. ఎక్కువగా తింటే వేడి చేస్తుంది. ఇక చ్యవన్ ప్రాశ్‌ను తినడం వల్ల శరీరంలో వేడి పుడుతుంది కనుక దీన్ని కేవలం చలికాలంలోనే తినాలి. ఎండాకాలంలో తినకూడదు. ఇలా ఇంట్లోనే మీరు చ్యవన్ ప్రాశ్‌ను తయారు చేసి వాడవచ్చు.

# నరకాసురవద కార్యక్రమానికి ప్రభుత్వం నుండి అన్ని ఏర్పాట్లు చేస్తాం-కొండా సురేఖ దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి.





**(తెలంగాణ చరిత్ర,) అక్టోబర్ 11:** దీపావళి పండుగ సందర్భంగా జరుగు నరకాసుర వధ ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుటకు ప్రభుత్వం నుండి అన్ని విధాల ఏర్పాటు చేయిస్తానని దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి శ్రీమతి కొండ సురేఖ అన్నారు. ఈ సందర్భంగా శనివారం రోజున నరకాసుర వద ఉత్సవ కమిటీ అధ్యక్షులు మరుపల్ల రవి ఆధ్వర్యంలో హైదరాబాదులో మంత్రి స్వగృహంలో ఉత్సవాల సందర్భంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఆనందం కలిగించడానికి తగు ఏర్పాట్ల విషయంపై వినతిపత్రం ఇచ్చి 19వ తారీఖున జరుగు ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని శాలువా కప్పి పూల మొక్కను అందజేసి ఆహ్వాన పత్రమును అందజేశారు . ఉర్సు గుట్ట వద్ద జరుగు ఉత్సవాల సందర్భంగా ఏర్పాట్ల విషయంపై జిల్లా కలెక్టర్ గారికి శాంతి భద్రతల పరిరక్షణ కొరకు పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాట్లకు కమిషనర్ ఆఫ్ పోలీస్ (సి పి ) తెలియపరుస్తానని మంత్రి కొండ సురేఖ తెలిపినారు. వినతి పత్రం ఇచ్చి ఆహ్వానించిన వారిలో నరకాసురవద ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల రవి కోశాధికారి మరుపల్ల గౌతమ్ ఉపాధ్యక్షులు ఆవునూరి రామ్మూర్తి దూడ బాల కొమురెల్లి సహాయ కార్యదర్శి వనం కుమార్ శెట్టి మోహన్ కార్యనిర్వాహక కార్యదర్శులు అన్న కుమారస్వామి తౌటం నరసింహ ఆర్గనైజర్ ఆవునూరి ఐలేశం సభ్యులు మరుపల్ల శివ గౌడ రాము కాటం సతీష్ ద్రౌపతి సురేష్ ఉన్నారు.

# ఎన్ హెచ్ ఆర్ సి ఆధ్వర్యంలో ఘనంగా అయిలినేని శ్రీనివాస్ రావు జన్మదిన వేడుకలు

కేకు కట్ చేస్తున్న ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్



**వరంగల్ అర్బన్ ప్రతినిధి (తెలంగాణ చరిత్ర,) అక్టోబర్ 11:** వరంగల్ జిల్లా, నర్సంపేట పట్టణంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ వ్యవస్థాపకులు, జాతీయ చైర్మన్ శ్రీ అయిలినేని శ్రీనివాస్ రావు జన్మదిన వేడుకలను శుక్రవారం జిల్లా కౌన్సిల్ మెంబర్లు గుండు బాబ్జీ, మద్దెల శ్యామ్ కుమార్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మరియు వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ హాజరై సభ్యుల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్, జిల్లా జనరల్ సెక్రటరీ చెన్నూరి రవి, జిల్లా కౌన్సిల్ మెంబర్లు గుండు బాబ్జీ, మద్దెల శ్యామ్ కుమార్, నర్సంపేట డివిజన్ సెక్రటరీ కడారి సురేష్, నర్సంపేట పట్టణ వైస్ చైర్మన్ నూనె రంజిత్ కుమార్, నర్సంపేట మండల కౌన్సిల్ మెంబర్స్ మారపాక రమేష్, వంగలపూడి శ్రీనివాస్ లు అయిలినేని శ్రీనివాస్ రావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలి డీ ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు



**వరంగల్ జిల్లా (తెలంగాణ చరిత్ర,) అక్టోబర్ 11:** ఎం.జీ.ఎం.పి.పి యూనిట్ ను డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్.బీ.సాంబశివరావు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్.బి. సాంబశివరావు మాట్లాడుతూ..అప్పుడే పుట్టిన శిశువు నుంచి 5 సంవత్సరాలలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఎంజీఎం హాస్పిటల్ (పి.పి యూనిట్) పనిచేస్తున్న సిబ్బందికి తెలియ చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా స్టేట్ అబ్జర్వర్ మాట్లాడుతూ.. రేపు ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.. వరంగల్ పట్టణంలోని ఎం.జీ.ఎం పీపీ యూనిట్లో లో పోలియో చుక్కలు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వేస్తామన్నారు. అలాగే పీపీ యూనిట్ పరిధిలో 11 చోట్ల పల్స్ పోలియో కార్యక్రమంలో నిర్వహిస్తున్నట్టు సూపర్వైజర్ నర్మదా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్టేట్ అబ్జర్వర్ ప్రసాద్, అశోక్ వరంగల్ ఈ విన్ మేనేజర్ రవీందర్ , ఎం.జి.ఎం పీపీ యూనిట్ నర్సింగ్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి, ఏ.ఎన్.ఎం.లు రాజ సులోచన, కోమల , లక్ష్మీబాయి , రామ రాజేష్ ఖన్నా మరియు తదితరులు పాల్గొన్నారు...

# కుప్పకూలిన స్టాక్ మార్కెట్‌లు సెన్సెక్స్, నిఫ్టీ భారీగా పతనం

దేశీయ స్టాక్ మార్కెట్లు ఇవాళ ట్రేడింగ్ ప్రారంభంలోనే కుప్పకూలాయి. వరుసగా నాలుగోరోజు మార్కెట్‌లు నష్టపోయాయి. అన్ని సెక్టార్లలో అమ్మకాల ఒత్తిడితో సెన్సెక్స్ నిఫ్టీ 50 భారీగా పతనమయ్యాయి. బీఎస్ఈ సూచీ సెన్సెక్స్ 800 పాయింట్లకుపైగా క్షీణించి 76,500కు పడిపోయింది. ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ కూడా 23,172 పాయింట్లకు దిగి వచ్చింది. మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ సెగ్మెంట్లు తీవ్ర అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కోవడంతో సూచీలపై ప్రతికూల ప్రభావం పడింది. బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ విలువ 5 నిమిషాల్లోనే రూ.5 లక్షల కోట్లు ఆవిరై రూ.430 లక్షల కోట్ల నుంచి రూ.425 లక్షల కోట్లకు పడిపోయింది. గత నాలుగు సెషన్లలో చూస్తే ఇన్వెస్టర్ల సంపద ఏకంగా రూ.17 లక్షల కోట్లు ఆవిరైంది. ఇవాళ స్టాక్ మార్కెట్ల భారీ నష్టాలకు కొన్ని ముఖ్యమైన కారణాలున్నాయని నిపుణులు చెబుతున్నారు.


**అవేంటంటే..**

**చమురు ధరలు..**

అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు గత మూడు నెలల్లోనే గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. అమెరికా ఆంక్షలు రష్యా చమురు సరఫరాపై ప్రభావం చూపే అవకాశం ఉందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. భారత్, చైనా దేశాలకు రష్యా అధిక చమురును సరఫరా చేస్తోంది. రష్యా లక్ష్యంగా జో బైడెన్ చమురు, గ్యాస్ సరఫరాపై ఆంక్షలు విధించారు.

**రూపాయి పతనం**

అమెరికా డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ ఆల్ టైమ్ కనిష్టస్థాయికి అంటే రూ.86.27 కు పడిపోయింది. ముడి చమురు ధరలు పెరగడం, డాలర్ బలపడటం మార్కెట్లపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతోంది.




**ట్రంప్ విధానాలపై అనిశ్చితి**

అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ జనవరి 20న బాధ్యతలు చేపట్టనున్నారు. భారత్, చైనా సహా ఇతర దేశాలు లక్ష్యంగా ఆయన టారిఫ్‌లు విధించే అవకాశం ఉందని ఆందోళనలు ఉన్నాయి. అయితే ఇది కచ్చితంగా జరుగుతుందని చెప్పే పరిస్థితి లేదు. ఒకవేళ టారిఫ్‌లు పెంచితే మాత్రం ఆసియా ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం తప్పదు. ఫారెన్ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు 2025లో జనవరి 10వ తేదీవరకే రూ.21,350 కోట్ల విలువచేసే షేర్లను విక్రయించారు. డిసెంబర్‌లో రూ.16,982 కోట్లతో పోల్చితే అధికంగా విక్రయాలు జరిపారు. అక్టోబర్ నుంచి వారు వరుసగా విక్రయాలు జరుపుతూనే ఉన్నారు.

# స్టాక్ మార్కెట్లు క్రాష్
## రూ.14లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి



దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాలతో ముగిశాయి. బీఎస్ఈ -30 ఇండెక్స్ సెన్సెక్స్, ఎన్ఎస్ఈ-50 సూచీ నిఫ్టీ ఒక శాతానికి పైగా పతనం అయ్యాయి. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 1031.61 పాయింట్ల (1.35 శాతం) నష్టంతో 76,347.26 పాయింట్ల వద్ద ముగిసింది. ఇంట్రాడే ట్రేడింగ్‌లో 77,128.35 పాయింట్ల గరిష్టం నుంచి 76,249.72 పాయింట్ల కనిష్టానికి పడిపోయింది. మరోవైపు ఎన్ఎస్ఈ-50 సూచీ నిఫ్టీ 345.55 పాయింట్లు (1.47 శాతం) నష్టంతో 23,085.95 పాయింట్ల వద్ద ముగిసింది. అంతర్గత ట్రేడింగ్‌లో 23,340.95 పాయింట్ల గరిష్టానికి, 23,047.25 పాయింట్ల కనిష్టానికి పడిపోయింది. ఎన్ఎస్ఈ-50లో 46 స్టాక్స్ నష్టపోయాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్, ట్రెంట్, బీపీసీఎల్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, భారత్ ఎలక్ట్రానిక్స్ నష్టపోయాయి. మరోవైపు యాక్సిస్ బ్యాంక్, టీసీఎస్, హిందూస్థాన్ యూనీ లివర్, ఇండస్ఇండ్ బ్యాంకు సహా నాలుగు స్టాక్స్ 0.78 శాతం వరకూ లాభ పడ్డాయి.

## 26 శాతం ప్రీమియంతో స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ లిస్టింగ్




స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ సంస్థ ఐపీఓ జారీ ధరతో పోలిస్తే దాదాపు 26 శాతం ప్రీమియంతో దేశీయ స్టాక్ మార్కెట్లలో లిస్టయింది. స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ సంస్థ ఐపీఓలో షేర్ జారీ ధర రూ.140 కాగా, ఇష్యూ ప్రైస్‌పై 25.71 శాతం ప్రీమియంతో రూ.176లకు బీఎస్ఈలో లిస్టయింది. తదుపరి 29.78 శాతం వృద్ధితో రూ.181.70 లకు పుంజుకుంది. మరోవైపు ఎన్ఎస్ఈలో 22.85శాతం వృద్ధి చెంది రూ.172లకు చేరుకుంది. తద్వారా సంస్థ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.3,541.97 కోట్లకు చేరుకుంది. స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ సంస్థ ఐపీఓలో 182.57రెట్లు సబ్ స్క్రిప్షన్ అయింది. రూ.133-140 షేర్ ధరపై సంస్థ రూ.410.05 కోట్ల నిధుల సేకరణకు ఐపీఓకు వెళ్లింది. తాజా షేర్ల జారీ ద్వారా రూ.210 కోట్లు, ప్రమోటర్ల వాటాలను ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) ద్వారా విక్రయిస్తామని సెబీకి సమర్పించిన రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (ఆర్‌హెచ్‌పీ)లో ఇంతకు ముందే స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ తెలిపింది.

## నేలచూపులు మరింత క్షీణించిన రూపాయి విలువ



భారత కరెన్సీ సరికొత్త ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయికి పతనమైంది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 0.4 పైసలు క్షీణించి రూ.86.39 వద్ద ముగిసింది. అంతర్జాతీయంగా డాలర్ బలపడటంతోపాటు అమెరికాలో ఉద్యోగ కల్పన పెరగడంతో రూపాయి విలువ మరింత పడిపోయింది. అదేవిధంగా అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్ల తగ్గింపు అంచనాలతో డాలర్ బలపడుతున్నది. గత నెలలో కొత్తగా 2.56 లక్షల మందికి ఉద్యోగాల కల్పన జరిగిందని యూఎస్ నాన్‌ఫార్మ్ పేరోల్స్ డాటా వెల్లడించింది. సర్వీస్ సెక్టార్, తయారీ రంగంలో 1.60 లక్షల ఉద్యోగాలను మాత్రమే కొత్తగా సృష్టించే అవకాశం ఉందని అంచనా వేసినప్పటికీ.. దానికి అదనంగా మరో ఉద్యోగాలు కల్పించడం కూడా డాలర్ బలపడటానికి కారణంగా మార్కెట్ వర్గాలు పేర్కొన్నాయి. దీనికితోడు అమెరికా ట్రెజరీలకు ప్రాధాన్యం ఇస్తున్న విదేశీ ఇన్వెస్టర్లు భారత ఈక్విటీ మార్కెట్ల నుంచి నిధులను ఉపసంహరించుకుంటున్నారు. ఇది మూలధన ప్రవాహానికి దారితీసింది. ఈ ఒక్క నెలలోనే విదేశీ పెట్టుబడిదారులు భారత స్టాక్ మార్కెట్ల నుంచి 4 బిలియన్ డాలర్లను ఉపసంహరించుకున్నారు. దీంతో రూపాయిపై మరింత ఒత్తిడి పెరుగుతున్నది. అదేవిధంగా ట్రంప్ మరో వారం రోజుల్లో అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకోనున్నారు. అధికారంలోకి వచ్చీరాగానే వాణిజ్యానికి సంబంధించి కఠిన చర్యలు తీసుకుంటారనే అంచనాలు కూడా తోడవడంతో డాలర్ విలువ పెరుగుతూ వస్తున్నది. కాగా, గత మూడు నెలలుగా రూపాయి పతనం కొనసాగుతున్నది. రూపాయి క్షీణత మరికొన్ని రోజులు ఇలాగే కొనసాగే అవకాశం ఉందని, మార్చి నాటికి రూ.88కి పడిపోతుందని ఫారెన్ ఎక్స్ఛేంజ్ గ్లోబల్ హెడ్ బ్రాడ్ బెచెల్ అన్నారు.

## ట్యాక్స్‌పేయర్స్‌కు రిబేటు కిక్కు

**ఐటీఆర్-2, 3 ఫారాల్లో క్లెయిమ్‌కు అవకాశం**




గత ఆర్థిక సంవత్సరానికి (2023-24)గాను సెక్షన్ 87ఏ రిబేటు కోసం అర్హులైన పన్ను చెల్లింపుదారులకు శుభవార్త. అప్‌డేట్ చేసిన ఆదాయ పన్ను రిటర్న్ (ఐటీఆర్) ఫారాలు.. ఐటీఆర్-2, ఐటీఆర్-3ల్లో ఆ రిబేటును క్లెయిమ్ చేసుకునేందుకు వారికి ఆదాయ పన్ను శాఖ అనుమతిచ్చింది. సెక్షన్ 87ఏ రిబేటును క్లెయిమ్ చేసుకునేందుకున్న గడువును పొడిగించి సవరించిన లేదా ఆలస్యంగా ఐటీఆర్‌లను దాఖలుచేసేవారికి ప్రయోజనం చేకూర్చాలన్న బాంబే హైకోర్టు ఆదేశాల మేరకే ఐటీ శాఖ ఈ నిర్ణయం తీసుకున్నదని చెప్తున్నారు.

**ఏమిటీ 87ఏ కింద రిబేటు?**

సెక్షన్ 87ఏ కింద వచ్చే రిబేటు.. పన్ను చెల్లింపుదారులకు ఐటీ భారాన్ని తగ్గిస్తుంది. పాత పన్ను విధానంలో మొత్తం వార్షిక ఆదాయం రూ.5 లక్షలలోపున్నా, కొత్త పన్ను విధానంలో రూ.7 లక్షలలోపున్నా ఈ రిబేటును క్లెయిమ్ చేసుకోవచ్చు. దీనివల్ల ఆదాయ పన్ను 'నిల్'కు మారుతుంది. అయితే గత ఏడాది జూలై 5 నుంచి రకరకాల ఆదాయాలకు సంబంధించి ఈ రిబేటు విషయంలో సాంకేతిక సమస్యల్ని ట్యాక్స్‌పేయర్స్ ఎదుర్కొంటున్నారు. ఐటీ శాఖ నిర్ణయంతో అందులో కొంత స్పష్టత వచ్చినట్టైంది.

# ఎఫ్‌డీలపై 8.55% వడ్డీ




సీనియర్ సిటిజన్లకు ఏడాది కాలపరిమితి కలిగిన ఫిక్స్‌డ్ డిపాజిట్ల (ఎఫ్‌డీ)పై ఆయా ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకులు అత్యధిక వడ్డీరేట్లనిస్తున్నాయి. మొదట్నుంచీ మదుపరులకు సురక్షిత పెట్టుబడి సాధనంగా ఎఫ్‌డీలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే సీనియర్ సిటిజన్ల పెట్టుబడులకు ఇవిప్పుడు చక్కని లాభసాటి మార్గంగా నిలుస్తున్నాయి. పైగా సెక్షన్ 80టీటీబీ కింద ఏ బ్యాంక్ డిపాజిట్ల ద్వారా పొందిన వడ్డీ ఆదాయంపైనైనా గరిష్ఠంగా పన్ను మినహాయింపును పొందే అవకాశం సీనియర్ డిపాజిటర్లకున్నది. ఏటా రూ.50వేలదాకా లబ్ధి పొందవచ్చు. ఇక కొన్ని బ్యాంకులు మెచ్యూరిటీ కంటే ముందే డిపాజిట్లను ఉపసంహరించుకున్నా ఎలాంటి జరిమానాలు వేయడం లేదు. రూ.5 లక్షల వరకుండే డిపాజిట్లకు బీమా సదుపాయం కూడా ఉంటుందన్న విషయం తెలిసిందే. డిపాజిట్ చేసిన బ్యాంకులు దివాలా తీస్తే ఈ ప్రయోజనం వర్తిస్తుంది.

**ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో..**

బ్యాంక్ వడ్డీరేటు(%)
ఇండియన్ ఓవర్‌సీస్ 7.60
బ్యాంక్ ఆఫ్ బరోడా 7.35
కెనరా 7.35
సెంట్రల్ బ్యాంక్ 7.35
బ్యాంక్ ఆఫ్ ఇండియా 7.30
పీఎన్‌బీ 7.30
ఎస్బీఐ 7.30
యూనియన్ బ్యాంక్ 7.30
ఇండియన్ బ్యాంక్ 6.60

**ప్రైవేట్ రంగ బ్యాంకుల్లో..**

బంధన్ 8.55
ఇండస్ఇండ్ 8.25
ఆర్బీఎల్ 8.00
యెస్ 7.75
డీసీబీ 7.60
కొటక్ మహీంద్రా 7.60
డీబీఎస్ 7.50
ఫెడరల్ 7.50
కరూర్ వైశ్యా 7.40
సిటీ యూనియన్ 7.25
యాక్సిస్ 7.20
ఐసీఐసీఐ 7.20
సౌత్ ఇండియన్ 7.20
హెచ్‌డీఎఫ్‌సీ 7.10
ఐడీఎఫ్‌సీ ఫస్ట్ 7.00

# ఆరోగ్య బీమా క్లెయిములు కొత్త మార్గదర్శకాలు తెలుసా..!

**ఐఆర్‌డీఏఐ నిబంధనలు ఏం చెప్తున్నాయ్?**

ప్రదీప్ ఓ ప్రైవేట్ ఉద్యోగి. ముందుచూపుతో తెలివిగా ఆలోచించి కుటుంబం మొత్తానికీ రూ.15 లక్షలతో ఓ ఆరోగ్య బీమాను తీసుకున్నాడు. రెండేండ్లుగా ఏటా ప్రీమియంలనూ చెల్లిస్తున్నాడు. ఇంతలో తన కుమారుడికి అనారోగ్య సమస్య వచ్చింది. వెంటనే హెల్త్ ఇన్సూరెన్స్ ఉంది కదా.. అన్న ధైర్యంతో సమీపంలోని ఓ పెద్ద కార్పొరేట్ దవాఖానలో చేర్చాడు. కానీ చికిత్స జరుగుతుండగా.. బీమా క్లెయిమ్ తిరస్కరణకు గురైంది. సరైన పత్రాలు లేవంటూ బీమా సంస్థ చెప్పింది. అన్ని పత్రాలను సమర్పించినా ఈ రకమైన సమాధానం రావడం ప్రదీప్‌ను ఎంతగానో నిరాశపర్చింది. ఏం చేయాలో తెలియక అయోమయంలోపడ్డ ప్రదీప్‌ను ఆసుపత్రి బిల్లులు ఇంకింత ఆందోళనలోకి నెట్టాయి. ఈ పరిస్థితి మనలో చాలామందికి ఎదురయ్యే ఉంటుంది. అందుకే ఇలాంటి కేసుల్లో ఐఆర్‌డీఏఐ కొత్త మార్గదర్శకాలను తీసుకొచ్చింది. మరి అవేంటో తెలుసా.. ప్రస్తుతం ప్రతీ ఒక్కరికీ ఆరోగ్య బీమా ఎంత అవసరం? అనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మారిన జీవన ప్రమాణాలు, పెరుగుతున్న కాలుష్యం, పుట్టుకొస్తున్న వైరస్‌లు.. అన్నీ కలిసి అనారోగ్య సమస్యల వలయంలోకి అందర్నీ నెట్టేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో నిజంగా హెల్త్ ఇన్సూరెన్స్ కొండంత ధైర్యమే. అందుకే అంతా ఆరోగ్య బీమాకు ఇంతలా ప్రాధాన్యాన్నిస్తున్నారు. అయితే పెరుగుతున్న క్లెయిముల్లో ఎక్కువగా తిరస్కరణకు గురవుతుండటం కనిపిస్తున్నది. వీటన్నింటినీ పరిశీలించిన బీమా రంగ రెగ్యులేటర్ ఐఆర్‌డీఏఐ.. కొన్ని మార్గదర్శకాలను విడుదల చేసింది. అవి ఏం చెప్తున్నాయో తెలుసుకుందాం.

**ఇదీ సంగతి..**

గత ఏడాది పాలసీదారుల ప్రయోజనాల రక్షణార్థం ఇన్సూరెన్స్




రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్‌డీఏఐ) తెచ్చిన మార్గదర్శకాలు.. డాక్యుమెంటేషన్ అవసరాలను చాలా సులభతరం చేసింది. దీంతో పాలసీదారులపై అనవసరపు పత్రాలను సమీకరించే భారం తగ్గిందని చెప్పవచ్చు. అయినప్పటికీ కావాల్సిన డాక్యుమెంట్లు లేవని బీమా సంస్థలు మీ ఆరోగ్య బీమా క్లెయిమ్‌ను తిరస్కరిస్తే.. ఏం చేయాలో ఐఆర్‌డీఏఐ తమ మార్గదర్శకాల్లో స్పష్టంగా పేర్కొన్నది. క్లెయిమ్‌లో మీకున్న న్యాయపరమైన హక్కులనూ తెలియజేసింది. వాటిలో..

కావాల్సిన డాక్యుమెంట్లు లేవని, లేదా క్లెయిమ్ ఆలస్యమైందన్న కారణంతో బీమా సంస్థ పాలసీదారుల అభ్యర్థనను తిరస్కరించరాదు.

ఒకవేళ క్లెయిమ్‌ను తిరస్కరిస్తే బీమా కంపెనీలు అందుకుగాను లిఖితపూర్వక వివరణను పాలసీదారులకు ఇవ్వాలి.

క్లెయిమ్ నిరాకరణకు బీమా సంస్థ చూపిన కారణాలు పాలసీ నిబంధనలకు లోబడే ఉన్నాయా? అని పాలసీదారులు తెలుసుకోవచ్చు. తద్వారా తప్పిదాలను సరిదిద్దుకోవచ్చు.

నేరుగా క్లెయిమ్‌కు కావాల్సిన ప్రధాన డాక్యుమెంట్లను మాత్రమే బీమా సంస్థలు పాలసీదారుల నుంచి కోరవచ్చు. పాలసీని జారీ చేసేటప్పుడు ప్రామాణిక సూచనల్ని తప్పక చేయాలి.

పాలసీదారులు మర్చిపోయిన పత్రాలను గుర్తుచేయడంలో బీమా కంపెనీలు సహాయం చేయాలి. ఆలస్యం లేకుండా క్లెయిమ్ పరిష్కారమయ్యేలా చూడాలి.

అరకొర పత్రాలు, సమర్పించిన డాక్యుమెంట్లలో తప్పులున్నాయన్న కారణంగా బీమా సంస్థలు క్లెయిమ్‌ల ఆలస్యం, తిరస్కరించడం చేయరాదు.

సాధారణంగా క్లెయిమ్‌కు కావాల్సిన పత్రాలేవి?

దవాఖాన బిల్లులు, రశీదులు
డిశ్చార్జి సమ్మరీలు
డాక్టర్ ప్రిస్క్రిప్షన్
ట్రీట్‌మెంట్ రికార్డులు
ఎక్స్-రేలు, రక్త నమూనాలు, ఇతరత్రా పరీక్షల నివేదికలు
క్లెయిమ్ ఫారం, పాలసీ కాపీ

**గుర్తుంచుకోండి..**

క్లెయిమ్ పరిష్కారంలో బీమా సంస్థ పనితీరు నిరాశాజనకంగా, అభ్యంతరకరంగా ఉంటే.. సదరు బీమా కంపెనీ ఫిర్యాదుల పరిష్కార విభాగానికి పాలసీదారులు ఫిర్యాదు చేయవచ్చు. ఈ ఫిర్యాదును అందుకున్న 15 రోజుల్లోగా బీమా సంస్థలు దాన్ని పరిష్కరించాల్సి ఉంటుంది. ఫిర్యాదు చేసినప్పుడు మీకు లభించే రశీదుతో అది ఏ దశలో ఉందన్నది కూడా పాలసీదారులు తెలుసుకోవచ్చు. తద్వారా మీ కైంప్లైంట్‌ను ట్రాకింగ్ చేయవచ్చు. ఒకవేళ బీమా సంస్థ సమాధానం మిమ్మల్ని సంతృప్తిపర్చకపోతే.. ఐఆర్‌డీఏఐ 'బీమా భరోసా' వెబ్‌సైట్‌ను కూడా సంప్రదించవచ్చు. అయినప్పటికీ న్యాయం జరుగలేదని భావిస్తే.. ఇన్సూరెన్స్ అంబుడ్స్‌మన్‌ను ఆశ్రయించవచ్చు.

# త్రైమాసిక ఫలితాలపై ఆధారం




మార్కెట్ పల్స్

దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. కొత్త ఏడాదిలో మదుపరులు పెట్టుబడుల ఉపసంహరణలకే పెద్దపీట వేస్తున్నారు. ఇటీవలి ఒడిదొడుకులు దీనికి రుజువు. ఈ క్రమంలోనే అంతకుముందు వారం ముగింపుతో చూస్తే గత వారం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,844.20 పాయింట్లు లేదా 2.32 శాతం క్షీణించి 77,378.91 వద్ద నిలిచింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 573.25 పాయింట్లు లేదా 2.38 శాతం పతనమై 23,431.50 దగ్గర స్థిరపడింది. దీంతో ఈ వారం కూడా ట్రేడింగ్‌లో ఒడిదొడుకులకు ఆస్కారముందని మెజారిటీ నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) మూడో త్రైమాసికానికి (అక్టోబర్-డిసెంబర్)గాను ఆయా సంస్థలు ప్రకటించే ఆర్థిక ఫలితాలు మార్కెట్లను నడిపిస్తాయన్న అభిప్రాయాలూ ఉన్నాయి. ఇక డాలర్‌తో పోల్చితే అంతకంతకూ పడిపోతున్న రూపాయి మారకం విలువ.. మార్కెట్ లాభాలను ఆవిరిచేస్తున్నది. దీంతో రూపీ పెరిగితే మార్కెట్లకు కలిసిరానున్నది. అలాగే గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, విదేశీ మదుపరుల పెట్టుబడులు, ముడి చమురు ధరలు, అంతర్జాతీయ పరిణామాలూ ముఖ్యమే. కాగా, అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 23,100 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 22,800 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 23,800-24,100 స్థాయికి వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు.

**గమనిక..**

స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్‌తో కూడుకున్నవి. వివిధ దేశ, విదేశీ పరిణామాలు ట్రేడింగ్‌ను ఎక్కువగా ప్రభావితం చేస్తుంటాయి. కాబట్టి ఇక్కడ ఒడిదొడుకులు చాలా సహజం. పెట్టుబడులు పెట్టే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం, ఆయా సాధనాల డాక్యుమెంట్లను క్షుణ్ణంగా చదువుకోవడం ఉత్తమం. అలాగే పైన పేర్కొన్న సూచనలు విశ్లేషకుల అభిప్రాయం మాత్రమే. దీనికి మా పత్రిక ఎటువంటి బాధ్యత వహించదు. ఎవరి పెట్టుబడులకు వారిదే పూర్తి బాధ్యత. అవగాహన కోసమే ఈ మార్కెట్ పల్స్.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com